ఫామిలీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 267 పేజీలు: 16 వెల: 6.50

మూడోసారి పోటీకి ఇష్టమే: ట్రంప్

భారత్, పాక్ సరిహద్దులు మళ్లీ ఉద్రిక్తం 5లో

# అల కల్లోలం



# 'మొంథా' టెర్రర్

## అంతర్వేది సమీపంలో తీరాన్ని తాకిన తుఫాన్

## గంటకు 90 నుంచి 100 కి.మీ వేగంతో ఈదురుగాలులు



విశాఖలో పెనుగాలులకు చెట్టు కూలిపడిన దృశ్యం

భారీగా ఆస్తి, పంట నష్టం

వణికిన తీరప్రాంత జనం..

లోతట్టు ప్రాంతాల నుంచి పునరావాస కేంద్రాలకు తరలింపు

కోనసీమలో మహిళ మృతి

**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను తీరాన్ని తాకింది. కాకినాడ మచిలీపట్నం మధ్య అంతర్వేదిపాలెం సమీపంలో తీరాన్ని తాకింది. పూర్తిగా తీరం దాటేందుకు మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కి.మీ వేగంతో గాలులు వీచినట్లు అంచనా తీరం దాటే ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో తీర ప్రాంత జిల్లాల్లో భారీగా గాలులు వీస్తున్నాయి. తుపాను ప్రభావంతో కాకినాడ, కోనసీమ, ఏలూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 24 గంటల్లో తీరప్రాంతంలో 15 నుంచి 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అంతర్వేదిపాలెంలో తీరం తాకిన మొంథా తుపాను గడిచిన దాదాపు 12 గంటల్లో గంటకు 17 కి.మీ. వేగంతో కదిలిన తుపాను మచిలీపట్నానికి 20 కి.మీ.దూరంలో తుపాను >>2



కాకినాడ తీరంలో సముద్ర అలల ధాటికి ఛిద్రమైన రహదారి

# తెలంగాణలో హై అలర్ట్

## రాష్ట్ర వ్యాప్తంగా 3 రోజులు భారీ వర్షాలు

## పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ

## కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు28:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను మొథా ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు పడటం ప్రారంభించాయి. రాగల మూడురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించింది. ఈ మేరకు ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయి. ఈ మూడు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరం లేకుండా బయటకు వెళ్లరాదని సూచించింది. 24 గంటల్లో మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, జగిత్యాల, కరీంనగర్, సిద్దిపేట, భువనగిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హన్మకొండ, జనగాం, సిద్దిపేట,యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. గడిచిన 24గంటల్లో ఆసిఫాబాద్, సంగారెడ్డి, మెదక్, మంచిర్యాల, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, నల్గొండతో పాటు పలు చోట్ల మోస్తరు >>2

# తుఫాన్‌పై పూర్తి అప్రమత్తం



మంగళవారం మొంథా తుఫానుపై డిప్యూటీ సిఎం పవన్‌తో కలిసి సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

క్షేత్రస్థాయిలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది

ప్రజలకు అండగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ

## నష్టాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథ్రా తుఫాను ప్రభావం నుంచి ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ప్రభుత్వం ఉంటుందన్నారు. ప్రకృతి పరీక్షిస్తే, పరిపాలన రక్షణ కోసం ప్రయత్నిస్తోంది. రాష్ట్రంపై మొంథా తుపాను ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీజీఎస్ నుంచి సమీక్షించారు. ప్రస్తుతం తుపాను తీరానికి దగ్గరగా వస్తోందని, కోస్తాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం ప్రారంభమైందని అధికారులు వెల్లడించారు. కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీరప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఉందని చెప్పారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. గతంలో వచ్చిన తుపానుల నష్టాన్ని బేరీజు వేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుపాను తీరం దాటే కాకినాడ, ఆ పరిసర ప్రాంతాలకు రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశాలు జారీ చేశారు. విశాఖ, ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇప్పటికే తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లను పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని సీఎస్ విజయానంద్ వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నేడు, రేపు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. తిత్లీ, హుద్‌హుద్ తుపాను వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని సీఎం గుర్తు చేశారు. చెట్లు,స్తంభాలు వంటివి కూలినా యుద్ధప్రాతిపదికన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తుపాను ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని, వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామన్నారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. సీఎం ఆదేశాల మేరకు కోస్తా జిల్లాల్లోని 26 తీరప్రాంత గ్రామాల్లో ప్రయోగాత్మకంగా మొంథా తుపాన్ హెచ్చరికలు పంపే వ్యవస్థను ఏర్పాటు చేశారు. రియల్ టైమ్ వాయిస్ అలర్ట్‌లను క్షణాల్లో అందిస్తున్నారు. విద్యుత్ అంతరాయం >>2



# 8వ వేతనసంఘం ఏర్పాటు

## 50 లక్షల ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి

## 18 నెలల్లో నివేదిక తయారు

## రూ. 36,792 కోట్ల ఎరువుల సబ్సిడీ

## కేబినెట్ కీలక నిర్ణయాలు

వెల్లడించిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లకు మోడీసర్కార్ శుభవార్త చెప్పింది. లక్షలాదిమంది ఉద్యోగుల జీతాలు, విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు పెంచేందుకు 8వ వేతన సంఘం ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. ఈ కమిషన్‌కు జస్టిస్ రంజనప్రకాశ్ దేశాయ్ సారథ్యం వహించనుండగా ఐఐఎం బెంగ >>2

## 'అద్విక' ఛీటింగ్ కేసు ప్రధాన నిందితుల అరెస్ట్

139 మంది డిపాజిటర్లకు రూ.143 కోట్ల మేర టోకరా

రూ.23లక్షలు, బంగారం స్వాధీనం

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 28,ప్రభాత వార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన అద్విక ట్రేడింగ్ మార్కెటింగ్ కంపెనీ ప్రజల నుండి డిపాజిట్‌లు సేకరించి బోర్డు తిప్పేసిన ఘటనలో ఫిర్యాది అయిన వీరమల్లు గణేష్ చంద్ర ఫిర్యాదు మేరకు మాచవరం పోలీ సులు కేసు నమోదు చేసి సిపి రాజశేఖర బాబు ఆదేశాల మేరకు లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. వివరాల ప్రకారం గణేష్ చంద్ర తమ కుటుంబ సభ్యులు సదరు ట్రేడింగ్ కంపెనీ అధినేత తాడేపల్లి ఆదిత్యకు చెందిన కంపెనీలో రూ.53 లక్షలు డిపాజిట్ చేశారు. దానికి గాను >>2

# 40లక్షల మంది ప్రభావితం



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తుఫాన్ తీవ్రత

మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలోనే..

## రెండుగంటలకోసారి పరిస్థితి సమీక్షిస్తున్న సిఎం: మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాను వల్ల రాష్ట్రంలో సుమారు 40లక్షల మంది ప్రజలు ప్రభావితమవుతున్నారు. కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు అత్యధిక తీవ్రత కలిగిన ప్రాంతాలుగా గుర్తించామన్నారు. ఆ ప్రాంతాల్లో ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలు రెడ్ అలర్ట్‌లో ఉన్నాయి. ప్రజాప్రభుత్వం లక్ష్యం ఒక్కటే, ఎటువంటి ప్రాణ నష్టంఉండకూడదు, ముఖ్యమంత్రి ఆదేశాలపై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి హోంమంత్రి అనితతో కలిసి మంగళవారం సాయంత్రం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ తుపాను సహాయ చర్యల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడు తున్న చర్యలను వివరించారు. ఒకపక్క డిజాస్టర్ మేనేజర్ మెంట్ మంత్రి అనిత, మరోవైపు ఆర్టీజీ ఎస్ మంత్రిగా నేను సమన్వయంతో గత 24గంటలుగా పరిస్థితినిపర్యవేక్షిస్తున్నామన్నారు. మంగళవారంరాత్రి 11.30 గం.లకు అమలాపురం సమీపంలో తుపాను తీరం దాటబోతోంది. ఈ సందర్భంగా 90 నుంచి 100 కి.మీల వేగంతో అక్కడ ఈదురు గాలులు వీచే అవకాశం పరిసర ప్రాంతాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

**1906 తాత్కాలిక షెల్టర్ల ఏర్పాటు.:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఈ నెల 23వ తేదీ నుంచి నేరుగా పర్యవేక్షి స్తున్నారు. యుఏఈకి వెళ్లే ముందు, అక్కడ నుంచి వచ్చిన తర్వాత 12 రివ్యూ మీటింగ్‌లు, టెలీ కాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా తుపాను >>2

## తిరుమలలో వైకుంఠద్వార దర్శనం

# 10 రోజులు యధాతథం



మంగళవారం టిటిడి బోర్డు సమావేశంలో చైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ సింఘాల్, అదనపు ఇఒ చౌదరి

టిటిడి అన్ని ఆస్పత్రులకు ఒకే డైరెక్టర్‌గా డా.జగదీశ్

రూ.30కోట్లతో కరీంనగర్‌లో శ్రీవారి ఆలయం

ప్రొక్యూర్‌మెంట్ సెల్ అవకతవకలపై ఎసిబితో విచారణ

టిటిడి బోర్డు కీలక నిర్ణయాలు

**తిరుమల,అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా పూజలు జరిగే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది డిసెంబర్‌లో కూడా పదిరోజులపాటు వైకుంఠద్వారాలు తెరిచి భక్తులకు దర్శనం కల్పించేలా టిటిడి నిర్ణయించింది. వైకుంఠద్వార దర్శనాల టోకెన్లు జారీ విధానం అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌లో 30కోట్లరూపాయలతో టిటిడి ఆలయాన్ని నిర్మించేందుకు నిర్ణయించారు. మంగళవారం తిరుమల అన్నమయ్య భవనం లో టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది. >>2

## హైదరాబాద్ నుంచి 18 విమానాలు నిలిపివేత

'మొంథా' ఎఫెక్ట్





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు28:** మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో శంషాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిన 18 విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. వాతావరణం అనుకూలించని కారణంగా హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖపట్టణం, రాజమహేంద్రవరానికి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. విజయవాడ, విశాఖ, రాజమహేంద్రవరం నుంచి శంషాబాద్‌కు రావాల్సిన 17 విమాన సర్వీసులను కూడా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. రద్దయిన వాటిలో విశాఖపట్టణం నుంచి 9, రాజమహేంద్రవరం నుంచి 5, విజయవాడ నుంచి 5 విమానాలు ఉన్నాయి. మొంథా తుపాను నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో ఏపీ రాష్ట్రంలోనిఇ కోస్తా ప్రాంత జిల్లాలకు వెళ్లే పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసింది. 107 రైళ్లను రద్దు చేసింది. బుధవారం,గురువారం కూడా రైళ్ల రద్దు ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు. మంగళవారం 70, బుధవారం 36, గురువారం ఒక రైలును రద్దు చేసినట్లు వెల్లడించింది.

## 107 రైళ్ల రద్దు.. 10 దారి మళ్లింపు



**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 28 ప్రభాతవార్త :** మొంథా తుఫాన్ నేపథ్యంలో 107 రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్యరైల్వే అధికారులు వెల్లడించారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రయాణికుల భద్రత దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటుంది. కొన్ని రైళ్లను ఇప్పటికే దారి మళ్లించింది. మరికొన్ని రైళ్ల గమ్యం కుదించింది. ఎపి నుంచి హైదరాబాద్ వైపు వచ్చే పలు రైళ్లు రద్దుచేసినట్లు దక్షిణ మధ్యరైల్వే పేర్కొంది. సోమవారంతో పాటు రేపు, ఎల్లుండి బయలుదేరే పలు ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్, రైళ్లు రద్దు చేశారు. అదేవిదంగా పార్సిల్ రైళును, మరో 10 రైళ్లను దారి మళ్లించారు. మరో 28 రైళ్లను రీషెడ్యూల్డ్ చేశారు. మరో రైలును రిస్టోరేషన్ చేయడంజరిగింది. తుఫాన్ తీవ్రతను బట్టి రైల్వే సర్వీసులను పునరుద్ధరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గోదావరి, ఉదయ్ ఎక్స్‌ప్రెస్, గరీబ్‌రథ్, విశాఖపట్నం.. తిరుపతి ఎక్స్‌ప్రెస్,చెన్నై సెంట్రల్ వీక్లి ఎక్స్‌ప్రెస్, ఎల్టిటీతో పాటు పలు ప్రధాన రైళ్లు, పలు పాసింజర్ రైళ్లు ఉన్నాయి. విశాఖ మీదుగా సాగే రెల్వే సర్వీసుల జాబితాను రైల్వే శాఖ ఇప్పటికే విడుదల చేసింది. స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసింది. ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు జిఎం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.



కాకినాడ తీరంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న అలలు

# 10 రోజులు యధాతథం

>> ఉదయం 10గంటలకు మొదలైన సమావేశం సాయంత్రం 6గంటల వరకు సుదీర్ఘంగా కొనసాగింది. ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాలను టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి, ఎంఎస్‌రాజు, శాంతారామ్, నర్సిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, జానకీదేవితో కలసి మీడియాకు వెల్లడించారు. తిరుమల ఆలయంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి పదిరోజులా,రెండురోజులా అనే అనుమానాలకు చెక్‌పెడుతూ సామాన్యభక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా పదిరోజులపాటు వైకుంఠ దర్శనాలకు మొగ్గుచూపారు. డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు మొదలవుతాయి. 31వతేదీ ద్వాదశితో బాటు 2026 నూతన సంవత్సరం జనవరి 8వతేదీ వరకు వైకుంఠద్వారాలు తెరచి ఉంచుతారు. పదిరోజులపాటు పవిత్రమైన వైకుంఠద్వారాలను తెరచి ఉంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో ఐదువేల ఆలయాల నిర్మాణాలకు ఆమోదం తెలిపారు.దేశంలోని అన్ని టిటిడి ఆలయాల్లో అన్నప్రసాద వితరణ ప్రారంభిస్తారు.కడపజిల్లా ఒంటిమిట్టలో 37కోట్ల రూపాయలతో వసతి సముదాయం నిర్మాణానికి ఆమోదం. మరో 3కోట్ల రూపాయలతో ఒంటిమిట్టపవిత్ర వనం నిర్మాణానికి ఆమోదించారు.టిటిడి గోశాల నిర్వహణను గోసంరక్షకులకు అప్పగించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేశారు. చిత్తూరుజిల్లా కాణిపాకం వరసిద్ధివినాయకస్వామి కొలువైన చోట 25కోట్ల రూపాయలతో టిటిడి అతిధిగృహం, కల్యాణమండపాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. సాధ్యమైనంతమంది ఎక్కువమంది భక్తులకు పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు చేయించేందుకు ఇదివరకు లాగే పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలకే ఆమోదం తెలిపారు. టిటిడి ప్రొక్యూర్‌మెంట్ సెల్‌లో భారీగా అవకతవకలు జరిగినట్లు గుర్తించడంతో ఏసిబితో విచారణ చేయించాలని బోర్డు నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో టిటిడి కొనుగోలుచేసిన అన్ని వస్తువుల్లోనూ భారీగా అవినీతి అక్రమాలు జరిగాయనేది బోర్డు నిర్ధారించింది. ఆ అక్రమాలపై సిబిఐతో సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారికి కఠినంగా శిక్షించేలాచూస్తామన్నారు. టిటిడి వైద్యవిభాగంలో అన్ని ఆస్పత్రులను మరింతగా పారదర్శకంగా నిర్వహిచేందుకు ఒకే డైరెక్టర్‌క్రిందకు తీసుకురానున్నామన్నారు. ప్రస్తుతం బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జగదీశ్‌ను అన్ని ఆస్పత్రుల డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వ అనుమతికి సిఫార్సు చేశారు. అంతకుముందు నవంబర్ 17నుండి 25వరకు జరిగే తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు.

## తెలంగాణలో హై అలర్ట్

>> నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా యాదాద్రి జిల్లా చౌటుప్పల్‌లో 6.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ చెప్పింది.వాతావరణ హెచ్చరికలు బుధవారం 9 గంటల వరకు కొనసాగుతాయని ఐఎండీ తెలిపింది. మెదక్ జిల్లాలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల పలు కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది.

# 8వ వేతనసంఘం ఏర్పాటు

>> శూరు ఆచార్యుడు పాలుక్ ఘోష్ తాత్కాలిక సభ్యుడిగా, పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ సభ్య కార్యదర్శిగా ఉంటారు. జస్టిస్ దేశాయ్ కమిషన్ 18నెలల్లో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. 8వ వేతన సంఘం సిఫారుసులు జనవరి ఒకటి నుంచి అమలయ్యే అవకాశం ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతమున్న జీతాలు, పింఛన్లను ఎంత మేర పెంచాలో ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేపడుతుంది. ఈ కమిషన్ సిఫార్సులతో 50లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69లక్షల మంది పింఛనుదారులకు ప్రయోజనం కలుగనుందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

**ఎరువుల రాయితీకి ఆమోదం:** మరోవైపు రూ.37,952 కోట్ల ఎరువుల రాయితీకి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి ఫాస్పేట్ అండ్ పొటాషియం ఎరువులపై సబ్సిడీ రేట్లను నిర్ణయించే ప్రతిపాదనను కేంద్రం ఆమోదం తెలిపిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఎరువుల రాయితీకి రూ.37,952 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. అయితే ఇది 2025 ఖరీఫ్ సీజన్ కంటే రూ.736 కోట్లు ఎక్కువ అని చెప్పారు. డై అమ్మోనియం ఫాస్ఫేట్, నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాష్, సల్ఫర్ వంటి ఎరువులపై ఆమోదించిన రేట్ల ప్రకారం సబ్సిడీలు అందించనున్నట్లు తెలిపారు. దీనివల్ల రైతులకు సబ్సిడీతో, సరసమైన ధరలకు ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# 'మొంథా' టెర్రర్

>> విశాఖకు 220 కి.మీ. దూరంలో తుపాను కేంద్రీకృతమైంది.ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు సమీపంలో మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని అమరావతి వాతావరణ కేంద్రం . పూర్తిగా తీరాన్ని దాటేందుకు మూడు నుంచి నాలుగు గంటలు సమయం పట్టే అవకాశం ఉందని వాతావరణ అధికార యంత్రాంగం పేర్కొంది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్లు వేగంతో గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. ఉహించినట్లు మంగళవారం రాత్రి పరిస్థితుల్లో అనుహ్య మార్పులు చోటు చేసుకున్నాయి.దాదాపు 10 జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిస్తే, ఏడు జిల్లాల్లో పంటనష్టంతో రహదారి వ్యవస్ద దెబ్బతింది. కాకినాడ- మచిలీపట్నం మధ్య మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడిం చారు. గడిచిన 12 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో తుపాన్ కదిలిందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి మచిలీపట్నానికి 120 కిమీ, కాకినాడకి 110 కిమీ, విశాఖపట్నానికి 220 కిమీ దూ రంలో కేంద్రీకృతమైందని తెలిపారు. పూర్తిగా తీరం దాటడానికి 34 గంటల సమయం పడుతోందన్నారు. దీని ప్రభావంతో కోస్తా వెంబడి గంటకు 90-100 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వివరించారు. ప్రజలు సురక్షితంగా ఇంట్లోనే ఉండాలన్నారు, కృష్ణా జిల్లాలోని గుడివాడలో తుఫాను ప్రభావంతో భారీ గాలులతో పలుచోట్ల ప్రధాన రహదారుల్లో చెట్లు నేలకూలాయి. ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, గుడివాడ ముదినేపల్లి ప్రధాన రహదారిలో వృక్షాలు నేలకూలాయి. దీంతో రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచి పోయింది. హుటాహుటిన విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. చిమ్మ చీకటిలో ఆధునిక యంత్ర సామాగ్రితో రోడ్లపై కూలిన చెట్లను బృందాలు తొలగిస్తున్నాయి. అధికార యంత్రాంగం మొత్తం సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో 222 పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించి వాటిలో అవస రమైన 177 కేంద్రాలను ప్రారంభించింది. ఇప్ప టివరకు మొత్తం 11317 మందిని పునరావాస కేంద్రాలకు చేరవేసింది. అంతేకాకుండా ఉచితంగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వరము, జలుబు, దగ్గు,వాంతులు, విరోచనాల నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరిగింది. సముద్ర తీర ప్రాంతంలో ఎలాంటి ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించి కాపాడుటకు ఎక్కడికక్కడ మొత్తం 196 పడవలు, 296 గజఈతగాళ్లను లైఫ్ జాకెట్లతో సిద్ధంగా ఉంచారు. నాగాయ లంకలోనీ శ్రీపాద క్షేత్రం నుండి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుటుం బాలు దెబ్బలో చిక్కుకుపోయిన నలు గురు గొర్రెల కాపరులను మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది ఎంతగానో కృషి చేసి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

మచిలీపట్నం నగరంలోని సాయిబాబా గుడి దగ్గర ఉన్న మురికి కాలువలో ఆవు దూడ ఇరుక్కుపోగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 1962 వాహన సిబ్బంది ఆ పశువులను సురక్షితంగా బయటకు తీసి కాపాడారు. జిల్లాలో ప్రమాదాలను ప్రమాదాలు జరిగితే కాపాడేందుకు వీలుగా రెండు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను జిల్లాకు రప్పించి మచిలీపట్నం గుడివాడ డివి జన్లలో ఉంచడం జరిగింది. కృత్తివెన్ను మం డలం వాలంక గ్రామానికి చెందిన కోయ సుబ్బా రావు (55) పై చెట్టు విరిగిపడటంతో కాలు పెరిగింది. 108 వాహనంలో ఎక్కించి చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేర్చారు. తుఫాను ప్రభావానికి జిల్లాలో 12 మండలాల్లోని 68 గ్రామాలు, 5 పట్టన ఆవాసాలల్లో 41,729 మంది ప్రజలు ప్రభావితం అవుతున్నారని, ఇప్పటి వరకూ 35,114 మందిని సురక్షిత ప్రదేశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. మొత్తం 401 పునరావాస కేంద్రాలు ఏర్పాటుకు సిద్ధం చేసి ఇప్పటి వరకూ 81 కేంద్రాలను తెరిచామని, లోతట్టు ప్రాంతాలలోని 9901 పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని, 52 మంది పశువైద్యులతో 30 పశువైద్య శిభిరాలు ఏర్పాటు చేసి 200 మెట్రిక్ టన్నుల పశుగ్రాసం, 17 వేల వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచామన్నారు. సముద్ర వేటవలో ఉన్న బోట్లన్నిటినీ తీరానికి రప్పించామని, 4,573 బోట్లు కొట్టుకుపోకుండా ఉప్పుటేరు, క్రీక్ లలో ఉంచుకోవాలని మత్స్యకారులకు సూచించామని తెలియజేసారు. విజయవాడ డివిజన్‌లోని ప్రధాన రైల్వేస్టేషన్లలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లుఅధికారులు తెలిపారు.ప్రధాన రైల్వేస్టేషన్ల హెల్ప్‌డెస్క్‌ల నంబర్లు ఇలా ఉన్నాయి.

విజయవాడ - 0866 2575167
గూడూరు - 08624 250795
నెల్లూరు - 90633 47961
ఒంగోలు - 78159 09489
బాపట్ల - 78159 09329
తెనాలి - 78159 09463
ఏలూరు - 75693 05268
రాజమండ్రి - 83319 87657
సామర్లకోట - 73823 83188
తుని - 78159 09479
అనకాపల్లి - 75693 05669
భీమవరం - 78159 09402
గుడివాడ - 78159 09462

.ఇక మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో రైలు సర్వీసులను రైల్వే శాఖ రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం నుంచి నడిచే దాదాపు 100 మేర విమాన సర్వీసులు రద్దయ్యాయి. కోస్తా జిల్లాల మీదుగా నడిచే మొత్తం 95 రైళ్ల సర్వీసులను రద్దు చేసినట్లు విజయవాడ డివిజనల్ రైల్వే తెలిపింది.



స్వాధీనం చేసుకున్న చరాస్థులను ప్రదర్శిస్తున్న దృశ్యం

# 'అద్వికా' ఛీటింగ్ కేసు: ప్రధాన నిందితుల అరెస్ట్

>> రూ.13 లక్షలు ఇచ్చి కంపెనీ క్లోజ్ చేసి పారిపోయినట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసు వివరాలు బయటకు రావడంతో సుమారు 1355 మంది మోసపోయినట్లు వెల్లడైంది. దీంతో ఈ కేసును తీవ్రంగా పరిగణించిన సిపి రాజశేఖరబాబు ఆదేశాలతో క్రైం డిసిపి తిరుమలేశ్వరరెడ్డి,అధ్వర్యంలో సెంట్రల్ ఎసిపి దర్యాప్తులో టాస్క్‌ఫోర్స్ ఎసిపి లతకుమారి, వారి సిబ్బంది,10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగించారు. ప్రధాన నిందితుడైన ఆదిత్య,మిగిలిన నిందితుల బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను, టెక్నికల్ సాక్షాలను సేకరించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక బృందాల సమాచారం మేరకు సెంట్రల్ ఏసిపి దామోదరరావు వారి సిబ్బందితో కలిసి బల్లెం వారి వీధిలోని శ్రీ లక్ష్మిఎంక్లేవ్ అపార్ట్‌మెంట్ వద్ద నలుగురు నిందితులు, ఏజెంట్లైన తాడేపల్లి వెంకట ఆదిత్య, తాడేపల్లి అలియాస్ గంట సుజాత,గాదంశెట్టి బాలకృష్ణమూర్తి,(బృందావన్‌కాలని), గాదెంశెట్టి నాగలక్ష్మి(బృందావన్ కాలనీ)అను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో ప్రధాన నిందితుడైన ఆదిత్య అతని భార్య అయిన రెండవ నిందితురాలు సుజాత 2022లో అద్విక ట్రేడింగ్ కంపెనీ స్థాపించి రూ.15 లక్షలు పెట్టుబడి పెట్టి,దుబాయిలో ఉన్న 'కబానా అకౌంట్' ద్వారా ట్రేడింగ్ ప్రారంభించారు. మొదట్లో పెద్దగా లాభాలు రాకపోయిన డబ్బులు సంపాదించాలన్న ఆశతో అధిక లాభాల పేరుతో ప్రధాన నిందితుడైన ఆదిత్య,అతని భార్య సుజాత,ఏజెంట్లు అయిన బాలకృష్ణమూర్తి, నాగలక్షీ ్మ కుమారి,ఇతర ఏజెంట్ల సహాయంతో నెలకు 5% వడ్డీ ఏజెంట్లకు 3-4% మోసపూరిత హామినిచ్చి ప్రజలనుండి అధిక మొత్తంలో డిపాజిట్‌లు సేకరించారు. ట్రేడింగ్‌లో లాభాలు లేకపోయినా కొత్త డిపాజిటర్స్ కట్టిన డబ్బులతో పాత డిపాజిటర్స్‌కు వడ్డీ చెల్లించారు. 2023లో వార్షికోత్సవం నిర్వహించి మరిన్ని డిపాజిట్లు సేకరించారు. విచారణలో 2022 నుండి ఇప్పటి వరకు సుమారు 1450 మంది వద్ద నుండి సుమారు 400 కోట్లు డిపాజిట్‌లు సేకరించి దానిలో కొంత భాగాన్ని దుబాయిలో ఉన్న కబానా ట్రేడింగ్ మల్టీ బ్యాంకింగ్ ఫోరెక్స్ వంటి విదేశీ ప్లాట్‌ఫారంలకు బదిలీ చేసినట్లు వెల్లడైంది. ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో సుమారు 14 కోట్లు లాస్ వచ్చినా కొత్తగాసేకరించిన డిపాజిట్స్‌నే పాత వారికి వడ్డీ కింద ఇచ్చారు. డిపాజిట్‌లలో సుమారు 4కోట్లతో ఆదిత్య చరాస్తులు కొనుగోలు చేశాడు. డిపాజిట్స్ దారులకు వడ్డీ కట్టలేని స్థితికి వచ్చేసరికి పలాయనం చిత్తగించాడు. అద్విక ట్రేడింగ్ కంపెనీలో మూసివేసే సమయానికి సుమారు 1450 మంది డిపాజిటర్స్,60 మంది ఏజెంట్లు ఉండగా వారిలో 1150 మంది డిపాజిటర్స్ నష్టపోయిన డబ్బులు సుమారు 135కోట్లు. సుమారు 25 ఏజెంట్లు నష్టపోయింది 9 కోట్లు. మొత్తం 144 కోట్లు. ఈ కేసులో నిందితులకు సంబంధించి రూ.100 కోట్ల విలువైన చరాస్థులను పోలీసులు గుర్తించి, వారినుండి రూ.23 లక్షల నగదు,580 గ్రాముల బంగారపు వస్తువులు,8.3 కిలోల వెండి వస్తువులు,టాటా సఫారి కారు,కంప్యూటర్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.కేసు విచారణలో కృషి చేసిన సెంట్రల్ ఏసిపి దామోదరరావు,టాస్క్‌ఫోర్స్ ఎసిసి లతకుమారి,సిఐ ఎ.సుబ్రహ్మణ్యం, సిహెచ్ ప్రకాష్,వాసిరెడ్డి శ్రీను,ఎ.పవన్ కిషోర్,ఎన్. రాజశేఖర్, డి.చవాన్, బి.చంద్రశేఖర్, కె.కిషోర్‌బాబులను,క్రైం డిసిపి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డిని సిపి రాజశేఖర బాబు ప్రత్యేకంగా అభినందించారు.

# 9 జిల్లాల్లో 544 క్యాంపుల ఏర్పాటు

## కోనసీమ జిల్లావాసులు బయటకు రావొద్దు: స్పెషల్ సిఎస్ అజయ్‌జైన్

**విశాఖపట్టణం, అక్టోబరు 28 :** మొంథా తుపాను మంగళవారం సాయంత్రం 5.00 గంటల సమయానికి కాకినాడ తీరానికి 120 కి.మీ. దూరంలో ఉందని, రాత్రి 10 నుంచి 12 గంటల మధ్యలో రాజోలు వద్ద తీరం దాటే అవకాశం ఉందని కోస్తాంధ్ర 9 జిల్లాల తుపాను ప్రత్యేకాధికారి, రాష్ట్ర స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ పేర్కొన్నారు. 9 జిల్లాల్లో 554 క్యాంపులు ఏర్పాటు చేశామని, 31,600 మందిని తరలించామన్నారు. కోనసీమ జిల్లా వాసులు బైటకు రావద్దని హెచ్చరికలు చేస్తున్నామన్నారు. కొబ్బరి, పామ్ ట్రీలు విరిగిపడే ప్రమాదం ఉందని, కోనసీమలో పవర్ సప్లైకి విఘాతం కలిగే అవకాశం ఉందని అజయ్ జైన్ పేర్కొన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా 18 వేల విద్యుత్ స్తంభాలను సిద్ధంగా ఉంచామని వివరించారు. కోనసీమ జిల్లా మామిడికుదురులో చెట్టుపడి 48 ఏళ్ల మహిళ దురదృష్టవశాత్తు మృత్యువాత పడిందని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన మినహా ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్పష్టం చేశారు. మరీ అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.ప్రతి చోటా తక్షణ సహాయక బృందాలను అందుబాటులో ఉంచాం : జిల్లా కలెక్టర్27వ తేదీ ఉదయం నుంచి 28వ తేదీ ఉదయం 8.30 గంటల వరకు విశాఖపట్టణం జిల్లాలో 147 మి.మీ. వర్షపాతం నమోదైందని, 28వ తేదీ ఉదయం 8.30 నుంచి సాయంత్రం 3.00 గంటల వరకు 1.3 సెం.మీ. వర్షపాతం నమోదైందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. సోమవారంతో పోల్చితే మంగళవారం జిల్లాలో వర్షపాతం తగ్గిందని స్పష్టం చేశారు. ఎక్కడా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, జీవీఎంసీ పరిధిలోని 10 జోన్లలో జోన్ కు రెండేసి చొప్పున క్యూ.ఆర్.టి. బృందాలను అందుబాటులో ఉంచామని చెప్పారు. ఎప్పటికప్పుడు చెట్ల కొమ్మలను, డ్రెయిన్లలో పూడికను తొలగిస్తున్నామని వివరించారు. కొండవాలు ప్రాంతాల్లో ప్రజలను సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు. ప్రస్తుతం 8 క్యాంపుల్లో 144 మంది పునరావాసం పొందారని వివరించారు. ములగాడ, సీతకొండ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయని, ఇతర చోట్ల రాళ్లు జారాయని పేర్కొన్నారు. మేఘాద్రి గెడ్డలో 6,000 క్యూసెక్కులు ఇన్ ఫ్లో, 7,000 క్యూసెక్కులు ఔట్ ఫ్లో ఉందని చెప్పారు. జిల్లాలోని 14 చెరువులు ప్రమాదరకర స్థితిలో ఉన్నాయని, ప్రజలను అప్రమత్తం చేయటంతో పాటు పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు. 119 చెట్లు కూలిపోగా 60 తొలగించామన్నారు. 9 విద్యుత్ స్తంభాలు పడిపోగాఏడింటిని పునరుద్ధరించామన్నారు. 16 యూజీడీ డ్రెయిన్లు పొంగిపొర్లగా మంగళవారం సాయంత్రం నాటికి తొమ్మిదింటిని సరి చేశామని, పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. 29 చోట్ల నీరు నిలిచిపోగా 22చోట్ల పునరుద్దరణ చర్యలు చేపట్టామన్నారు. 8 గోడలు కూలిపోగా 4 చోట్ల చర్యలు చేపట్టామన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా 35 ట్యాంకులను అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు.

### చెట్టుకూలి కోనసీమలో
# మహిళ మృతి

**అమలాపురం, అక్టోబరు 28:** మొంథా తుపాను తీరం తాకే సమయంలో ప్రకృతి భీభత్సం సృష్టించింది. కోనసీమ జిల్లాలోని మాకనగూడెం గ్రామంలో చెట్టుకూలి మీదపడి ఒక మహిళ చెందినట్లు అధికారులు తెలిపారు. కోస్తాతీరంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ తుపాను భీభత్సానికి ప్రజలు వణికిపోతున్నారు. మొత్తం 19 సహాయ శిబిరాల్లో 700 మందిని చేర్పించామని అధికారులు చెపుతున్నారు. 22 జిల్లాల్లో రాష్ట్రప్రభుత్వం మొత్తం 3174 పునరావాసకేంద్రాలను ఏర్పాటుచేసింది. 3778 మంది అధికారులను నియమించింది. ఒక్క కోనసీమ జిల్లాలోనే అత్యధికంగా 650 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసింది. 110 కిలోమీటర్ల వేగంతో వస్తున్న ఈదురుగాలులకు విద్యుత్‌సరఫరా స్తంభించిపోయింది. అనేక చోట్ల విద్యుత్‌స్తంభాలు కూలి పోవడంతో సరఫరానున నిలిపివేసారు. విశాఖ ఎయిర్‌పోర్టునుంచి మొత్తం 32 విమానసర్వీసులు రద్దయ్యాయి.





కోనసీమ ప్రాంతంలో నీటమునిగిన కాలనీలు

## వారం - వర్జ్యం

29-10-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
సప్తమి ఉ.9.21
ఉత్తరాషాఢ సాం.5.25
వర్జ్యం : రా.9.35-11.15
దు.ఉ.11.29-12.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** పెద్దల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** బంధు, మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఉద్యోగయత్నాలు.

**మిథునం:**షేర్లు, భూముల క్రయవిక్రయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** సంఘోద్ధరణకు మీ వంతు సహాయాన్ని అందిస్తారు.

**సింహం:** కారణం లేని చికాకులు మానసిక ప్రశాంతతకు భంగం కలిగిస్తాయి.

**కన్య :** ముఖ్యమైన విషయాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

**తుల :**స్త్రీలతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి. వాహన సౌఖ్యం.

**వృశ్చికం:** పురోభివృద్ధిలో స్వల్ప మందగమనం ఏర్పడిందని గుర్తించి కొత్త వ్యూహాలను అనుసరిస్తారు.

**ధనుస్సు:** వృత్తి, ఉద్యోగాలలో ఏర్పడిన చికాకులను కుటుంబసభ్యులపై ప్రదర్శిస్తారు.

**మకరం:** సేవక బృందము యొక్క బాగోగులు పరిశీలించి వారికి సహాయం అందిస్తారు.

**కుంభం:** ప్రతి చిన్న పనికి శ్రమించి చివరకు పూర్తి చేస్తారు. ప్రయాణాలు.

**మీనం :** సంతానం విద్యా విషయంలో బాధ్యతతో వ్యవహరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తుఫాన్‌పై పూర్తి అప్రమత్తం

>> కిలోమీటరు పరిధిలో కూడా స్పష్టమైన హెచ్చరికలను అందిస్తుంది. గడచిన 24 గంటల్లో విశాఖ, కోనసీమ, శ్రీకాకుళం, అనకాపల్లి, పశ్చిమగోదావరి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయని అధికారులు వివరించారు. మొంథా తుపాను ప్రభావం కారణంగా వర్ష ప్రభావిత జిల్లాల్లోని 1.92 కోట్ల మందికి భారీ వర్ష సూచనలకు సంబంధించిన సమాచారాన్ని మొబైల్ ఫోన్లకు పంపామని తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా 2,703 జనరేటర్లను కూడా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని సీఎంకు తెలిపారు. సచివాలయాల వారీగా నిత్యావసర వస్తువులను కూడా సిద్ధం చేసుకున్నట్టు వివరించారు. అత్యవసర సమయంలో కమ్యూనికేషన్ కోసం పోలీసు విభాగం 81 టవర్లతో వైర్ లెస్ సిస్టంను ఏర్పాటు చేశామన్నారు. జేసీబీలు, యంత్ర పరికరాలను కూడా యాప్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్టు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం పశువులకు కావాల్సిన గ్రాసం కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాన్ని, చెట్లు, టవర్లు, హోర్డింగ్ లు పడిపోయిన ప్రాంతాలను గుర్తించి తక్షణం పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వర్ష ప్రభావంతో ఇప్పటి వరకూ 43 వేల హెక్టార్ల పంట నీట మునిగిందని అధికారులు తెలిపారు. కోనసీమ, ప్రకాశం, నంద్యాల, కడప, తూర్పుగోదావరి జిల్లాల్లో పంట నీటమునిగిందని సీఎంకు వివరించారు. అయితే పంట నష్టం వివరాలను రైతులు కూడా పంపేలా వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో మార్పు చేర్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తుఫాను కారణంగా రోడ్లపై చెట్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్ల ధ్వంసం వంటివి జరిగితే ఊళ్ల మధ్య రాకపోకలకు ఇబ్బంది అవుతుందని అలాంటి పరిస్థితి రాకుండా చూడాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్ర స్థాయి యంత్రాంగంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని, అందరూ ఫీల్డులో ఉన్నారని మంత్రి నారా లోకేష్ సీఎంకు వివరించారు. సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్ , అనిత, నారాయణ, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు హాజరైయ్యారు. ఇక ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్‌లో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోంది. మంగళవారం రాత్రికి సివియర్ సైక్లోన్ గా మారి మచిలీపట్నంకళింగపట్నం మధ్య తీరం దాటుతుంది.కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామన్నారు.

# 40లక్షల మంది ప్రభావితం

>> పరిస్థితులపై సమీక్ష చేశారు. ప్రధాని నరేంద్రమోడీ సీఎంతో మాట్లాడి ముందస్తు ఏర్పాట్లపై వాకబు చేశారు. తుపాను ప్రభావం, ముంపు తీవ్రత అధికంగా ఉండే 1,328 గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాం. 3,465 గర్భిణీలను తరలించి, వారికి కావాల్సిన పౌష్టికాహారం, నిత్యావసరాలను అందజేస్తున్నాం. 1,906 తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటుచేసి పునరావాసానికి అవసరమైన సామగ్రి అంతా పంపించామన్నారు.

**ఎన్ డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం:** 14,798 పాఠశాలలకు సెలవులు ప్రకటించాం, 364 స్కూళ్లను పునరావాస కేంద్రాలుగా మార్చాం. ఈ నెల 29వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీచేసి, నిషేదాజ్ఞలు విధించాం. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యల కోసం 11 ఎన్ డీఆర్ఎఫ్, 12 ఎస్ డీఆర్ ఎఫ్ టీమ్ లు, రిజర్వ్ టీమ్ లు కూడా సిద్ధంగా ఉన్నాయి. అవ సరమైతే రావడానికి ఆర్మీ కూడా హైదరాబాద్ లో సిద్ధంగా ఉన్నారు. 145 ఉడ్ కటింగ్ టీమ్స్ సిద్ధంగా ఉన్నారు, ఇప్పటికే విశాఖపట్నం, తదితర ప్రాంతాల్లో చెట్లు పడిపోయిన చోట వారు సేవలందిస్తున్నారు. మెడికల్ అండ్ హెల్త్ కు సంబంధించి 325 శిబిరాలు సిద్ధం చేశాం, 876 ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ కూడా రెడీగా ఉన్నాయి.

**సహాయ చర్యలపై ముందస్తు ఏర్పాట్లు:**
తుపాను తీరం దాటిన తర్వాత పునరుద్ధరణ కార్యక్రమాలు చాలా కీలకం. ముఖ్యంగా విద్యుత్ శాఖకు సంబంధించి 11,347 స్తంభాలు, 1210 ట్రాన్స్ ఫార్మర్లు రెడీ చేశాం. సైక్లోన్ డైరెక్షన్ ను బట్టి సేవలందించేందుకు 772 రిస్టోరేషన్ టీమ్స్ ను కూడా సిద్ధంగా ఉంచాం. ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా చూసేందుకు ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి 7,289 జేసీబీ, క్రేన్స్, వాహనాలు సిద్ధంగా ఉంచాం. ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో పక్కాగా చర్యలు చేపట్టి 1,037 డీజిల్ జనరేటర్లను ఆయా ప్రాంతాలకు పంపించాం. ఎయిర్ టెల్, జియో, ఇతర సర్వీసు ప్రొవైడర్లు సెల్ ఫోన్ టవర్లకు అవసరమైన డీజి సెట్లు సిద్ధం చేశారు, డీజిల్ కూడా అందుబాటులో ఉంచాం.

**రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తున్నాం:** డ్రోన్స్, లోలెవల్ ఫ్లయింగ్ వెహికల్స్ తో పంట నష్టం, ఇళ్లు, ఆస్తి నష్టంపై రియల్ టైమ్ ట్రాకింగ్ పెట్టి యుద్ధప్రాతిపదికన సహాయ, పునరావాస చర్యలు ప్రారంభిస్తాం తీరం దాటాక కూడా భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. గోపాలపురం ఎమ్మెల్యే ఎర్రకాలువ సమస్య ఉందన్నారు. వెంటనే తగు చర్యలు చేపట్టాం. తుపాను తీరం దాటాక క్షేత్రస్థాయిలో గ్రామాలు, పంటపొలాలకు వెళ్లి సహాయ, పునరావాస చర్యల్లో పాల్గొనాల్సిందిగా ప్రజాప్రతినిధులకు సూచించాం. ఇప్పుడు మా దృష్టి అంతా ప్రజలను చైతన్యవంతం చేసి, అప్రమత్తం చేయడమే. ప్రభుత్వం ఈ నెల 23నుంచే అప్రమత్తంగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఇప్పటికి 12సార్లు సమీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాప్రతినిధులంతా ఫీల్డ్‌లోనే ఉన్నారన్నారు.

# ప్రజలు ఆందోళన చెందవద్దు

మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు

కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ

తుఫాన్ ప్రభావిత తీర ప్రాంత గ్రామాల్లో పర్యటించిన కేంద్రమంత్రి , ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



**నరసాపురం, ప్రభాతవార్త :** మొంథా తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేసిందని, తీర ప్రాంత ప్రజలు ఆందోళన చెందవద్దని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. మంగళవారం నరసాపురం నియోజకవర్గంలోని తీరప్రాంత గ్రామాలలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ గొట్టిపాటి రవికుమార్, నర్సాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తదితరులు పాల్గొన్నారు. మొగల్తూరు మండలం పేరుపాలెం, కేపీ పాలెం గ్రామాలలో పర్యటించి పునరావాస కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాసకేంద్రాల్లో వసతి సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న తుఫాన్ బాధితులతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుందని, ఆందోళన పడవద్దని మంత్రులు శ్రీనివాస వర్మ, గొట్టిపాటి రవికుమార్ భరోసా ఇచ్చారు. అనంతరం నర్సాపురం మండలం పెద్దమైనవానిలంకలోని పునరావాస కేంద్రాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, జిల్లా ఇన్చార్జి మంత్రి రవికుమార్, నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సందర్శించారు. పునరావాస కేంద్రంలోని ఏర్పాట్లపై తుఫాన్ బాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని, ప్రజలు ధైర్యంగా ఉండాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కోరారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన వారికి మంచి భోజనం, అల్పాహారం అందించాలని, ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అధికారులను ఆదేశించారు. సముద్రపు కోత నుండి పెద్దమైనవాని లంక గ్రామానికి పూర్తి రక్షణ కల్పిస్తాం.. సముద్రపు కోతకి గురవుతున్న పెద్దమైనవానిలంక తీర ప్రాంతాన్ని పరిశీలించారు. సముద్రపు కోత నివారణకు జరుగుతున్న అడ్డుకట్ట పనుల పురోగతిని నరసాపురం ఆర్డీవో దాసిరాజును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తూ మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకుందని, జిల్లాలో మొగల్తూరు మండలంలో 8, నరసాపురం మండలంలో 8 చొప్పున మొత్తం 16 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం కూడా నరసాపురం ప్రాంతానికి చేరుకుందని తెలిపారు. రాష్ట్రంలో తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీకి ఫోన్లో తెలిపారని, తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లలో నుంచి బయటికి రావద్దని ఆయన సూచించారు. అనంతరం వేములదీవి వెస్ట్, ఈస్ట్ గ్రామాలలో పర్యటించి పునరావాస కేంద్రాలను సందర్శించారు. పర్యటనలో మంత్రుల వెంట ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు పాల్గొన్నారు.



# తిరుమలపై 'మొంథా'!

## - కూలిన భారీ చెట్టు, కారు ధ్వంసం
## - ఎడతెరపిలేకుండా కురుస్తున్న వాన

**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** 'మొంథా"తుఫాన్ ప్రభావం తిరుమలపై తీవ్రంగా చూపుతోంది. మంగళవారం ఉదయం నుండి ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు తిరుమల బాలాజీనగర్‌లో భారీ వృక్షం కూలింది. ఆ సమయంలో దానిక్రింద పార్కుచేసిన కారుపై పడటంతో ధ్వంసమైంది. అదే ప్రాంతంలో భక్తులు, స్థానికులు కూడా లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. కూలిన చెట్టును టిటిడి అటవీశాఖ అధికారులు గంటలోపే తొలగించారు. ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుమల జలమయంగా మారింది. కొండపై ఐదు ప్రధాన జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్నాయి. మంగళవారం ఉదయం నుండి ఎడతెరపిలేకుండా వర్షం కురుస్తోంది. ఓ వైపు ఎడతెరపిలేని వర్షం మరోవైపు విపరీతమైన చలితో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీగా కురుస్తున్న వానలతో వాతావరణం మారి చలితీవ్రత పెరిగింది. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు చలికి వణుకుతున్నారు. మంగళవారం ఉదయం కూడా భారీ వర్షం కురవడంతో భక్తులు ఆలయంలోపలకు శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వర్షంలో తడిసి లడ్డూవితరణ శాలకు చేరుకోవాల్సి వస్తోంది. భారీ వర్షాల కారణంగా తిరుమల ఘాట్‌రోడ్లలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం వుందని, వాహనదారులు ,భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి విజిలెన్స్ హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలు పడుతుండటంతో ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు తలదాచుకునేందుకు షెడ్లవద్దకు పరుగులు తీస్తున్నారు. భారీ వర్షాలకు భక్తులు జాగ్రత్తలు పాటించాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. వర్షం తగ్గుముఖం పట్టేవరకు భక్తులు తిరుమలలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరుతున్నారు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే, తిరుగుప్రయాణమయ్యే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి జలపాతాలు జోరున పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తున్నాయి. తిరుమలకొండలను తెల్లటిపొగమంచు కమ్మేసి ఆహ్లాదకరంగా ఊటీని తలపింపజేస్తోంది.

# తుఫాన్ పరిస్థితులపై ప్రభుత్వం, అధికారులు అప్రమత్తం

## ఉప్పుటేరు వద్ద ప్రమాదకరంగా లేదు - పునరావాస కేంద్రాల వద్ద ఆహారం, వైద్య సౌకర్యాలు - జోరువానలో తుఫాన్ ప్రాంతాల్లో ఎంపి పర్యటన

**ఏలూరు, ప్రభాతవార్త అక్టోబర్ 28:** ఏలూరు జిల్లాలోన తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మంగళవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పర్యటించారు. ఉదయం జోరువానలోనే కొల్లేరు బయలుదేరిన ఎంపీ, కైకలూరు సమీపంలో మాదేపల్లి గ్రామంలో పంట పొలాల వద్ద రైతులతో మాట్లాడారు. కొల్లేరు సమీపంలో చెరువుల వద్ద ఆక్వా రైతుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. కైకలూరు నుంచి ఉప్పుటేరు బ్రిడ్జి వద్దకు చేరుకున్న ఎంపీ ఉప్పుటేరు నీటి ఉధృతిని పరిశీలించారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన ఉండి ఎమ్మెల్యే, శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు తో కలిసి ఉప్పుటేరు ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఎంపీ పుట్టా మహేష్ మీడియాతో మాట్లాడారు. తుఫాన్ పరిస్థితులపై ప్రభుత్వం, అధికారులు అప్రమత్తంగా ఉన్నారని, ఎటువంటి ప్రాణ నష్టం జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుగారు, నారా లోకేష్ గారు నిరంతరం పరిస్థితులను సమీక్షి స్తున్నారని, ప్రజా ప్రతినిధులంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోనే ఉండి, సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఆహారం, అత్యవసర వైద్యం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అనంతరం అక్కడినుంచి కైకలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పునరావాసం పొందుతున్న వ్యక్తులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. సాయంత్రం ముదినేపల్లి మండలం పెనుమల్లి గ్రామంలో కూటమి పార్టీల కార్యకర్తలతో భేటీలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తుఫాను సహాయ చర్యల్లో పాల్గొనాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరం అయితే ఏలూరు కలెక్టరేట్ వద్ద కంట్రోల్ రూమ్ నెంబర్ 1800233 1077, 94910 41419 ఫోన్ నెంబర్ల లేదా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయ నంబర్స్ +91 96181 94377, +91 98855 19299 కు ఎవరైనా కాల్ చేయవచ్చని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# ప్రాజెక్టులను పరిశీలించిన కడప, అన్నమయ్య జిల్లా కలెక్టర్లు

## ఫించా ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత



**రాజంపేట, అక్టోబర్28 ప్రభాతవార్త** రాజంపేట, అక్టోబర్ 28: కడప, అన్నమయ్య జిల్లాలలో "మొంథా" తుఫాను ప్రభావంతో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రెండు జిల్లాల కలెక్టర్లు అప్రమత్తమయ్యారు. అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు. స్వయంగా వారే ప్రాజెక్టులను, ప్రమాదకరమైన ప్రాంతాల్లో పరిశీలించారు. పెనగలూరుమండలం లోని పల్లంపాడు గ్రామాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, రాజంపేట సబ్ కలెక్టర్ భావన,రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే తో కలసి పరిశీలించారు. గ్రామాన్ని నీరు చుట్టుపడటంతో నదిలోకి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎస్డీఎఫ్ బృందాన్ని అక్కడే మకాం వేసేలా ఆదేశించారు. మరోవైపు కడప కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి బుగ్గ వంక ప్రాజెక్టు ను పరిశీలించారు. రెండు జిల్లాలలో దాదాపు అన్ని ప్రాజెక్టులు నిండిపోయాయి. దీంతో వీటిని లోతట్టు ప్రాంతాలకు విడుదల చేశారు. గండికోట, మైలవరం, బుగ్గ వంక, వెలుగల్లు, పింఛ ప్రాజెక్టులు నిండిపోవడంతో నీటిని విడుదల చేశారు. అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు చెయ్యేరు నది వరద ప్రవాహాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించారు. మందపల్లి గ్రామాన్ని పరిశీలించారు ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెండు జిల్లాలలో తుఫాన్ ప్రభావంతో ఎక్కడా భారీ వర్ష వర్షపాతం నమోదు కాలేదు. కడప జిల్లాలో అత్యధికంగా కాసినాయన మండలంలో 6 సెంటీమీటర్లు, అన్నమయ్య జిల్లాలో పెన గలూరులో 3 సెంటీమీటర్లు వర్షపాతం నమోదయింది.

# తీర ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):** మొంథా తుఫాను నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఇతర అధికారులతో కలిసి కాకినాడ పట్టణం ఏటిమొగ, దుమ్ములుపేట; పర్లోవపేట ఏఎంజీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, తాళ్ళరేవు మండలం గాడిమొగ ఇతర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. కాకినాడ పట్టణంలో పునరావాసక కేంద్రాలకు తరలించిన ప్రజల కోసం కాకినాడ సూర్యకళామందిరం ప్రక్కన సిద్ధం చేసిన భోజన పదార్థాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం కాకినాడ పట్టణం దుమ్ములుపేట తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజల కోసం పర్లోవపేట ఏఎంజీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ప్రజలకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు స్వయం గా మధ్యాహ్నం భోజనం వడ్డించారు. అనంతరం కాకినాడ జిల్లా తాళ్ళరేవు గాడిమొగ ధీరుబాయ్ అంబానీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు భోజన పదార్థాలు వడ్డించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ మొంథా తుఫాను నేపథ్యంలో కాకినాడ జిల్లాలో 18 మండలాల్లో 67 గ్రామాలు, 5 పట్టణ ప్రాంతాల్లో తుఫాను ప్రభావం ఉంద న్నారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసేమన్నారు. జిల్లా వ్యాప్తంగా 401 పునరావాస కేంద్రాలు సిద్ధం చేయగా, ఇప్పటికే 76 కేంద్రాలు ప్రారంభించామన్నారు. కాకినాడ పట్టణంలో 16 పునరావాస కేంద్రాల్లోకి లోతట్టు ప్రాంత ప్రజలను తరలించడం జరి గిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# అవసరమైతే తప్ప.. ప్రజలు బయటకు రావొద్దు

## - మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి సూచన



**ఒంగోలు-ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబర్ 28:** తీవ్ర తుఫాను ప్రభావరీత్యా మంగళవారం రాత్రికి ప్రజలు ఎట్టి పరి స్థితుల్లో సాధ్యమైనంత వరకు బయటకు రావద్దని ఏదైనా అత్యవసర పరిస్థితుల దృష్ట్యా పోలీస్ శాఖ వారిని గాని, రెవిన్యూ శాఖ వారిని గాని, తెలుగుదేశం నాయకులనుసంప్రదించగలరని మార్కా పురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గ అధికారలతో చరవాణి ద్వారా సమీక్ష నిర్వహించామని, నియోజక వర్గంలోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో, వార్డుల్లో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# గ్రామీణ స్థానికసంస్థలకు రూ. 410 కోట్లు విడుదల

## గ్రామీణాభివృద్ధి సంస్థ ఉత్తర్వులు

**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ స్థానికసంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.410 కోట్లు విడుదల చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్త ర్వులు జారీచేసింది. 202526 సంవత్స రానికి సంబంధించి మొదటి విడత అన్ టైడ్ గ్రాంట్ కింద రూ.365 కోట్లు,

అదనపు నిధులు మరో రూ.45 కోట్లు కలిపి మొత్తం రూ.410 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం వేరు వేరుగా ఆదేశాలిచ్చింది.

# ర్యాంప్ ప్రోగ్రాం పర్యవేక్షణకు కమిటీ

**వి.యవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** పరిశ్రమల శాఖ కార్యదర్శి చైర్మన్‌గా వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళిక అమలు ల క్ష్యం(ఎస్ఐపీ-ఐపీ) కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎంఎస్ఎంఈ సీఈవో కమిటీ మెంబర్ కన్వీనర్‌గా...వివిధ శాఖలకు చెందిన 7 మంది సభ్యులుగా...జిల్లా నోడల్ అధికారులు ప్రత్యేక ఆహ్వానితులుగా కమిటీలో ఉంటారని పేర్కొంది. ర్యాంప్ జిల్లా నోడల్ అధికారులు కమిటీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. నిర్ధేశించిన లక్ష్యాల మేరకు ర్యాంప్ ప్రోగ్రాంలో తీసుకున్న నిర్ణయాల పురోగతిని నెలకోసారి కమిటీ సమీక్షించాలి.వ్యూహాత్మక పెట్టుబడి కార్యాచరణకు అనుగుణంగా సమావేశం ఉండాలిభాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయ ప్రోగ్రాం లక్ష్యాలను నిర్ధేశిత వ్యవధిలో సాధించేలా పర్యవేక్షించాలిపెట్టుబడుల పురోగతిపై ప్రతి నెలా చివరి మంగళవారం కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు కమిటీ నివేదిక పంపాలి.

# రాజధానిలో ప్రత్యేక ప్రాజెక్టులకు ఎస్పివి ఏర్పాటు

**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (సీఆర్‌డీఉ) పరిధిలో ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టేందుకు 'అమరావతి గ్రోత్,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్' పేరుతో ప్రత్యేక వాహక సంస్థ(ఎస్పీవీ)ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రత్యేక ప్రాజెక్టులు గడువులోగా పూర్తి చేసేందుకు ఎస్పీవీ అవసరమన్న సీఆర్‌డీఏ కమీషనర్ ప్రతిపాదనలు ఆమోదిస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. 'అమరావతి గ్రోత్,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్'కు రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఇంధన,రోడ్లు,భవనాల శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,పరిశ్రమల శాఖ కార్యదర్శి,సీఆర్‌డీఏ కమీషనర్ డైరెక్టర్లుగా ఉంటారని ప్రభుత్వం పేర్కొంది.

# తిరుమల సమాచారం

## కార్తికమాస హోమాల్లో వేదోక్తంగా నవగ్రహహోమం



**తిరుమల,అక్టోబర్ 28ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యం లోని ప్రముఖ శైవాలయం తిరుపతి కపిలేశ్వర ఆలయంలో కార్తీకమాస పూజల్లో భాగంగా మంగళవారం నవగ్రహహోమం నిర్వహించారు. ఆలయ అర్చ కులు ఉదయం శాస్త్రోక్తం గా యాగశాలలో పూజ, హోమం, లఘుపూర్ణాహుతి, నివేదన హారతి చేపట్టారు. సాయంత్రం హోమం, సహస్రనామార్చన, విశేషదీపారాధన జరిపించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు. కార్తీకమాసాన నెలరోజులపాటు హోమాలను ఏకాంతంగా జరిపించడం సంప్రదాయం.

## అంతా మంచి జరగాలి

### - శ్రీవారి సుప్రభాతసేవలో తమిళనటుడు అజిత్‌కుమార్



**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు...తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తమిళనాడు అజిత్‌కుమార్ తెలిపారు. మంగళవారం వేకువజామున ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి సుప్రభాతసేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని దేవుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రం బహుకరించారు.ఆలయం వెలుపలకు వచ్చిన అజిత్‌ను చూడటానికి ఆయనతో చేతులు కలిపి సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి అభిమానులతో సెల్ఫీలు దిగారు.అందరి కోరికతో ఆయన స్వయంగా సెల్ఫీలు దిగడమేగాక తీశాడు. అభిమానులతో ఆనందంగా గడిపారు. ఓ అభిమానితో స్వయంగా ఆయన సెల్ఫీ దిగడం అక్కడివారిని ఔరా అనిపించింది. కొందరు అభిమానులు తల.. తల అనే నినాదాలు చేయగా ఆలయంముందు అలాంటి నినాదాలు వద్దని ఆయన సైగలతో సూచించారు.

## శ్రీవారి సేవలో జయ్‌అన్మోల్‌అంబానీ



**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్‌అంబానీ కుటుంబసభ్యుడు జయ్‌అన్మోల్‌అంబానీ దర్శించు కున్నారు. కుటుంబంతో కలసి వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. ఆలయంలో తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన అన్మోల్‌అంబానీ ఆనందనిలయం లోని శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన జయ్‌అన్మోల్‌అంబానీని చూడటానికి భక్తులు ఆసక్తిచూపారు. సెల్ఫీలు తీసుకున్నారు. భక్తులతో ఆయన కూడా ఆప్యాయంగా పలకరించారు. తదేకంగా ఆధ్యాత్మికభావంతోనే కనిపించారు.

# 'ఆరంజ్ అలర్ట్'తో తిరుపతిలో ముంచెత్తుతున్న వానలు

## - తీరప్రాంత మండలాలపై ప్రత్యేక ఫోకస్

**తిరుపతి,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** "మొంథా"తుఫాన్ తో తిరుపతి జిల్లాలో ప్రభుత్వం ఆరంజెఅలర్ట్ ప్రకటించినా జిల్లావ్యాప్తంగా వానలు ముంచెత్తుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం వరకు తిరుపతి,తిరుపతి రూరల్,చంద్రగిరి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, నాయుడుపేట, చిల్లకూరు ,సత్యవేడు, పుత్తూరు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 2గంటల నుండి విపరీతమైనగాలు వీస్తున్నాయి. తుఫాన్ తీరం దాటే అవకాశం ఉండటంతో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికార యంత్రాంగం హెచ్చరికలు చేసింది. మంగళవారం తిరుపతి కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్‌రూమ్‌లో తుఫాన్ పరిస్థితుల అంచనా ప్రత్యేక అధికారి అరుణ్‌బాబు, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, ఇన్‌ఛార్జి సంయుక్తకలెక్టర్ మౌర్య రెవెన్యూయంత్రాంగంతో సమీక్షించారు.




నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)

నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

NIWAS HOUSING FINANCE

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

NHFPL ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. అందువలన NHFPL సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇవ్వునది ఏమనగా వారికి ఎదురుగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు amp తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే NHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ ఆదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం/రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేదీ | డిమాండ్ నోటీస్ప్రకారం మొత్తం |
|---|---|---|---|---|
| 1. | వైజాగ్ LNVIZ0HL-07210017551 | 1. వెంకట రమణ బెండపూడి (ఋణగ్రహీత) 2. కుమారి బెండపూడి (సహ- ఋణగ్రహీత) | 14-అక్టోబర్-2025 | రూ.1687209/- (రూపాయలు పదహారు లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల తొమ్మిది మాత్రమే) |
| | ఆస్తి వివరణ : ఇం.నం.29-22-1 మరియు 29-19-10 దగ్గర విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, మరియు విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అల్లిపురం వార్డ్ యొక్క టి.ఎస్ నం. 1593/1 మరియు 1601 చే కవర్, గొల్లపాలెం ఏరియా, జైల్ రోడ్ యొక్క బ్లాక్ నం. 48 మరియు 44 వద్ద వున్న "వెంకటసాయి" యొక్క (అన్ని కామన్ ఏరియాలు కలుపుకొని) 700చ.అ. కొలత, రెండవ అంతస్తులో, పడమటి వైపు ఫ్లాట్ నం. SF-1,కలిగిన ఆపై ఫ్లాట్‌తో సహా, 171చ.గ. లేదా 142.978 చ.మీ. విస్తీర్ణ మొత్తం 81చ.గ. +90చ.గ. మొత్తం విస్తీర్ణంలో అవిభాజ్య అనిర్దేశిత వాటా యొక్క భూమి, 21.37చ.గ. లేదా 17.868 చ.మీ. యొక్క విస్తీర్ణం కొలత ఆస్తి ఇల్లు యొక్క మొత్తం అదంతా. మరియు మొత్తం ఆస్తి సరిహద్దులచే: తూర్పు: శ్రీ కందిపిల్లి అప్పారావు ఆస్తి ఈ ఆస్తి మధ్య జాయింట్ గోడ. దక్షిణం ; మునిసిపల్ సిమెంట్ రోడ్, పడమర ; ఇం.నం. 19-11 కలిగిన శ్రీమతి నమ్మంగి రూపలక్ష్మికి చెందిన ఆస్తి. ఉత్తరం: ఇం.నం. 29-25-8/ఎ కలిగిన భవనం మరియు ఈ ఆస్తి ప్రహరీగోడ మరియు శ్రీ ఎటి వైష్ణవులు ఆస్తి. కొలతలు: తూర్పు వింగ్: 40.50 లేదా 13.34మీ. దక్షిణం వింగ్: 23.25+5.56+18.0=46.81 లేదా 14.26మీ. పడమర వింగ్ : 34.80 లేదా 10.60 మీ. ఉత్తరం వింగ్: 41.25. లేదా 12.57మీ. షెడ్యూల్-బి: ఫ్లాట్ నం. Sf-11 in రెండవ అంతస్తు యొక్క ఆర్‌సిసి స్లాబ్ బిల్డింగ్ నిర్మాణం కలిగిన రెసిడెన్షియల్ గ్రూప్ హౌస్. పై 'ఎ' షెడ్యూల్ స్థలంపై 700 చ.అ. ప్లింత్ ఏరియా కలిగిన (కామన్ ఏరియాలు అన్నీ కలిపి) వెంకటసాయి ఫ్లాట్ పేరు కలిగిన భవనంలో. ఫ్లాట్ సరిహద్దులు- తూర్పు: కామన్ కారిడార్, మెట్లు-లిఫ్ట్ మరియు ఫ్లాట్ నం. Sf-2,దక్షిణం: బహిరంగం. పడమర: ఈ ఆస్తి యొక్క బహిరంగ స్పేస్ మరియు కందిపిల్లి అప్పారావు. ఉత్తరం ; ఇం.నం. 29-25-8/ఎ భవనం మరియు ఆస్తి గోడ. | | | |
| 2. | అనకాపల్లి LNANP0HL-07230034049 | 1. శ్రీనివాసరావు చెల్లిబోయిన (ఋణగ్రహీత) 2. చెల్లిబోయిన మోహనరావు (సహ- ఋణగ్రహీత) 2. చెల్లిబోయిన రత్నం (సహ- ఋణగ్రహీత) | 14-అక్టోబర్-2025 | రూ.587167/- (రూపాయలు ఐదు లక్షల ఎనభై ఏడు వేల ఒక వంద అరవై ఏడు మాత్రమే) |
| | ఆస్తి వివరణ : అనకాపల్లి యొక్క రిజిస్ట్రేషన్ జిల్లాలో మరియు అనకాపల్లి ఉప జిల్లా రిజిస్ట్రేషన్ లంకెలపాలెం SRO,అనకాపల్లి జిల్లా, అనకాపల్లి మండలం, కొప్పాక గ్రామం మరియు పంచాయతీ, ఎస్.నం. 17-1 యొక్క దక్షిణం వైపు వద్ద వున్న అసెట్ నం. 1087022049, ఇం.నం. 26-4-61 కలిగిన 420చ.అ. తో 5 సంవత్సరాల పాత ఆర్‌సిసి ఇల్లుతో కలిపి 142.152చ.గ. లేదా 119.40 చ.మీ. మొత్తం విస్తీర్ణం కొలత స్థలం కలిగిన ఆస్తి యొక్క మొత్తం అదంతా. సరిహద్దులచే: తూర్పు: కోసూరి మోహనరావు ఇల్లు. పడమర: రహదారి. ఉత్తరం : వాసపల్లి సూకరాజు ఇల్లు. దక్షిణం: వాసపల్లి సూర్యకాంతం ఇల్లు. కొలతలు: తూర్పు: 27అ.8.2 అంగుళాలు. పడమర: 30.6అ. 9.3అం. ఉతరం : 44.6అ. 13.6అం. దక్షిణం: 44.6అ. 13.5అం. | | | |

ప్రదేశం : వైజాగ్, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్
తేదీ : 29.10.2025

సం/- అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

29-10P□g7exHMNWJQE.qxd:29-10P□g7exHMNWJQE.qxd 1/1/02 8:55 AM Page 1





ఆకాశదీపాన్ని ఆవిష్కరిస్తున్న గుర్రప్ప శెట్టి దంపతులు

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆకాశ దీపం

శ్రీకాళహస్తి, అక్టోబరు 28 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రతి రోజూ ఆకాశ దీపాన్ని వెలిగించే సంప్రదాయం ఉంది. ఆలయ ఆవరణలోని కోటమండపం వద్ద ప్రత్యేంగా ఏర్పాటు చేసిన దీపపు స్తంభంపై దీపాన్ని ఆవిష్కరించటం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఆలయ ఆవరణలో శ్రీకాళహస్తిలోని ఆర్యవైశ్య సంఘానికి చెందిన వాకచర్ల గుర్రప్పశెట్టి దంపతులు ఆకాశదీపాన్ని వెలిగించి ఆవిష్కరించారు. ఏర్పాట్లును ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ పర్యవేక్షించారు.



## వైభవంగా కార్తీకమాస పూజలు

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 28 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం వేదోక్తంగా సహస్ర లింగార్చన జరిగింది. శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయంవద్ద జరిగిన సహస్ర దీపాలంకరణలో ఇఓ, చైర్మన్, పాలకమండలి పాల్గొన్నారు. కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

దుర్గమ్మవారిని మంగళవారం సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. న్యాయమూర్తి సహస్ర దీపాలంకార సేవలో పాల్గొన్నారు.

## 3న నీలకంఠాపురంలో ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రి ప్రారంభం



మడకశిర టౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త: మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో నూతంగా నిర్మించిన డాక్టర్ శ్రీమతి శాంతా డాక్టర్ జయరాం ఎల్‌వి ప్రసాద్ కంటి అస్పత్రి ప్రారంభించనున్నట్లు మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు, నీలకంఠా పురం దేవస్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రఘువీరరెడ్డి మాట్లాడుతూ నీలకంఠాపురంలో 2022లో ఎల్‌వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన వైద్య సంస్థ ఆధ్వర్యంలో కంటి ఆస్పత్రిని ఏర్పాటు చేసిన విషయం తెల్పిందేనన్నారు. స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీరామ రెడ్డి కుటుంబ సభ్యులు కంటి అస్పత్రి ఏర్పాటుకు ఉచితంగా స్థలం విరాళంగా దానం చేసిన విషయం తెల్సి ందేనన్నారు. ఈ స్థలంలో భారీ వ్యయంతో నూతంగా నిర్మించిన ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రిని అన్ని హంగులతో నవంబర్ 3న సోమవారం ప్రారంభించ నున్నట్లు రఘువీరారెడ్డి వెల్లడించారు. ఆధ్యాత్మిక కేంద్రంగా రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నీలకంఠా పురంలో ఇక నుంచి పేదలకు కంటి వైద్యం అందుబాటు లోకి రానున్నదన్నారు. ముఖ్యంగా కరువు కటాకలకు నిలయమైన, మారుమూల ప్రాంతం మడకశిర నియోజక వర్గం ప్రజలు కంటి సమస్యలకు హైదరాబాద్ వెళ్లాల్సి న పనిలేదన్నారు. ఎల్ వి ప్రసాద్ కంటి ఆస్పత్రి ప్రారం భోత్సవ కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రజలు తరలి రావాలని రఘువీరారెడ్డి విజ్ఞప్తి చేసారు.

# నేటి నుంచే పత్తి కొనుగోళ్లు

● కనీస మద్దతు ధర రూ.8,110 ● 30 సిసిఐ కొనుగోలు ఏర్పాటు ● మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను బుధవారం నుంచే ప్రారంభించాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో, రైతులు నష్టపోకుండా ఉండేందుకు, రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సిసిఐ, సంబంధిత అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, 2025-26 సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగైనట్లు, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/ కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

### రైతులు ఆందోళన చెందవద్దు

మొంథా తుపాన్ తీవ్రత అధికంగా ఉండబోతున్నా, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ మరియు ఉద్యాన పంటల ప్రాథమిక నష్టం అంచనా నివేదికలు ఇప్పటికే సేకరించామని, ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు నష్టనివారణ చర్యలు చేపట్టామని వివరించారు. రైతుల కోసం ప్రత్యేకంగా సోషల్ మీడియా ద్వారా 24 గంటల సలహా, సూచనలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. తుపాన్ అనంతరం నష్టం వాటిల్లిన ప్రతి రైతును ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఈ క్లిష్ట సమయంలో రైతులు ధైర్యంగా ఉండాలి. ప్రభుత్వం మీతో ఉంది, అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# ఎస్సీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత



షెడ్యూల్డ్ కుల సంఘాల నేతలు, కార్యకర్తల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్న రాజా

### శాసనసభ కమిటీ అధ్యక్షుడు వర్ల కుమార్ రాజా

అనంతపురం, అక్టోబరు 28 ప్రభాతవార్త బ్యూరో: ఎస్సీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ అధ్యక్షుడు వర్ల కుమార్ రాజా స్పష్టం చేశారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్‌లతో కలిసి ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ అధ్యక్షుడు వర్ల కుమార్ రాజా పాల్గొనగా.. కమిటీ సభ్యులు కావలి గ్రీష్మ ప్రసాద్, ఎమ్మెస్ రాజు, విజయ్ కుమార్ బి.ఎన్ రోషన్ కుమార్ సొంగ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ కమిటీ అధ్యక్షుడు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే అనంతపురం జిల్లాలో పర్యటించి షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజలు మరియు షెడ్యూల్డ్ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు మరియు కార్యకర్తలు ఇచ్చే వినతి పత్రాలు స్వీకరించామని, వాటిని మినిట్స్ రూపంలో రికార్డ్ చేసి శాసన సభకు అందజేస్తామన్నారు. సంక్షేమ పథకాల అమలు, పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసుల స్థితి, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ స్థితి తదితర అంశాలపై నివేదికలను అందిస్తామన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా సీరియస్‌గా దృష్టి సారించారని, ఎస్సీల అభివృద్ధి కోసం 20,000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించిందని, వారి కోసం ఎస్సీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి వారి అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు.

అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు పునరావాసం కల్పించడం, ఆర్థికంగా ఆదుకోవడం లాంటి చర్యలను సీరియస్ గా తీసుకోవాలని, తీవ్రత ఎక్కువ ఉన్న కేసులకు సంబంధించి వారి కుటుంబాలకు భూమిని నిబంధనల మేరకు కేటాయించాలని ఆదేశించారు. జిల్లాలో ఎస్సీల అభివృద్ధి కోసం బాగా పనిచేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను అభినందించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు, సమావేశంనకు సంబంధించిన నివేదికను శాసనసభకు అందజేస్తామన్నారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల వారి రక్షణ కోసం ఏర్పాటు చేసిన అట్రాసిటీ చట్టం లక్ష్యం నెరవేరేలా పోలీసులు పనిచేయాలని, ఎలాంటి ఒత్తిడికి తలొగ్గరాదని, తప్పుడు కేసులు నమోదు కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అట్రాసిటీ కేసు తీవ్రతను బట్టి బాధితులకు ఆర్థిక సహాయం, స్థలం ఇవ్వాలన్నారు. మూడు నెలల తర్వాత శాసనసభ కమిటీ ఇక్కడికి మళ్లీ రావడం జరుగుతుందని, ఆలోపు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు వసంతబాబు, కేశవనాయుడు, శ్రీనివాస్, డిఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రవికృష్ణ, శ్రీనివాస్, సిపిఓ అశోక్ కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, జిల్లా వ్యవసాయ అధికారు ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ శైలజ, డిఈఓ ప్రసాద్ బాబు, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, హార్టికల్చర్ డీడి ఉమాదేవి, జడ్పీ సీఈవో శివశంకర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామునాయక్, ఏఎస్డబ్ల్యువోలు రామ్మోహన్, శ్రీనివాసులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో ఇన్నర్ రింగ్ రోడ్డు

● సిఎం ఆదేశాలు... రూ.30 కోట్లు మంజూరు... ● ప్రభుత్వ ఉత్తర్వులు

కుప్పం, అక్టోబరు 28 ప్రభాతవార్త: సిఎం చంద్ర బాబునాయుడు ఆదేశాలతో నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణం సరిహద్దుల మీదుగా అంతర్గత రహదారి (ఇన్నర్ రింగ్‌రోడ్)కు రూ.30 కోట్ల నిధులు మంజూరుచేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మొవ్వ తిరుమల కృష్ణబాబు పాలనాపరమైన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో 2/4కి.మీ. నుంచి 4/8కి.మీ. వరకు అంతర్గత రహదారిని అభి వృద్ధి చేయనున్నారు. గతంలోనే కుప్పం పట్టణం చుట్టూ ఇన్నర్ రింగ్ రోడు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక విజలాపురం సర్కిల్ నుంచి గుత్తార్ల పల్లి సమీపం దాకా, అక్కడ నుంచి డికెపల్లి చెరువు కట్ట నుంచి డికెపల్లి పార్కు మీదుగా పలార్లపల్లి మార్గంలో చీలేపల్లి వరకు, అన ంతరం అక్కడ నుంచి స్థానిక ఇ ండస్ట్రియల్ ఏరియా (ఏకార్లపల్లి) దాకా ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అప్పట్లో చాలావరకు మట్టిరోడ్డు పనులు సైతం పూర్త య్యాయి. అయితే తదనంతరం వైకాపా ప్రభుత్వం అధికారంలో వచా ్చక ఈ రింగ్‌రోడ్డు నిర్మాణం ముందు కు సాగలేదు. మరలా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సిఎం చొరవతో రింగ్‌రోడ్డు పనుల పూరి ్తకి నిధులు మంజూరు అయ్యాయి.



## సిఎంతో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ భేటి

విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మంగళవారం ఎపి మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి ని కలిసిన ఆమె పలు అంశాలపై వారితో చర్చిం చారు. మహిళా సాధికారత దిశగా కమిషన్ భవిష్యత్ ప్రణాళికను ముఖ్యమంత్రికి వివరించారు. అదే విధంగా మొంథాన్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్త చర్యల్లో భాగంగా గర్భిణులను సురక్షి త ప్రాంతాలకు తరలించి.. వారికి వైద్యసాయం అందించడంలో ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధను మహిళా కమిషన్ తరఫున ఆమె సిఎంకు ధన్యవాదాలు తెలియజేశారు. చైర్‌పర్సన్‌గా పదవిలోకి వచ్చిన అనతికాలంలోనే మహిళా కమిషన్‌కు మంచిపేరు తెచ్చిన శైలజను సీఎం చంద్రబాబు అభినందించారు.

## ముఖ్యమంత్రితో బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి సమావేశం



విజయవాడ, అక్టోబరు 28 ప్రభాత వార్త ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటీ సభ్యులు ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి అమరావతి లోని సచివాలయంలో మంగళ వారం సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గూగుల్ సంస్థ నుంచి విశాఖపట్నంలోకి రావడం అభినందనీయమని పేర్కొ న్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమరావతిలో నిర్మాణాలు వేగవంతం కావడంపై సిఎంని అభినందించా నని ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ పెట్టుబడుల ద్వారా రాష్ట్ర యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నిజమైన డబుల్ ఇంజన్ పాలన అందించిం దన్నారు. విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతాల సురేష్, భాజపా మీడియా ప్రతినిధి చిన్నపరెడ్డి రవీంద్రరెడ్డి తదితరులు ఉన్నారు.



## బుక్ ఎగ్జిబిషన్ రావాలని సిఎంకు ఆహ్వానం

విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: దక్షి ణ భారత దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విజయవాడ బుక్ ఎగ్జిబిషన్‌కు హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆహ్వానించింది. 2026 జనవరి 2 తేదీన విజయవాడలో నిర్వహించనున్న ఈ 36వ బుక్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి హాజరు కావాల్సిందిగా సొసైటీ అధ్యక్షుడు టి.మనోహర్ నాయుడు, ఎపి ప్రింటర్లు, పబ్లిషర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ మోహన్, ఆంధ్రా ఆర్ట్స్ గోళ్ళ నారాయణరావు సిఎంను ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 7 తేదీ వరకు బుక్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్టు బుక్ ఫెస్టివల్ సొసైటీ పేర్కొంది. దక్షి ణ భారత దేశంలోని పుస్తక పబ్లిషర్లు, ప్రింటర్లు, పాఠకులు పెద్దఎత్తున హాజరు కానున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు. అందరిలో పుస్తక పఠనంపై ఆసక్తి పెరిగేలా బుక్ ఎగ్జిబిషన్ నిర్వహించటంపై బుక్ ఫెస్టివల్ సొసైటీని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.



## బస్సులు ఢీ: 23 మందికి గాయాలు

పుంగనూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం గూడూరుపల్లి గ్రామం సమీపంలో మంగళవారం ఉదయం భయానక రోడ్డు ప్రమాదం సంభవించింది. ఎదురెదురుగా వస్తున్న రెండు ఆర్టీసీ బస్సులు, ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో మృత్యువు తలపించిన ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సుల్లో ప్రయాణిస్తున్న 22 మంది ప్రయాణికులు, ట్రాక్టర్ డ్రైవర్ సహా మొత్తం 23 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే ఆరుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఘటనపై పుంగనూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అలాగే ఎంవిఐ సుప్రియ సంఘటన స్థలాన్ని సందర్శించి, బస్సుల రికార్డులు పరిశీలించి, ప్రమాదానికి కారణాలపై విచారణ చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## యస్.బి.ఐ ఫౌండేషన్ సహకారంతో గరీమా ప్రాజెక్ట్ ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: గోశాలలో వాసవ్య మహిళా మండలి నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి యస్.బి.ఐ ఫౌండేషన్ సహకారంతో గరీమా ప్రాజెక్ట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌బిఐ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ ప్రకాష్ మాట్లాడుతూ... గరీమా ఆన్ ప్రాజెక్ట్ ద్వారా భందం (వృద్ధాశ్రమంలో) హోమ్‌లో ఉన్న బామ్మలు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు ఇది ఉపయోగ పడుతుందన్నారు. మహిళల సాధికారత కొరకు పనిచేయడమే కాకుండా వారు సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుదలకు వాసవ్య చేస్తున్న సేవలు తనను ప్రభావితం చేసాయన్నారు. వాసవ్య మహిళా మండలి అధక్ష ్యరాలు డాక్టర్ బి.కీర్తి మాట్లాడుతూ గత 56 సంవత్సరాల నుండి మహిళలు గౌరవంగా, భద్రత తో జీవించాలని అనేక కార్యక్రమాలను రూపకల్పన చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజారామ్ చవాస్, ఉమెన్ వెల్ఫేర్ అండ్ లైవ్లిహుడ్, ఎస్.బి.ఐ ఫౌండేషన్, కుమారి అశిలేష, ప్రాజెక్టు మేనేజర్, ఎస్‌బిఐ ఫౌండేషన్, అర్చన మిటల్ వాసవ్య అడ్వైజర్, వాసవ్య మహిళా మండలి నుండి డాక్టర్ పి.దీక్ష, ఉపాధ్యక్షులు, జి. రష్మీ, కార్యదర్శి, వాసవ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబర్ నుండి పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 4.0

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 28 ప్రభాతవార్త: కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు దక్షి ణ మధ్య రైల్వే జోన్ వ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 4.0ని నవంబర్ 1 నుండి 30వరకు నిర్వహిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రైల్వే పెన్షనర్లు తమ పెన్షన్ కొనసాగింపు నిమిత్తం నవంబంలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవలసి ఉంటుంది. పెన్షనర్లకు సాధికా రత కల్పించడానికి, లైఫ్ సర్టిఫికెట్‌లను సమర్పించే ప్రక్రియను మరింత సజా వుగా, సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవడానికి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ పెన్షనర్లందరికి ముఖ్యంగా సీనియర్ పెన్షనర్లకు డిజిటల్‌గా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే సౌలభ్యాన్ని అందించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుంది.



## పారాది కాజ్‌వే కష్టాలు తీరేదెప్పుడు?

### అధికారులు నిర్లక్ష్యం... నిర్మాణంలో లోపాలు

బొబ్బిలి, అక్టోబరు 28 ప్రభాతవార్త: బొబ్బిలి మండలం పారాది వద్ద బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నది. దాని ప్రక్కనే అప్రోచ్ కాజ్వే నిర్మాణం లోప భూయిష్టంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నిసార్లు ఈ కాజ్‌వే మరమ్మత్తులు చేపట్టినా ఫలితం లేకుండా పోతున్నదని ఆయా గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాజ్ వే నిర్మాణం చేపట్టిన ఎన్నిసార్లు కొట్టుకు పోయినా, పూర్తిస్థాయి పనులు చేపటడం లేదు. దీనిపై ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్ వెంకటరమణతో సంప్రదించగా అసహనంగా మాట్లాడారు. బొబ్బిలి ఆర్ అండ్ బి ఏఈ రాజుతో మాట్లాడితే, దీనిపై పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. సుమారు రూ.2 కోట్లు ఖర్చుపెట్టిన ఈ కాజ్‌వే నిర్మాణంలో లోపాలున్నాయని, అధికారులు మామూళ్లు తీసుకుని చేతులు దులుపుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## తుపాను ప్రభావిత జిల్లాల్లో వాహనాలు నిలిపివేత

### అధికారుల ముందస్తు చర్యలు

విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: తుపాను ప్రభావం రాష్ట్రంలోని కృష్ణ, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరు సీతారామరాజు జిల్లాలోని చింతూరు, రంపచోడవరం డివిజన్లలో అధికంగా ఉంటుందని ఆర్‌టిజిఎస్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ ఏడు జిల్లాలలో మంగళవారం రాత్రి 8:30 నుంచి బుధవారం ఉదయం 6 గంటల వరకు వాహనాలను నిలిపివేశారు. అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లేవారికి మాత్రం మినహాయింపు ఇచ్చింది.

## విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటాం

### - బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్



రేపల్లె, అక్టోబరు 28 ప్రభాతవార్త: రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఉమెన్ హెల్ప్ డెస్క్‌లో నిర్వహిస్తున్న రికార్డును పరిశీలించి ఫిర్యాదు వివరాలను, తీసుకున్న చర్యలను నమోదు చేయాలన్నారు. రేపల్లె సర్కిల్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల వివరాలను తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతా ల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తీసు కుంటున్న ఏర్పాట్లుతో పాటు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడితే వెంటనే వాటి తొలగింపునకు సంబంధించి చేపట్టాల్సి న చర్యలపై తగిన సూచనలిచ్చారు. తుపాన్ విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాల న్నారు. సచివాలయాల పరిధిలో పోలీస్ సిబ్బందిని నియమించి ముందస్తు చర్యల్లో భాగంగా కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిధిలో 2884 బోట్లు ఉన్నాయన్నారు. వర్షాలకు ఉధృతంగా ప్రవ హించే కాలువలు, వాగుల వద్ద పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో గస్తీ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ బి.ఉమామహేశ్వర్ వెల్లడించారు.

## సహాయక చర్యలు చేపట్టండి

### పార్టీ శ్రేణులకు పిసిసి చీఫ్ షర్మిల పిలుపు

విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ప్రజలను అప్రమత్తం చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా మన వంతు సహాయక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజలను పునరావాస కేంద్రాలకు, సురక్షి త ప్రాంతాలకు తరలించే విషయంలో నాయకులు ముందు నిలవాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



29-10Pg5.qxd:29-10Pg5.qxd 1/1/02 8:31 AM Page 1



# మూడోసారి పోటీకి ఇష్టమే

## ట్రంప్ మన్‌కీ బాత్!



**వాషింగ్టన్, అక్టోబరు 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మూడోసారి అధ్యక్ష పదవికి పోటీ చేసే అంశంపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగపరంగా అవకాశం లేనప్పటికీ, 2028లో మళ్లీ పోటీ చేసే ఆలోచనను ఆయన తోసిపుచ్చలేదు. తన మాజీ వ్యూహకర్త స్టీవ్ బానన్ చేసిన సూచనపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించారు. ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తూ మీడియాతో మాట్లాడిన ట్రంప్, మూడోసారి పోటీ చేయడాన్ని నేను కచ్చితంగా ఇష్టపడతాను. నాకు మునుపెన్నడూ లేనంత మంచి ఆదరణ ఉందని అన్నారు. అయితే, వెంటనే మాట మార్చుతూ, దాని గురించి నేను నిజంగా ఇంకా ఆలోచించలేదని పేర్కొన్నారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తి రెండుసార్లకు మించి అధ్యక్షుడిగా పనిచేయడానికి వీల్లేదు. పొలిటికో కథనం ప్రకారం, ట్రంప్ సన్నిహితుడైన స్టీవ్ బానన్, ఆయన మూడోసారి పోటీ చేయాలని బలంగా వాదిస్తున్నారు. దీనికోసం ఒక ప్రణాళిక కూడా సిద్ధంగా ఉందని తన పాడ్‌కాస్ట్‌లో ఇటీవల బానన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో తన తర్వాత రిపబ్లికన్ పార్టీని నడిపించే నాయకులపై కూడా ట్రంప్ స్పష్టత ఇచ్చారు. 2028 అధ్యక్ష ఎన్నికల బరిలో విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధాన అభ్యర్థులుగా ఉంటారని సంకేతాలిచ్చారు. మన దగ్గర చాలా మంచి నాయకులు ఉన్నారు. వారిలో ఒకరు ఇక్కడే నిలబడి ఉన్నారంటూ రూబియోను ఉద్దేశించి అన్నారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా అద్భుతమైన వ్యక్తి. వీరిద్దరికీ వ్యతిరేకంగా ఎవరూ పోటీ చేయరని నేను భావిస్తున్నానని ట్రంప్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ట్రంప్ ఆసియా పర్యటనలో ఉన్నారు. మలేషియాలో ఆసియాన్ సదస్సులో పాల్గొన్న ఆయన, తన పర్యటనను విజయవంతంగా ముగించుకుని జపాన్‌లోని టోక్యోకు చేరుకున్నారు. మలేషియా పర్యటన ముగింపు సందర్భంగా అక్కడి అధికారులు, ప్రజలకు ఆయన అభివాదం చేశారు. చాలా గొప్ప, శక్తివంతమైన దేశం మలేషియా నుంచి బయలుదేరుతున్నాను. కీలకమైన వాణిజ్య, రేర్ ఎర్త్ ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అంతకుమించి థాయ్‌లాండ్, కంబోడియా మధ్య శాంతి ఒప్పందం కుదిర్చాం. ఇక యుద్ధం లేదు లక్షలాది ప్రాణాలను కాపాడాం. ఇప్పుడు జపాన్‌కు బయలుదేరానని ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ చేశారు.

# సరిహద్దులు మళ్లీ ఉద్రిక్తం



**లీపా లోయలో కాల్పుల విరమణ ఉల్లంఘన మోర్టార్ షెల్లింగ్‌కు తెగబడిన పాక్ రేంజర్లు**

శ్రీనగర్,అ క్టోబరు 28: భారత్, పాకిస్తాన్‌ల మధ్య నియంత్రణ రేఖ వెంబడి దాదాపు 5 నెలలుగా నెలకొన్న ప్రశాంతతకు మరోసారి భంగం కలిగింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ ఏడాది మే 10వ తేదీ నుంచి నిశ్శబ్దంగా ఉన్న సరిహద్దు ప్రాంతం తాజాగా అక్టోబర్ 26,27 మధ్య అర్ధరాత్రి కాల్పుల మోతతో దద్దరిల్లింది. నియంత్రణ రేఖ వెంబడి జమ్మూ కాశ్మీర్‌లోని వ్యూహాత్మక ప్రాంతమైన లీపా లోయలో పాకిస్తాన్ సైన్యం ఈ కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడింది. సరిహద్దుల్లోని భారత స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పాక్ సైనికులు చిన్న ఆయుధాలతో కాల్పులు జరపడంతో పాటు మోర్టార్ షెల్లింగ్‌కు కూడా తెగబడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. చాలా కాలంగా లీపా లోయ వద్ద పాకిస్తాన్ నుంచి భారత్‌లోకి అక్రమంగా చొరబాట్లకు కీలకమైన స్థావరంగా ఉంది. పాకిస్తాన్ సైన్యం ప్రారంభించిన దుశ్చర్యకు భారత సైనికులు గట్టిగా బదులిచ్చారు. పాక్ రేంజర్ల రెచ్చగొట్టే కాల్పులను భారత సైనికులు బలంగా తిప్పికొట్టారు. భారత జవాన్ల దీటైన ప్రతిఘటనతో పాకిస్తాన్ సైనికులు తోక ముడిచి వెనక్కి తగ్గక తప్పలేదని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. భారత్ బ్రహ్మోస్ మిస్సైల్స్‌కు పాక్ సైన్యం అవాక్కైంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి నియంత్రణ రేఖ వెంట మే 10వ తేదీ నుంచి శాంతి యుత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించిన తర్వాత ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మే 7వ తేదీన చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో పాకిస్తాన్ భూభాగంలో లోపల ఉన్న 9 ఉగ్రవాద శిబిరాలను భారత వైమానిక దళం ధ్వంసం చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ ఆపరేషన్ సిందూర్‌లో వందకు పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్ర సంస్థల స్థావరాలు పూర్తిగా నాశనం అయ్యాయి. కూలిన పాక్ ఫైటర్ జెట్లు ఆపరేషన్ సిందూర్ దెబ్బకు తట్టుకోలేకపోయిన పాకిస్తాన్ భారత్‌పై డ్రోన్, క్షిపణి దాడులకు దిగింది. అయినప్పటికీ భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లు ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టాయి. ఫలితంగా.. మే 8వ తేదీ నుంచి 10వ తేదీ మధ్య ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పాకిస్తాన్‌లోని 11 సైనిక విమాన స్థావరాలపై దాడులు చేయడంతో.. తీవ్రంగా వణికిపోయిన ఇస్లామాబాద్ చివరకు కాల్పుల విరమణ కోసం భారత్‌కు విజ్ఞప్తి చేసింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ స్వయంగా శాంతి కోసం భారత్‌ను అభ్యర్థించిన తర్వాత కూడా తాజాగా లీపా వ్యాలీలో కాల్పుల విరమణను ఉల్లంఘించడం ఆ దేశం వక్రబుద్ధికి, సరిహద్దుల్లో శాంతిని చెదరగొట్టాలనే కుట్రకు నిదర్శనంగా నిలుస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఆగస్ట్‌లో పూంఛ్ ప్రాంతంలో కూడా ఇలాంటి ఉల్లంఘనలు జరిగాయని వార్తలు వచ్చినా అప్పట్లో భారత సైన్యం వాటిని ఖండించింది. అయితే తాజా లీపా వ్యాలీ ఘటనతో సరిహద్దుల్లో మళ్లీ ఉద్రిక్తత పెరిగింది.

# రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు!



**చెన్నై, అక్టోబరు 28:** ప్రముఖ తమిళ నటుల ఇళ్లకు బాంబు బెదిరింపులు వస్తున్నాయి. తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్, వర్ధమాన నటుడు ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈమేరకు తైనాంపేట్ పోలీసులకు ఈమెయిళ్లు అందడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఏకంగా రాష్ట్ర డిజిపి కార్యాలయానికే ఈ మెయిళ్లు రావడం విశేషం. ఈ నటుల ఇద్దరి ఇళ్లు కూడా తైనాంపేట్‌పోలీసు పరిధిలో ఉండటంతో వెంటనే కేసులునమోదుచేసి గాలింపు ప్రారంభించారు. అయితే ఇళ్లకువెళ్లిన తర్వాత తమకు బాంబు స్క్వాడ్ అవసరం ఏమీ లేదని చెప్పారని తేలింది. రెండో హెచ్చరిక సాయంత్రం 6.30 గంటలకు వచ్చింది. రజనీకాంత్ టీమ్ మరోసారి సెక్యూరిటీ తనిఖీలను వ్యతిరేకించింది. అలాగే మరోనటుడు ధనుష్ఇంటిని పేల్చేస్తామని కూడా ఇదే తరహా మెయిల్ డిజిపికి వచ్చింది. ఆయన కూడా ఇలాంటి సెక్యూరిటీ తనిఖీలు వద్దని నిరాకరించినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవలికాలంలోప్రముఖ వ్యక్తులు అనేకమందికి ఈ తరహా మెయిళ్లు వస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సైబర్‌క్రైమ్ పోలీసులు ఈ వచ్చిన ఈమెయిళ్లను పరిశీలిస్తున్నారు. ఎక్కడినుంచి వచ్చాయన్న వివరాలన ఐపి అడ్రసులను ట్రాకింగ్‌చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం

**• 200 యూనిట్ల ఉచిత విద్యుత్ • మహిళలకు ప్రతినెలా రూ.2,500 • ప్రభుత్వం వచ్చిన 20రోజుల్లోనే అమలు • 25 హామీలతో మహాకూటమి మేనిఫెస్టో విడుదల**




**పాట్నా, అక్టోబరు 28:** బీహార్‌లోని ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ కూటమి రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం మంగళవారం తన ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేసింది. ప్రభుత్వ ఉద్యోగాలు, మహిళలకు ఆర్థిక సహాయం హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన 20 రోజుల్లోపు ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు నెలనెలా రూ.2,500 ఆర్థిక సహాయం ఇస్తామని పేర్కొంది. అలాగే పాత పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామని కూడా మేనిఫెస్టోలో మహాకూటమి హామీ ఇచ్చింది. జీవికా దీదీస్‌కు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని కూడా మేనిఫెస్టోలో పేర్కొంది. కాంట్రాక్టు, ఔట్ సోర్స్ కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులు మారుస్తామని హామీనిచ్చింది. దాదాపు 25 హామీలతో "బీహార్ కా తేజస్వి ప్రాణ్ పత్ర" పేరిట మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహాఘట్ బంధన్ సిఎం అభ్యర్థి, ఆర్‌జెడి అగ్రనేత తేజస్వి యాదవ్, డిప్యూటీ సిఎం అభ్యర్థి, వికాశీల్ ఇసాన్ పార్టీ (విఐపి) చీఫ్ ముకేష్ సాహని, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పవన్ ఖేరా, సిపిఐ(ఎంఎల్) అగ్రనేత దీపాంకర్ భట్టాచార్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ మాట్లాడుతూ, తమ మేనిఫెస్టోలో ఆచరణాత్మక హామీలనే తాము పెట్టామని, ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి భారం కాదని పేర్కొన్నారు. అధికార ఎన్‌డిఏ కూటమిపై తేజస్వి విమర్శలు గుప్పించారు. సిఎం నితీశ్‌కుమార్ ఎన్‌డిఏ కూటమిలో బందీ అయిపోయారని, అందుకే సిఎం అభ్యర్థి ఎవరనేది ఇంకా తేల్చడం లేదని ఆర్‌జెడి నేత దుయ్యబట్టారు.

**చిక్కుల్లో ప్రశాంత్ కిశోర్ - బీహార్, బెంగాల్‌లో ఓటరుగా నమోదు - ఇసి నోటీసులు**

ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్ చిక్కుల్లో పడ్డారు. బీహార్‌తోపాటు పశ్చిమబెంగాల్ రెండు రాష్ట్రాల ఓటర్ల జాబితాలో ప్రశాంత్ కిశోర్ పేరు నమోదైంది. బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహిస్తున్న భబానీపూర్‌లో 121, కాళీఘాట్ రోడ్ చిరునామాతో ఓటరు జాబితాలో ప్రశాంత్ కుమార్ పేరుంది. 2021 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కిశోర్ టిఎంసికి రాజకీయ సలహాదారుగా పనిచేసిన విషయం తెలిసిందే. బీహార్‌లో కర్గాహార్ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ప్రశాంత్ కిశోర్‌కు ఓటుంది. పికెకు ఇసి నోటీసులు బీహార్‌తో పాటు పశ్చిమబెంగాల్ ఓటర్ల జాబితాలోనూ ఆయన పేరు కనిపించడంతో ఎన్నికల కమిషన్ ఈ చర్యలకు దిగింది. బీహార్‌లో రోహటాస్ జిల్లా ససరాంలోని కర్గాహార్ అసెంబ్లీ నియోజవవర్గం రిటర్నింగ్ అధికారి ఈ నోటీసులు పంపారు. కర్గాహార్‌లోని పోలింగ్ బూత్ నెంబర్ 621లో ఎపిక్ (ఓటర్ ఐడి) నంబర్ 1013123718 కింద ఓటరుగా ఆయన పేరు నమోదైందని, ఇదే సమయంలో పశ్చిమబెంగాల్‌లోని భాబనిపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని సెయింట్ హెలెన్ స్కూలు పోలింగ్ బూత్‌లో కూడా ఆయన పేరు నమోదై ఉందని ఆ నోటీసులో రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.

# రాజస్థాన్‌లో ప్రైవేట్ ట్రావెల్ బస్సు దగ్ధం

## ఘటనలో ముగ్గురు మృతి, పలువురికి గాయాలు



**జైపూర్, అక్టోబర్ 28:** కర్నూలులో ఘోర బస్సు ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 19 మంది సజీవదహనమయ్యారు. ఈ ఘటన మరువకముందే దేశంలో మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైంది. రాజస్థాన్‌లో ప్రైవేట్ ట్రావెల్ బస్సు దగ్ధమైంది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. జైపూర్, ఢిల్లీ, జాతీయ రహదారిపై మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ఉత్తరప్రదేశ్ నుంచి తోడిలోని ఇటుక బట్టీకి కార్మికులను తీసుకెళుతోంది. జైపూర్ గ్రామీణ జిల్లా షాపురా సబ్ డివిజన్‌లోని మనోహర్‌పూర్ పోలీస్‌స్టేషన్ ప్రాంతం వద్దకు రాగానే ప్రమాదానికి గురైంది. బస్సు రన్నింగ్‌లో ఉండగా హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలాయి. వెంటనే భారీ శబ్దం వచ్చి మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందారు. సుమారు 12 మంది గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో బస్సు మొత్తం దగ్ధమైంది. సమాచారం అందున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.







# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో బస్సుదగ్ధం!

**న్యూఢిల్లీ,అక్టోబరు 28:** ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. టెర్మినల్ 3 వద్ద ఎయిరిండియా విమానానికి కొన్ని మీటర్ల దూరంలో ఆగి ఉన్న ఓ బస్సులో అగ్నిప్రమాదం సంభవించింది. బస్సు పూర్తిగా మంటల్లో చిక్కుకుని దగ్ధమైంది. అయితే, ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. టెర్మినల్ 3 వద్ద బే 32 సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ బస్సు పలు విమానయాన సంస్థలకు గ్రౌండ్ సర్వీసులు అందించే సాట్స్ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే థర్డ్‌పార్టీ సంస్థకు చెందినది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో ప్రయాణికులు ఎవరూ లేరు. సమాచారం అందుకున్న వెంటనే విమానాశ్రయ అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి, నిమిషాల వ్యవధిలోనే మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయ యాజమాన్యం స్పందించింది. ఇదొక సాధారణ ఘటనేనని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఎక్స్ వేదికగా తెలిపింది. "ప్రయాణికులు, సిబ్బంది భద్రతకే మా ప్రథమ ప్రాధాన్యత. విమాన సర్వీసులన్నీ యథాతథంగా కొనసాగుతున్నాయి" అని స్పష్టం చేసింది. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు గానీ, లగేజీ గానీ లేదని పోలీసులు తెలిపారు. అయితే, బస్సులో డ్రైవర్ మాత్రమే ఉన్నాడని, అతనికి ఎలాంటి గాయాలు కాలేదని పేర్కొన్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై సాట్స్ సంస్థ దర్యాప్తు ప్రారంభించిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రమాద కారణాలను తెలుసుకునేందుకు బస్సును క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

# సంక్షిప్తంగా..

## తుర్కియేలో తీవ్రస్థాయి భూకంపం



**అంకారా, అక్టోబరు 28:** తుర్కియేలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. నేటి వేకువజామున దేశంలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.1గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ భూప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. గాఢ నిద్రలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా భూమి కంపించడంతో ఉలిక్కిపడి లేచారు. ఏం జరుగుతోందో తెలియని ఆందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప కేంద్రం, ప్రభావితమైన ప్రాంతాల పూర్తి వివరాలను అధికారులు ఇంకా వెల్లడించలేదు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం అందనప్పటికీ, కొన్ని భవనాలకు స్వల్ప నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. భూకంపం సంభవించిన వెంటనే అప్రమత్తమైన అధికార యంత్రాంగం సహాయక చర్యలను ప్రారంభించింది.

## ఆర్‌ఎస్‌ఎస్‌పై కర్ణాటక సర్కార్‌కు హైకోర్టు షాక్

**బెంగళూరు, అక్టోబరు 28:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాల వ్యవహారంలో కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో ఆరెస్సెస్ తదితర సంస్థల కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ సిద్ధరామయ్య ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు మంగళవారం మధ్యంతర స్టే విధించింది. తదుపరి విచారణను హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ నవంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. ఆరెస్సెస్ ఏర్పడి వందేళ్లయిన నేపథ్యంలో భారీస్థాయిలో కవాతులు నిర్వహించేందుకు రాష్ట్ర బీజేపీ నాయకులు సిద్ధమయ్యారు. ఈ తరుణంలో సిద్ధరామయ్య ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రైవేటు సంస్థలు, సంఘాలు తమ కార్యకలాపాల కోసం ప్రభుత్వ మైదానాలు, రహదారులు, బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థల ఆవరణలను వినియోగించుకోవాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి చేసింది.

# ట్రంప్‌ను 'శాంతి'కి నామినేట్ చేస్తా

**- జపాన్ ప్రధాన మంత్రి సనాయి తకైచి - టోక్యోలో ట్రంప్‌తో చర్చలు**



**టోక్యో, అక్టోబరు 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరును ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి పురస్కారానికి నామినేట్ చేస్తానని జపాన్ ప్రధానమంత్రి సనాయి తకైచి పేర్కొన్నారు. ఇదే విషయాన్ని వైట్‌హౌస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. మంగళవారం ఉదయం టోక్యోలోని అకసకా ప్యాలెస్‌లో ప్రధానమంత్రి తకైచితో ట్రంప్ భేటీ అయ్యారు. ఇరు దేశాల ఆర్థిక, భద్రతా, ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ఈ భేటీ సందర్భంగా, నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ నామినేషన్‌కు తాము మద్దతిస్తామని తకైచీ స్పష్టం చేసినట్లు వైట్‌హౌస్ పేర్కొంది. అయితే, దీనిపై జపాన్ ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ సమావేశంలో అంతర్జాతీయ శాంతి స్థాపన కోసం ట్రంప్ చేస్తున్న కృషిని తకైచీ కొనియాడారు. ముఖ్యంగా థాయ్‌లాండ్– కంబోడియా మధ్య శాంతి ఒప్పందం, గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారని ఆమె ప్రశంసించారు. "అధ్యక్షా, మీరు థాయ్‌లాండ్, కంబోడియా మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని సాధించడంలో విజయం సాధించారు.

అలాగే, మధ్యప్రాచ్యంలో మీరు ఇటీవల కుదిర్చిన ఒప్పందం అపూర్వమైనది, చారిత్రాత్మకమైనది" అని తకైచీ అన్నారు. ఆసియాలో అమెరికాకు జపాన్ అత్యంత విశ్వసనీయ మిత్రదేశంగా ఉంది. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ మూలకాలపై ఒప్పందాలు జరిగాయి. ఆసియా పర్యటనలో భాగంగా ట్రంప్ తొలుత మలేషియాలో పర్యటించి ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు.

# రీల్స్ చేయబోయి నదిలోపడిన బిజెపి ఎమ్మెల్యే



**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** దేశరాజధాని ఢిల్లీలో అధికార బీజేపీకి చెందిన ఓ ఎమ్మెల్యేకి ప్రమాదకర అనుభవం ఎదురైంది. యమునా నది శుభ్రతపై రీల్స్ చేస్తూ కాలుజారి నదిలో పడిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఛట్ పూజ వేడుకల నేపథ్యంలో యమునా నది శుభ్రతపై అధికార బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. తాము అధికారం చేపట్టిన తర్వాత యమునా శుభ్రమైందంటూ బీజేపీ ప్రచారం చేస్తోంది. అయితే, బీజేపీ ప్రచారాన్ని ఆప్ తిప్పికొడుతోంది. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఈ క్రమంలో యమునా నది శుభ్రతపై అవగాహన కల్పించేందుకు పత్పర్‌గంజ్ బీజేపీ ఎమ్మెల్యే రవీందర్ సింగ్ నేగి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగానే నది ఒడ్డున రీల్ చిత్రీకరిస్తుండగా.. అదుపుతప్పి నదిలోకి పడిపోయారు. 19 సెకన్ల నిడివి ఉన్న ఆ వీడియోలో, ఎమ్మెల్యే నేగి రెండు బాటిళ్లను చేతిలో పట్టుకుని యమునా నది ఒడ్డున మోకాళ్లపై కూర్చుని ఉంటారు. అక్కడి నుంచి లేవడానికి ప్రయత్నించగా అదుపుతప్పి ఒక్కసారిగా నీటిలో పడిపోయారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. దీనిపై ఆప్ నేత సంజీవ్ ఝా తీవ్రంగా స్పందిస్తూవ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీజేపీ నాయకులకు తప్పుడు వాగ్దానాలు చేయడం ఓ వృత్తిగా మారిందంటూ వ్యాఖ్యానించారు. బహుశా అబద్ధాలు, ప్రచార రాజకీయాలతో విసిగిపోయిన యమునా స్వయంగా వారిని పిలిపించుకున్నట్టుంది అన్నారు.

## దుబాయ్‌లో ఎన్ఆర్ఐల కోసం పాస్‌పోర్టు సేవా ప్రోగ్రామ్

**దుబాయ్, అక్టోబరు 28:** ఎన్ఆర్ఐల కోసం దుబాయ్‌లోని భారత కాన్సులేట్ జనరల్.. పాస్‌పోర్టు సేవా ప్రోగ్రామ్ 2.0ను ఆవిష్కరించింది. ఆధునికీకరించిన ఈ ప్రోగ్రామ్ మంగళవారం నుంచి అమలులోకి వచ్చింది. పాస్‌పోర్టు సేవలను రిజిస్టర్ చేసుకోవడానికి, దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తుదారులు కొత్తగా లాంచ్ అయిన ఆన్‌లైన్ పోర్టల్‌ను వినియోగించాల్సి ఉంటుంది. అప్లికేషన్ ప్రాసెస్, సర్వీస్ సెంటర్లలో ఎదురుచూపులు తగ్గించేందుకు ఈ సేవను అందుబాటులోకి తీసుకువచ్చారు. పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ 2.0 కింద ఇ-పాస్‌పోర్టులను తీసుకువచ్చారు. ఈ సాంకేతికతతో ఇమిగ్రేషన్ క్లియరెన్స్‌లు వేగవంతం కానున్నాయి. భారత్ అందించే సేవలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మారనున్నాయి. వీసా అవసరాలకు తగ్గట్టుగా ఫొటో, సంతకం, ఇతర పత్రాలను నేరుగా ఆ పోర్టల్‌లోకి అప్‌లోడ్ చేసుకోవచ్చు. దాంతో బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ సెంటర్లలో ప్రాసెసింగ్ టైమ్ తగ్గే అవకాశం ఉంటుంది.

## కెనడాలో సిక్కునేత దారుణ హత్య

**టొరంటో, అక్టోబరు 28:** కెనడాలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కానమ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు దర్శన్ సింగ్ సాహ్సి (68) కాల్పుల్లో మరణించారు. బ్రిటిష్ కొలంబియాలోని అబాట్స్‌ఫోర్డ్‌లో ఆయన నివాసం వెలుపల ఈ ఘటన జరిగింది. కారులో కూర్చుంటున్న సమయంలో ఓ దుండగుడు ఆయనపై కాల్పులు జరిపి పారిపోయినట్లు తెలుస్తోంది. అబాట్స్‌ఫోర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ వివరాల ప్రకారం, సోమవారం ఉదయం 9:22 గంటలకు రిడ్జ్‌వ్యూ డ్రైవ్‌లో కాల్పులు జరిగినట్లు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునేసరికి, కారులో ఉన్న సాహ్సి తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. ప్రథమ చికిత్స సిబ్బంది వెంటనే వైద్య సహాయం అందించినప్పటికీ ఫలితం లేకపోయింది.

## ఢిల్లీ బయట రిజిస్ట్రేషన్ వాహనాలకు ఇకపై నో ఎంట్రీ!

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** దేశ రాజధాని ఢిల్లీ లోకి నగరం బయట రిజిస్టర్ అయిన కమర్షియల్ వాహనాల ప్రవేశంపై నిషేధం విధించారు. నవంబర్ 1 నుంచి ఈ నిషేధం అమల్లోకి వస్తుందని అధికారులు తెలిపారు. 'ది కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అయితే బీఎస్6 నార్మ్స్ కు లోబడి ఉన్న వాహనాలను మాత్రం ఈ నిషేధం నుంచి మినహాయించారు. బీఎస్6 నార్మ్స్‌కు లోబడి వాహనాలు కాలుష్య కారకాలను తక్కువగా విడుదల చేస్తాయని, కాలుష్య నియంత్రణలో ఇవి తోడ్పడుతాయని అధికారులు చెప్పారు. ప్రమాణాలకు లోబడి బీఎస్6 వాహనాలకు 2026 అక్టోబర్ 31 వరకు మాత్రమే ఢిల్లీలోకి అనుమతి ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. బీఎస్6 కమర్షియల్ వాహనాలతోపాటు సీఎన్‌జీ, ఎల్ఎన్‌జీ, ఎలక్ట్రిక్ వాహనాలకు కూడా తాజా నిషేధం నుంచి మినహాయింపు ఇచ్చారు.

# అమెరికా, రష్యా మధ్య ప్లుటోనియం ఒప్పందం రద్దుచేసిన పుతిన్

**మాస్కో, అక్టోబర్ 28:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టాడని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉ న్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో గతంలో రష్యా కుదుర్చుకున్న ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ రద్దు చేసుకున్నారు. దీనికి సంబంధించిన చట్టంపై తాజాగా పుతిన్ సంతకం చేశారు. ఈ పరిణామం మళ్లీ అణు ఉద్రిక్తతలకు దారి తీస్తుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఒబామా హయాం లోనే2000 సంవత్సరంలో అమెరికా, రష్యాల మధ్య ప్లుటోనియం నిర్వహణపై ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2010లో ఈ ఒప్పందాన్ని సవరించారు. దీని ప్రకారం రష్యా తమ వద్ద నిల్వ ఉన్న 34 మెట్రిక్ టన్నుల ప్లుటోనియంను అణ్వాయుధాల తయారీకి వాడకూడదు. ఈ నిల్వలను పౌర అణు విద్యుత్ తయారీ కోసం వినియోగించుకోవాలని ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. దీంతో దాదాపు 17 వేల అణ్వాయుధాల తయారీని అడ్డుకున్నట్లు అప్పట్లో అమెరికా అధికారులు పేర్కొన్నారు. అయితే, ఒబామా హయాంలో 2016 సంవత్సరం అమెరికా, రష్యాల మధ్య సంబంధాలు దెబ్బ తిన్నాయి. దీంతో ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ నిలిపివేశారు. తాజాగా ఈ అగ్రిమెంట్‌ను పూర్తిగా రద్దు చేసుకుంటూ చట్టంపై సంతకం చేశారు.

29-10pg6exHMNWJQE.qxd:29-10pg6exHMNWJQE.qxd 1/1/02 9:33 AM Page 1





## తుపాను నష్టాన్ని తగ్గించాలి

నూజివీడు, అక్టోబరు 28 ప్రభాతవార్త: తుపాను సహాయక కార్యక్రమాలలో ప్రభుత్వ ప్రతిష్ట ఇనుమడింపచేసేలా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారధి అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం సాయంత్రం తుపాన్ పరిస్థితి, సహాయక చర్యలపై అధికారులతో మంత్రి పార్థసారధి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ... జిల్లాలో భారీ వర్షాల కారణంగా ముంపు ప్రమాదం ఉన్న ప్రతీ ప్రాంతంలోని ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని, వారికి నాణ్యమైన భోజనం, వసతి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. తుపాన్ కారణంగా జరిగిన పంట నష్టం అంచనాలను రూపొందించాలన్నారు. కూలిన చెట్లను వెంటనే తొలగిం చేందుకు చర్యలు తీసుకోవాలని, తెగిన విద్యుత్ వైర్ల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కూలిన విద్యుత్ స్తంభాల స్థానే కొత్త స్తంభాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. సమావేశంలో సబ్ కలెక్టర్ బొల్లపల్లి వినూత్న, డిఎస్పీ కె.వి.వి. ఎన్.వి. ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులను కాపాడుకుందాం

### రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

సచివాలయం, అక్టోబరు 28 ప్రభాతవార్త: మొంథా తుపాన్ నుంచి బిసి హాస్టళ్ళ, ఎంజెపి స్కూళ్ళో చదువుకునే విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుందామని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎంజెపి స్కూల్ కార్యదర్శి మాధవీలతతో మంత్రి సవిత మంగళవారం సమావేశమయ్యారు. బిసి హాస్టళ్ల విద్యార్థుల రక్షణకు తీసుకున్న చర్యల గురించి జిల్లాల వారీగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థులకు కాచి చల్లారి్చన నీరు, తాజా ఆహారం మాత్రమే అందివ్వాలన్నారు. విద్యుత్ కోతలుండే అవకాశముందని, ఇన్వర్టర్లను పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. టార్చిలైట్లు, క్యాండిల్స్, అగ్గి పెట్టెలను పెద్దమొత్తంలో ముందు జాగ్రత్తగా సమకూర్చుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై నివేదిక ఇవ్వాలని బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణను, ఎంజేపిస్కూల్ కార్యదర్శి మాధవీలతను మంత్రి సవిత ఆదేశించారు. హాస్టళ్ళ విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని స్పష్టం చేశారు.



సున్నపు కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## మొంథా తుపానుతో స్తంభించిన జనజీవనం

శ్రీకాళహస్తి, అక్టోబరు 28 ప్రభాతవార్త: తుపాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించింది. మంగళవారం ఉదయం నుంచి ఒకటే ధారగా వర్షం కురుస్తుంది. దాంతో పట్టణంలో ఎప్పుడూ రద్దీ ఉండే వ్యాపార కూడళ్లు మూతపడ్డాయి. కాలువలు పొంగి రాకపోకలకు అంతరాయం కల్గింది. తుపాను ప్రభావం తొట్టంబేడు, ఏర్పేడు మండలాల్లో అధికంగా కనబడింది. సదాశివ కోన ప్రాజెక్టు నిండింది. అలాగే స్వర్ణముఖి నుంచి సుమారు 7వేల క్యూసెక్కుల నీరు సాగుతుండగా కాళంగి రిజర్వాయర్‌కు సంబంధించి గేట్లు, మల్లిమడుగు డ్యాంకు సంబంధించి గేట్లు తెరవటంతో పలు రాకపోకలకు అంతరాయంగా మారింది. ఏర్పేడు మండలంలోని పలు గిరిజన కాలనీల్లోని ఇళ్ళు నేలకొరిగాయి. పలు రోడ్లు ధ్వంసమయ్యాయి. రాకపోకలకు వీలు కాని విధంగా మారాయి. అక్టోబర్ నెల చివరి వారంలో ఈ ప్రాంతాల్లో 580 మి.మీల వర్షం నమోదైంది. దాంతో చెరువులు నిండాయి. అయితే తుపానుతో తల్లడిల్లుతున్న ప్రజలను పలకరిస్తూ దెబ్బతిన్న చెరువులు రోడ్లును వర్షంలోనే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పర్యటించి పరిశీలించారు. అధికారులకు సూచనలు ఇచ్చారు. ఏర్పేడు మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించారు. ముళ్ళపూడి, దొమ్మరపాళెం ప్రాంతాల్లో నిరుపేదలను శాసనసభ్యుడు పలకరించారు. సాయంత్రం వర్షంలోనే సున్నపు కాలువ స్థితిని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పరిశీలించారు. పలు చెరువులను పరిశీలించారు. ఎమ్మెల్యేతో పాటు రంగినేని చెంచయ్యనాయుడు, అంక్షితల కృష్ణయాదవ్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి అధికారులున్నారు.

# పరిపాలనా సౌలభ్యం కోసమే జిల్లాల పునర్ వ్యవస్థీకరణ



- ప్రజల ఆకాంక్షల మేరకు విభజన
- మంత్రివర్గ ఉపసంఘంతో సీఎం
- గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతోనే సమస్య: చంద్రబాబు


అమరావతి, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో చేపట్టిన జిల్లాల పునర్ వ్యవస్థీకరణతో ప్రజల ఆకాంక్షలు నెరవేరి, పరిపాలనా సౌలభ్యం కలగాలని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కొత్త జిల్లాల ఏర్పాటుతో తలెత్తిన సమస్యలు పరిష్కారం కావాలని, అదే సమయంలో కొత్త ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై ఈ ఏడాది జులై 22న ఏడుగురు సభ్యులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనిపై సచివాలంయలో నిర్వహించిన సమీక్షకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు... ఉప సంఘంలోని మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రాథమిక నివేదిక సిద్ధం చేశామని మంత్రులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జరిగిన కొత్త జిల్లాల ఏర్పాటును సరిదిద్దేలా జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణకు సంబంధించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపైనా, కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపైనా సీఎం చర్చించారు.

**గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతోనే సమస్య**

కొత్త జిల్లాల ఏర్పాటుపై గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం ప్రాంతీయ విభేదాలకు కారణమైందని, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మరోవైపు భవిష్యత్‌లో చేపట్టే నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని జిల్లాల పునర్ వ్యవస్థీకరణ జరగాలని నిర్దేశించారు. రెవెన్యూ డివిజన్ల పునర్వ్యవస్థీకరణను ప్రత్యేకంగా చేపట్టాలన్నారు. పోలవరం పూర్తయిన తర్వాత ముంపు మండలాల ప్రజలు ఏ రెవెన్యూ వార్డు, ఏ నియోజకవర్గంలో ఉంటారనేదానిపైనా అధ్యయనం చేసి... దానికి అనుగుణంగా పునర్ వ్యవస్థీకరణ జరపాలన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు ఆ ప్రాంత చిరకాల వాంఛ అని సీఎం ప్రస్తావించారు. తమ పరిశీలనకు వచ్చిన అంశాలను, ఆయా వర్గాల అభిప్రాయాలను మంత్రులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంగళవారం జరిగిన తొలి సమావేశంలో పలు అంశాలు చర్చించిన సీఎం... ప్రతిపాదనలపై తదుపరి చర్చలకు వారంలో మరోసారి సమావేశం అవుదామని తెలిపారు.

# అంతర్గత జలమార్గాల అభివృద్ధికి చర్యలు

- పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి




అమరావతి, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియాతో ఎపి ఇన్ వాటర్ వేస్ అథారిటీ కుదుర్చుకున్న ఒప్పందం వల్ల రాష్ట్రంలో అంతర్గత జల మార్గాల అభివృద్ధికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ముంబయిలో జరుగుతున్న ఇండియా మారిటైమ్ వీక్-2025లో భాగంగా మంగళవారం ఈ ఒప్పందం జరిగినట్లు మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో అంతర్గత జలమార్గాల అభివృద్ధితో సరుకు రవాణా వ్యయం భారీగా తగ్గనుందని తెలిపారు. ఈ ఒప్పందం వల్ల ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రూ.150 కోట్లకుపైగా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు సముఖత వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం వెస్సెల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ (విటిఎంఎస్), నావిగేషనల్ ఎయిడ్‌లను అందించాల్సి ఉండగా, రివర్ క్రూయిజ్ టూరిజం విటిఎంఎస్‌కు ఆన్‌షోర్ సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం భూమిని కేటాయించాల్సి ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్రంలో అంతర్గత జలమార్గాలను బలోపేతం చేయడమే లక్ష ్యంగా, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా దాదాపు రూ.150 కోట్లకు పైగా ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు ఈ ఎంవోయూ ద్వారా అంగీకారం...

ఈ ఎంవోయూ ద్వారా కేంద్ర ప్రభుత్వం వెస్సెల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (విటిఎంఎస్), నావిగేషనల్ ఎయిడ్‌లను అందించాల్సి ఉండగా.. రివర్ క్రూయిజ్ టూరిజం, విటిఎంఎస్ ఆన్ షోర్ సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన భూమిని అందించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో జాతీయ జలమార్గాలలో డ్రెడ్జింగ్‌కు కేంద్రం సొంత నిధుల ద్వారా లేదా ఆసక్తిగల ఆపరేటర్‌తో పిపిపి ఏర్పాటు చేయడంతో అవసరమైన ఫెయిర్‌వేను అందించాల్సి ఉండగా.. డ్రెడ్జింగ్ మెటీరియల్‌ను డంపింగ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన భూమిని చూపించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని జాతీయ జలమార్గాలలో రివర్ క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి కేంద్రం తగిన సహకారం అందించాల్సి ఉండగా.. ప్రతిపాదిత రివర్ క్రూయిజ్ టెర్మినల్స్, స్టేషన్లకు చివరి మైలు కనెక్టివిటీని రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సి ఉందన్నారు. నిబంధనల మేరకు అంతర్గత జల మార్గాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఓడలు ట్రాఫిక్‌ను నియంత్రించాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, విశాఖ పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే, ఎపి ఎయిర్ పోర్టు అథారిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి ప్రవీణాదిత్య, మారిటైమ్ బోర్డు సిఇఒ అభిషేక్ కుమార్, ఎపి ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జడ్. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### నవంబరు 10 నుంచి

# జనగణన

### - రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: 2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా నవంబరు 10 నుండి 30వ తేదీ వరకూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ఎంపిక చేయబడిన ప్రాంతాల్లో హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ ప్రక్రియను చేపట్టనున్నట్టు కేంద్ర రిజిస్ట్రార్ జనరల్ మరియు సెన్సస్ కమీషనర్ నోటిఫికేషన్ జారీ చేయగా అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం జిఓఎంస్ సంఖ్య 114 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. సెన్సస్ 2027 భారత జనాభా గణన కోసం ప్రీటెస్ట్ (మొదటి దశ ఇళ్ల జాబితా మరియు గృహ గణన) నిర్వహణకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. జనాభా లెక్కల చట్టం, 1948 (1948లో 37) లోని సెక్షన్ 17తి ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, 1990 జనాభా లెక్కల నియమాల్లోని నిబంధన 6దీ తో చదవబడిన కేంద్ర ప్రభుత్వం, 2027 భారత జనాభా లెక్కల మొదటి దశ ముందస్తు పరీక్ష నిర్వహణ కోసం ఆ చట్టంలోని నిబంధనలను దీని ద్వారా పొడిగించింది. ఎంపిక చేయబడిన నమూనా ప్రాంతాలలో గృహ జాబితా మరియు గృహ గణన అయిన భారత జనాభా లెక్కల మొదటి దశ ముందస్తు పరీక్ష నవంబర్ 10 నుండి30 వరకు అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో నిర్వహించబడుతుంది. ఈ నోటిఫికేషన్‌కు అనుగుణంగా నవంబర్ 1 నుండి 7 వరకు స్వీయ గణన కోసం కూడా ఒక ఎంపిక ఉంటుంది.

## ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్ల కల్పనపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి


- కర్ణాటకలో అమలు తీరును అధ్యయనం చేసి నివేదిక అందజేయాలని హైకోర్టు ఆదేశం




విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: ఉద్యోగాల్లో ట్రాన్స్ జెండర్లకు రిజర్వేషన్ల కల్పనపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రానికి ఆదేశించింది. ట్రాన్స్‌జెండర్లకు కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఒక శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నందున రాష్ట్రంలోనూ అదే తరహా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని చెప్పింది. కర్ణాటకలో అమలు తీరును అధ్యయనం చేసి, రిజర్వేషన్ కల్పనపై నివేదిక అందజేయాలంది. విచారణను 4 వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ ఎ హరిహరనాథ శర్మతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. 2018 నవంబర్లో జారీ చేసిన ఎస్ఐ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌లో ట్రాన్స్ జెండర్లకు రిజర్వేషన్ కల్పన అంశం లేదంటూ ట్రాన్స్ జెండర్ గంగా భవానీ ఆ తర్వాత ఏడాది హైకోర్టును ఆశ్రయించారు. ఎస్ఐ పోస్టుకు ఇచ్చిన దరఖాస్తు కాలమ్‌లో స్త్రీ, పురుష ఐచ్ఛికాలు మాత్రమే ఉన్నాయని, ట్రాన్స్‌జెండర్ కాలమ్ లేదని, దీంతో తాను స్త్రీగా ఐచ్ఛికం ఇవ్వాల్సి వచ్చిందని భవానీ పిటిషన్‌లో వివరించారు. రాత పరీక్షలో 35 శాతం మార్కులు వచ్చినప్పటికీ అధికారులు తదుపరి ప్రక్రియకు తనను అనర్హురాలిగా ప్రకటించారన్నారు. దీనిపై పిటిషన్‌ను సింగిల్ జడ్జి కొట్టేయడంతో అప్పీల్ దాఖలు చేయాల్సి వచ్చిందని వివరించారు. గంగా భవానీకి ఉద్యోగం కల్పించే విషయంలో నిర్ణయం తీసుకోవాలని హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజీతిని గతేడాది బెంచ్ ఆదేశించింది. ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ సాంబశివ ప్రతాప్ వాదిస్తూ, పిటిషనర్‌కు 28 శాతమే మాత్రమే మార్కులు వచ్చాయన్నారు. అర్హతకు 35 శాతం మార్కులు రావాలన్నారు. కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్ జెండర్లకు ఒక శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని చెప్పారు.

# ఢిల్లీలో కృత్రిమ వర్షం

### క్లౌడ్ సీడింగ్ ప్రక్రియ పూర్తి చేసిన ప్రభుత్వం



న్యూఢిల్లీ, అక్టోబరు 28: దేశ రాజధాని ఢిల్లీని తీవ్ర వాయుకాలుష్యం వేధిస్తోంది. దీపావళి అనంతరం పరిస్థితులు మరింత దిగజారాయి. మంగళవారం ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 306గా నమోదు అయినట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది. ఇది తీవ్రమైన కాలుష్య కేటగిరిలోకి వస్తుంది. ఈ నేపథ్యంలో కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు స్థానికంగా కృత్రిమ వర్షం కురిపించేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను పూర్తి చేసింది. ఐఐటి కాన్పూర్ నుంచి బయల్దేరిన ఎయిర్ క్రాఫ్ట్ సిల్వర్ అయోడైడ్, పొటాసియం అయోడైడ్ లాంటి రసాయన ఉత్ప్రేరకాలను వివిధ ప్రాంతాల్లోని మేఘాలపై చల్లి క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను పూర్తి చేసింది. దీంతో మరికొన్ని గంటల్లో వర్షం పడే అవకాశం ఉంది. నగరంలో అయిదు క్లౌడ్ సీడింగ్ ట్రయల్స్ నిర్వహించడానికి ఢిల్లీ ప్రభుత్వం సెప్టెంబర్ 25న ఐఐటి కాన్పూర్‌తో ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం అక్టోబర్ 1 నవంబర్ 30 మధ్య ఎప్పుడైనా ట్రయల్స్ నిర్వహించడానికి పౌర విమానయాన శాఖ డైరెక్టరేట్ జనరల్ అనుమతిచ్చింది. ఈ ప్రక్రియను నిర్వహించడానికి కావాల్సిన రూ.3.21 కోట్ల బడ్జెట్‌ను ఢిల్లీ మంత్రివర్గం మేలో ఆమోదించింది. అయితే ప్రతికూల వాతావరణం, రుతుపవన పరిస్థితుల కారణంగా ఈ ప్రక్రియ పలుమార్లు వాయిదా పడింది. తొలుత శాస్త్రవేత్తలు కృత్రిమ వర్షానికి అనువైన మేఘాలను గుర్తిస్తారు. వాటిలో సరిపడా తేమ ఉంటుంది. కానీ, వర్షించేందుకు అనువైన పరిస్థితులు ఉండవు. అలాంటి సందర్భంలో సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్ లాంటి రసాయన ఉత్ప్రేరకాలను మేఘాలపై చల్లి క్లౌడ్ సీడింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు. ఇవి మేఘాల్లోని తేమను కరిగించి, వర్షపు బిందువుల రూపంలో కింద పడేందుకు సహకరిస్తాయి. కొన్నిసార్లు పొడి మంచును కూడా వినియోగిస్తారు. దీనివల్ల మేఘాలు చల్లబడి వర్షం కురిసేందుకు వీలుంటుంది.

# ప్రయాణికుల భద్రతపై దృష్టి కేంద్రీకరించాలి

### మొంథా తుపాన్ సంసిద్ధతపై దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ సమీక్ష

హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 28 ప్రభాతవార్త: ప్రయాణికులకు ఉత్తమ భద్రతను కల్పించే ప్రయత్నాలపై దృష్టి పెట్టాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధికారులకు సూచించారు. మొంథా తుపాను పరిస్థితిని ఎదుర్కోవడానికి సంసిద్ధత దిశగా రైలు కార్యకలాపాల భద్రత, కార్యాచరణ ప్రణాళికపై మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం నుండి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాష్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతో పాటు మొత్తం 6 డివిజన్‌లైన సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రాబోయే మోంతా తుఫాన్ దృష్ట్యా అన్ని విభాగాల ప్రధానాధిపతులతోపాటు పాటు ముఖ్యంగా విజయవాడ, గుంటూరు డివిజన్లతో కూడా వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ తుఫానును ఎదుర్కోవడానికి రైల్వేలు తీసుకుంటున్న వివిధ చర్యలను సమీక్షించారు. వివిధ డిపోలలో రుతుపవనాల సంసిద్ధత కోసం చేసిన నిల్వల స్థితిని ఆయన సమీక్షిం చారు. వివిధ ప్రదేశాలలో తగినంత నిల్వలను మోహరించాలని అధికారులను ఆదేశించారు. తుఫాను మార్గాన్ని నిశితంగా పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్) బృందాలతో సన్నిహితంగా వ్యవహరించి, ట్రాక్ మరియు



రైలు కార్యకలాపాల భద్రతను నిర్ధారించడానికి ఈ విభాగంలో రైల్వే ప్రభావిత ట్యాంకుల స్థానాన్ని పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రభావితమయ్యే విభాగాలలో ట్రాక్‌లపై పెట్రోలింగ్ ఉండేలా చూడాలని కూడా ఆయన ఆదేశించారు. వాస్తవ సమయ సమాచారాన్ని పొందడానికి అన్ని వంతెనలు, ప్రదేశాలలో స్టేషనరీ వాచ్‌మెన్‌లను కూడా నియమించాలని తెలిపారు.

**ఎంప్లాయిూ ఆఫ్ ది మంత్ అవార్డులను అందజేసిన జిఎం**

జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సిబ్బందికి 'ఎంప్లాయిూ ఆఫ్ ది మంత్' భద్రతా అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డుగ్రహీతలలో స్టేషన్ మాస్టర్స్, లోకో పైలట్లు, పాయింట్స్ మ్యాన్, కీ మ్యాన్ వంటి వంటి వివిధ కేటగిరి లకు చెందినవారు ఉన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించారు. వారి విధులను అత్యంత అంకితభావంతో నిర్వర్తించడంలో వారి నిబద్ధతను అభినందించారు.

# రాజకీయ ఉద్దేశంతో ఇసి నిర్ణయాలు

- 12 రాష్ట్రాల్లో ఎస్‌ఐఆర్ అమలు నిర్ణయం సరైంది కాదు
- సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్




హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త: జాతీయ ఎన్నికల కమిషన్ (ఇసిఐ) రాజకీయ ఉద్దేశంతో నిర్ణయాలు తీసుకుంటోందని, 12 రాష్ట్రాల్లో ఎస్‌ఐఆర్‌ను అమలు చేయాలని నిర్ణయించడం సరైంది కాదని సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్ విమర్శించారు. ఎస్‌ఐఆర్‌పై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు మాత్రమే ఇచ్చిందనీ, ఇంకా తుదితీర్పును వెల్లడించలేదని గుర్తు చేశారు. ఇసి స్వతంత్రంగా వ్యవహరిం చాలనీ, ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 23 నుంచి హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైన సిపిఎం అఖిల భారతస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ప్రకాశ్‌కరత్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ స్వతంత్ర బలాన్ని పెంచుకోవ డంతో పాటు రాజకీ యంగా, సైద్ధాంతికంగా బలోపేతం కావాలన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, హిందూత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. రాజ్యాంగ వ్యవస్థలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గుప్పె ట్లో పెట్టుకుందని విమ ర్శించారు. మోడీ ప్రభు త్వం అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ నిర్వ హించాలని ఇసి ప్రకటిం చిందని, రెండు నెలల క్రితం ఎస్ఐఆర్‌ను బీహార్ లో నిర్వహించిందని గుర్తుచేసిన ప్రకాశ్‌కరత్.. లౌకిక, ప్రతిపక్ష పార్టీలన్నీ ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశాయన్నారు. ఇసి తీరుపై అనుమానాలు వస్తున్నాయన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు సిద్ధాంత, రాజకీయ అవగాహనను పెంచడం కోసమే ఈ శిక్షణ తరగతులను నిర్వహించామని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు చెప్పారు. రాబోయే కాలంలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు తమ పార్టీ శ్రేణులను సంసిద్ధం చేస్తామన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు బకాయి లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న విద్యార్థి సంఘాల రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

29-10-25 Tera page-8.qxd:29-10-25 Tera page-8.qxd 1/1/02 9:40 AM Page 1



# 'ది గ్రేట్ ప్రి వెడ్డింగ్ షో' అందరికీ నచ్చుతుంది
## ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో తిరువీర్

వెర్సటైల్ యాక్టర్ తిరువీర్, టీనా శ్రావ్య జంటగా నటించిన చిత్రంది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' , పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్లపై సంయుక్తంగా సందీప్ అగరం, అశ్మితారెడ్డి నిర్మించిన ఈ చిత్రానికి రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కల్పనా రావు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నవంబర్7న ఈ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్, టైటిల్ పోస్టర్లు సినిమాపై అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో మంగళవారం నాడు చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌కి దర్శకులు కరుణ కుమార్, యదు వంశీ, ఆదిత్య హాసన్, రామ్ అబ్బరాజు, సన్నీ, దుశ్యంత్, ఉదయ్ గుర్రాల, రూపక్, తేజ, నంద కిషోర్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలోదర్శకుడు కరుణ కుమార్ మాట్లాడుతూ, తిరువీర్‌ను నేను ఓ నాటకంలో చూశాను. నేను మూవీ తీస్తే తిరువీర్‌కి పాత్ర ఇవ్వాలని ఫిక్స్ అయ్యాను..తల్లి చనిపోయినా కూడా తిరువీర్ ఆ విషయాన్ని మాకు చెప్పకుండా షూటింగ్‌లో సీన్ చేశాడు. అలా తిరువీర్ మాకు ఎంతో సహకరించారు. ఈ చిత్రం వంద శాతం బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందిఅని అన్నారు.

అంబాజీపేట దర్శకుడు దుశ్యంత్ మాట్లాడుతూ,ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో ట్రైలర్ నాకు చాలా నచ్చింది. ఎవరైనా ఏదైనా కొత్త కాన్సెప్ట్ పట్టుకొస్తుంటే వారికి ఫస్ట్ ఛాయిస్‌గా తిరువీర్ నిలుస్తున్నారు. దర్శక, నిర్మాతలకు మంచి విజయం దక్కాలని కోరుకుంటున్నాను. నవంబర్ 7న ఈ సినిమాను అందరూ చూడండి అని అన్నారు.దర్శకుడు ఉదయ్ గుర్రాల మాట్లాడుతూ, తిరువీర్ కోసమే ఇంత మంది దర్శకులు ఈ రోజు ఇలా వచ్చారు. తిరు ఎప్పుడూ మంచి కథల్ని ఎంచుకుంటూ ఉంటారు. పరేషాన్ దర్శకుడు రూపక్ మాట్లాడుతూ,ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో



మూవీని నేను ఆల్రెడీ చూశాను. చాలా అద్భుతంగా ఉంటుంది. స్వీట్, సింపుల్, సెన్సిబుల్, ఫన్ రైడ్‌గా సినిమా ఉంటుంది.. ఫ్యామిలీ అంతా కలిసి చూసి హాయిగా నవ్వుకునేలా సినిమా ఉంటుంది. తిరువీర్‌కు ఈ మూవీతో మంచి సక్సెస్ వస్తుంద్ధి అని అన్నారు.జోహార్ దర్శకుడు తేజ మాట్లాడుతూ,ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో చిత్రంలో చాలా మంది కొత్త వాళ్లే కనిపిస్తున్నారు. కొత్త నిర్మాతలకు ఈ చిత్రంతో డబ్బులు బాగానే వస్తాయి.

నవంబర్ 7న ఈ చిత్రం రాబోతోంది. అందరూ తప్పకుండా సినిమా చూసి కొత్త వాళ్లని ఎంకరేజ్ చేయండి అని అన్నారు. దర్శకుడు నంద కిషోర్ మాట్లాడుతూ,జార్జి రెడ్డి టైంలోనే నాకు తిరువీర్ తెలుసు. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చారు. ఆయన ప్రతీ సినిమాలో, ప్రతీ పాత్రలో సహజత్వం ఉట్టి పడుతుంది.. హీరో తిరువీర్ మాట్లాడుతూ,మా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో కోసం ఇంత మంది దర్శకులు వచ్చారు. నేను ఇంత మంది మంచి ఫ్రెండ్స్‌ను దర్శకుల రూపంలో సంపాదించుకున్నందుకు ఆనందంగా ఉంది.హీరోయిన్ టీనా శ్రావ్య మాట్లాడుతూ ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో ట్రైలర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఇంత మంచి దర్శకులంతా కూడా మా ఈవెంట్‌కు రావడం ఆనందంగా ఉంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాల్ని ఆడియెన్స్ ఎప్పుడూ సపోర్ట్ చేస్తారు. మేం ఎంతో ఇష్టపడి, కష్టపడి ఈ మూవీని చేశాం. మా టీం అందరికీ థాంక్స్. నవంబర్ 7న థియేటర్లోకి రాబోతోంది. మంచి కంటెంట్‌తో మంచి ఎంటర్టైన్మెంట్ ఇచ్చేలా మా చిత్రం ఉంటుంది అని అన్నారు. .మాస్టర్ రోహన్ మాట్లాడుతూట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్క దర్శకుడికి థాంక్స్. అందరినీ హాయిగా నవ్వించేలా మా చిత్రం ఉంటుంది. నవంబర్ 7న మా సినిమాను అందరూ చూడండిఅని అన్నారు.సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ. ఈవెంట్‌కు వచ్చిన గెస్టులందరికీ థాంక్స్. నాకు ఈ అవకాశం ఇచ్చిన రాహుల్‌కి, సందీప్ కి, తిరువీర్‌కి థాంక్స్. సినిమా గురించి ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడతాన్న అని అన్నారు .నటి యామిని మాట్లాడుతూ,ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో ట్రైలర్ నాకు చాలా నచ్చింది. ఇదే నాకు తొలి చిత్రం. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శకుడు రాహుల్ కి, నిర్మాతలకు థాంక్స్. నవంబర్ 7న మా చిత్రం రానుంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి అని అన్నారు.





# సంచలన ప్రాంచైజీలో ..
# ఆగ్రా బ్యూటీ సోనాల్ చౌహాన్



ఆగ్రాబ్యూటీసోనాల్ చౌహాన్ కెరీర్ ఆరంభం నుంచి ఇప్పటి వరకూ ఒకేలా సాగుతోన్న సంగతి తెలిసిందే. తెలుగు, హిందీ, బెంగాలీ, తమిళ్ అంటూ నాలుగుభాషల్లోనూ నటించింది. కానీ ఏ భాషలోనూ నిల దొక్కు కోలేదు. ఎక్కడ అవకాశం వస్తే అక్కడకు వెళ్లి పని చేయడం త!ప్ప తనకంటూ ఓ భాష ఉందని నిరూపించుకోలేకపోయింది. అవకాశాలు వస్తున్నా? వాటితో పాటు చిన్నా చితకా విజయాలు అందుకుంటున్నా? స్థిరంగా మాత్రం పని చేయలేకపోతుంది. అయితే ఏడాది కాలంగా ఆ చిన్నపాటి అవకాశాలు కూడా లేవు. చివరిగా గతఏడాది రిలీజ్ అయిన డార్డ్ లో నటించింది. ఆ తర్వాత మళ్లీ మరో సినిమా చేయలేదు. ఈ నేపథ్యంలో అమ్మడుఏకంగాబంపర్‌ఆఫర్ అందుకుంది.సంచలన 'మీర్జాపూర్' ప్రాంజెజీలో భాగమవ్పతుంది. 'మీర్జాపూర్':దిఫిల్మ్ చిత్రంలో భాగమైనట్లు వెల్లడించింది.అద్భుతమైన ఆటను మార్చే ప్రయాణంలో భాగం కావడం సంతోషంగా ఉందంది. ఈ సినిమాలో నటించడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగాదర్శక,నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపింది. గుర్మీత్ సింగ్ దర్శకత్వంలో పర్హాన్ అక్తర్, రితేష్ సిద్వానీ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 'మీర్జాపూర్' కు ప్రత్యేకమైన అభిమానులున్న సంగతి తెలిసిందే. దేశ వ్యాప్తంగా ఫాలోయింగ్ ఉన్న సిరీస్ ఇది. పంకజ్ త్రిపాఠీ, అలీ జాపర్, దివ్యేందు, శ్వేతా త్రిపాఠీ నటించిన మీర్జాపూర్ ప్రాంచైజీ మూడు సీజన్లు పెద్ద విజయం సాధించాయి. ఇప్పుడిదే సిరీస్ ను గుర్మీత్ సింగ్ సినిమా గా తెరపైకి తేవడం విశేషం. మరి ఈ కథను ఒకే సినిమా గా రిలీజ్ చేస్తాడా? రెండు భాగాలుగా రిలీజ్ చేస్తారా? అన్నది చూడాలి. సినిమాలో వెబ్ సిరీస్ పాత తారగణంతో పాటు, కొత్త నటీనటులు నటిస్తున్నారు. దీనిలో భాగంగా వెబ్ సిరీస్ లో సోనాల్ చౌహాన్ లేకపోయినా? సినిమా లో అవకాశం అందుకో గలిగింది. మీర్జాపూర్ ప్రాంతంలో అధికార పోరాటాలు, నేరస్థుల అండర్ వరల్డ్ కథకు కొనసాగింపుగా ఈ కథ ఉంటుంది. ఇదొక క్రైమ్ థ్రిల్లర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అవి పూర్త యిన వెంటనే పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు. వచ్చే ఏడాది ఈ సినిమా మొదలయ్యే అవకాశాలున్నాయి.

# మాస్ మహారాజా రవితేజ
# 'మాస్ జాతర' ట్రైలర్ విడుదల



మాస్ మహారాజా రవితేజ అభిమానులతో పాటుఅందరూఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మాస్ జతర సినిమా ట్రైలర్ ఎట్టకేలకు విడుదలైంది. రవితేజ నుండి అభిమానులు, ప్రేక్షకులు ఆశించే అసలుసిసలైన మాస్ వేడుకలా ఈ ట్రైలర్ ఉంది. రైల్వే పోలీస్ అధికారిగా రవితేజ తనదైన శైలిలో ఒదిగిపోయిన తీరు కట్టిపడేసింది.రవితేజ అంటేనే ఉత్సాహంతో తెర వెలిగిపోతుంది. ఆ ఉత్సాహం 'మాస్ జాతర' ట్రైలర్ లో అడుగడుగునా కనిపించింది. భారీ యాక్షన్ సన్నివేశాలు, అదిరిపోయే పంచ్ డైలాగ్‌లతో మాస్ మహారాజా అభిమానులు కోరుకునే మాస్ విందులా ఈ ట్రైలర్ ను మలిచారు.కథానాయకుడు, ప్రతినాయకుడు మధ్య ఉత్కంఠభరితమైన సంఘర్షణ నేపథ్యంలో ట్రైలర్ ను రూపొందిన తీరు ఆకట్టుకుంది. వాణిజ్య అంశాలతో నిండిన పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రానికి హామీ ఇచ్చేలా ఖిమాస్ జతరఖీ ట్రైలర్ ఉంది. నవీన్ చంద్ర మరోసారి శక్తివంతమైన ప్రతినాయక పాత్రలో మెరిసి, రవితేజను ఢీకొట్టే పాత్రలో మెప్పించారు. ట్రైలర్ కు మరింత ఆకర్షణ మరియు తాజాదనాన్ని జోడిస్తూ, కథానాయిక శ్రీలీల తెరపై ఎంతో అందంగా కనిపించారు. ఆమె మొదటిసారి శ్రీకాకుళం యాసలో మాట్లాడినప్పటికీ, ఆ యాసను పూర్తిగా ఆస్వాదిస్తూ అద్భుతంగా పలికిన తీరు ఆశ్చర్యపరిచింది. రవితేజశ్రీలీల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ, ఈ ట్రైలర్ కు మరింత అందాన్ని తీసుకొచ్చింది.

ఇప్పటికే పాటలతో ప్రేక్షకుల మనసు దోచుకున్న సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో, తన నేపథ్య సంగీతంతో ట్రైలర్ ను మరో స్థాయికి తీసుకెళ్ళారు. రవితేజ వింటేజ్ మాస్ ఆరాకు సరిగ్గా సరిపోయేలా ఆయన సంగీతం ఉంది. భారీ పోరాట సన్నివేశాలు, కడుపుబ్బా నవ్వించే హాస్యం, అద్భుతమైన పాటలతో విందు భోజనం లాంటి చిత్రానికి ఖిమాస్ జాతరఖీ హామీ ఇస్తోంది.

తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు, ఖిమాస్ జాతర చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రేక్షకులకు పూర్తి స్థాయి మాస్ విందుని అందించడానికి అక్టోబర్ 31న ఖిమాస్ జాతరఖీ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అడుగుపెట్టనుంది.

చిత్రం: మాస్ జాతరతారాగణం: రవితేజ, శ్రీలీల, నవీన్ చంద్రదర్శకత్వం: భాను భోగవరపు నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య,సంగీతం: భీమ్స్ సిసిరోలియో.

# ప్రణవ్ మోహన్ లాల్
# 'డియాస్ ఇరాయ్' విడుదల



మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్ లాల్‌తనయుడిగా చిత్రసీమలో అడుగు పెట్టిన ప్రణవ్, అతి తక్కువ సమయంలో తనకంటూ ఒక స్పెషల్ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. 'హృదయం'తో భాషలకు అతీతంగా ప్రేక్షకుల మనసుల్లో చోటు సంపాదించుకున్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన తాజా సినిమా 'డియాస్ ఇరాయ్'. మిస్టరీ హారర్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో సుప్రసిద్ధ నిర్మాణ సంస్థ శ్రీ స్రవంతి మూవీస్ విడుదల చేస్తోంది.

కమల్ హాసన్ 'పుష్పక విమానం', 'నాయకుడు' నుంచి ధనుష్ 'రఘువరన్ బీటెక్' వరకు తెలుగులో శ్రీ స్రవంతి మూవీస్ విడుదల చేసిన పరభాషా సినిమాలు భారీ విజయాలు సాధించడంతో పాటు విమర్శకుల ప్రేక్షకుల ప్రశంసలు పొందాయి. అందువల్ల, 'డియాస్ ఇరాయ్' మీద ప్రేక్షకులతో పాటు బిజినెస్ వర్గాల్లో అంచనాలు ఏర్పడ్డాయి. 'హృదయం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ప్రణవ్ మోహన్ లాల్ వరుసగా సినిమాలు చేయలేదు. సెలక్టివ్‌గా కథలు ఎంపిక చేసుకుంటూ వస్తున్నారు. ఖిభూత కాలంఖి, మమ్ముట్టి 'భ్రమ యుగం' చిత్రాలకు దర్శకత్వం వహించిన రాహుల్ సదాశివన్, ఈ ఖిడియాస్ ఇరాయ్ఖిను తెరకెక్కించారు. మలయాళ, తమిళ భాషల్లో అక్టోబర్ 31న ఈ సినిమా విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లోనూ డియాస్ ఇరాయ్ఖి మలయాళ వెర్షన్ డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు శ్రీ స్రవంతి మూవీస్ అధినేత రవికిశోర్. సుష్మితా భట్, జిబిన్ గోపీనాథ్, జయ కురుప్, మనోహరి జాయ్, అరుణ్ అజికుమార్ ప్రధాన పాత్రల్లో నటించిన 'డియాస్ ఇరాయ్' తెలుగు వెర్షన్‌ను నవంబర్ తొలి వారంలో థియేటర్లలో విడుదల చేయనున్నారు. విభిన్న కథలతో తెరకెక్కిన 'ప్రేమలు', 2018, 'మంజుమ్మెల్ బాయ్స్', 'కొత్త లోక'వంటి మలయాళ సినిమాలకు తెలుగులో చక్కటి ఆదరణ లభించింది. ఆయా సినిమాలు తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆ జాబితాలో 'డియాస్ ఇరాయ్' కూడా చేరుతుందని చిత్ర బృందం భావిస్తోంది. ప్రణవ్ మోహన్ లాల్ హీరోగా రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వంలో రూపొందిన 'డియాస్ ఇరాయ్' చిత్రాన్ని నైట్ షిఫ్ట్ స్టూడియోస్, వైనాట్ స్టూడియోస్ సంస్థలపై చక్రవర్తి రామచంద్ర, ఎస్ శశికాంత్ నిర్మించారు. ఈ చిత్రానికి క్రిస్టో జేవియర్ సంగీతం అందించారు

# జేడీ చక్రవర్తి చేతుల మీదుగా
# మెలోడీ పాట విడుదల..



అందమైన ప్రేమ కథగా ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్, ఇందిరా దేవీ ప్రొడక్షన్స్ బ్యానర్‌ల మీద రూపాశ్రీ కొపురు నిర్మిస్తున్న చిత్రం 'ఓ.. చెలియా' నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మూవీకి కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని ఎం. నాగ రాజశేఖర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఓ.. చెలియా పోస్టర్లు, గ్లింప్స్, సాంగ్స్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా మరో అందమైన ప్రేమ గీతాన్ని చిత్రయూనిట్ రిలీజ్ చేసింది.విలక్షణ నటుడు జేడీ చక్రవర్తి చేతుల మీదుగా నాకోసం ఆ వెన్నెలఅంటూ సాగే లవ్, మెలోడీ పాటను టీం విడుదల చేయించింది. ప్రస్తుతం ఈ పాట శ్రోతల్నిఇట్టే కట్టిపడేస్తోంది. ఎంఎం కుమార్ బాణీ వినడానికి ఎంతో హాయిగా ఉంది. శివ సాహిత్యం, మేఘన, మనోజ్ గాత్రం హృదయానికి హత్తుకునేలా ఉంది. ఇక ఈ లిరికల్ వీడియోని చూస్తుంటే హీరో హీరోయిన్ల మధ్య ఉన్న ప్రేమను చాటేలా కనిపిస్తోంది.ఈ పాటను రిలీజ్ చేసిన అనంతరం జేడీ చక్రవర్తి మాట్లాడుతూ, 'ఓ.. చెలియా'నుంచి నా కోసం ఆ వెన్నెలఅనే ఓ ప్రేమ గీతాన్ని విడుదల చేశాను. ఈపాటచాలా బాగుంది. హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ బాగుంది. సినిమా కూడా బాగుంటుందని, పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ అని అన్నారు. ఈ చిత్రానికి సురేష్ బాలా కెమెరా వర్క్, ఉపేంద్ర ఎడిటింగ్ స్పెషల్ అట్రాక్షన్ కానుంది.త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.తారాగణం: నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి, అజయ్ గోష్, భోగిరెడ్డి శ్రీనివాస్, సారిపల్లి సతీష్, యశోద ఆర్ కొలిశెట్టి, సునీల్ రావినూతల, డార్లింగ్ దాస్ తదితరులు.సాంకేతిక బృందంబ్యానర్: ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్, ఇందిరా దేవి ప్రొడక్షన్స్ నిర్మాత: రూపశ్రీ కోపూరుదర్శకుడు:నాగ రాజశేఖర్ రెడ్డి.

# పాన్‌ఇండియన్ థ్రిల్లర్ 'డకాయిట్'
## ఉగాది కానుకగా మార్చి 19న గ్రాండ్ గా రిలీజ్

అడివి శేష్ మోస్ట్ అవైటెడ్ మూవీ 'డకాయిట్' లీడ్ క్యారెక్టర్స్‌ని పరిచయం చేసిన ఫైర్ గ్లింప్స్ రిలీజ్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ప్రేమప్రతీకార కథనం నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రానికి షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.

మేకర్స్ తాజాగా డకాయిట్ రిలీజ్ డేట్ అప్డేట్ ఇచ్చారు. 2026 ఉగాది కానుకగా మార్చి 19న ఈ సినిమా విడుదల కానుంది. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ఇంటెన్స్ లుక్స్‌లో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ అదిరిపోయింది. ఇప్పటికే విడుదలైన ఫైర్ గ్లింప్స్ ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్‌తో ఆకట్టుకుంది. నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. విజువల్‌గా ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటిస్తున్న తొలి తెలుగు చిత్రం డకాయిట్ కావడం విశేషం.

అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ భారీ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాత. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు.



# 'ఆంధ్రా కింగ్ తాలూకా'
## చిన్ని గుండెలో సాంగ్ 31న రిలీజ్



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్, యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రాకింగ్‌తాలూక. మహేష్‌బాబు పి దర్శకత్వ ంలో, ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం నవంబర్ 28న గ్రాండ్‌థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

ఇప్పటికేవిడుదలైన సాంగ్స్, టీజర్ కి ట్రెమండస్‌రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ నువ్వుం టే చాలే ద్వారా రామ్‌తన సింగింగ్ డెబ్యూ చేస్తూ అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ పాట ప్రేక్షకుల మనసులను దోచుకుని బిగ్గెస్ట్ మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. రెండవ పాట పప్పీ షేమ్ డిఫరెంట్‌వైబ్‌తో అదిరిపోయింది. ఈ సాంగ్ కి రామ్ స్వయంగా వాయిస్ ఇచ్చారు.ఈ రోజు మేకర్స్ థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. చిన్నిగుండెలో సాంగ్‌ని అక్టోబర్ 31న రిలీజ్ చేయనున్నారు. సాంగ్ అనౌన్స్మెంట్ పోస్టర్ లో రామ్, భాగ్యశ్రీ క్లాసిక్ లవ్ మూమెంట్ అదిరిపోయింది.ఉపేంద్ర ఈ చిత్రంలో సూపర్ స్టార్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ ముఖ్యమైన పాత్రల్లో కనిపిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్,తారాగణం: రామ్ పోతినేని, ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ,విటివి గణేష్ సాంకేతిక సిబ్బంది:కథ,స్క్రీన్ ప్లే దర్శకత్వం: మహేష్‌బాబు పి.నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ప్రొడక్షన్ హౌస్: మైత్రీ మూవీ మేకర్స్,సమర్పణ: గుల్షన్‌కుమార్,భూషణ్ కుమార్ .సిరీస్ ఫిలిమ్స్,సిఇఓ: చెర్రీసంగీతం: వివేక్,మెర్విన్,సినిమాటోగ్రఫీ: సిద్ధార్థనుని,ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్,ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరితుమ్మల, పిఆర్‌ఓ: వంశీశేఖర్,మార్కెటింగ్: ఫస్ట్ షో.

30-10pg10exCRP.qxd:30-10pg10exCRP.qxd 1/1/02 8:35 AM Page 1



# దక్షిణాఫ్రికా సిరీస్‌కు టీమిండియాలో నంబర్ 4?

## శ్రేయస్ ప్లేస్‌కై ముగ్గురు పోటీ




సంజు సామ్సన్




రియాన్ పరాగ్




తిలక్ వర్మ

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తుండగా టీం ఇండియా బ్యాట్స్‌మన్ శ్రేయాస్ అయ్యర్ గాయపడ్డాడు. ఆయన కోలుకోవడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. దీంతో దక్షిణాఫ్రికా సిరీస్‌కు అతని స్థానంలో ఎవరు వస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే పలువురు ప్లేయర్లు ఈప్లేస్‌కోసం పోటీ పడుతున్నారు. దక్షిణాఫ్రికాతో భారత్ తదుపరి వన్డే సిరీస్ నవంబర్ 30న స్వదేశంలో ప్రారంభమవుతుంది. అయ్యర్ స్థానంలో ఎవరు వస్తారనే దానిపై సెలక్షన్ కమిటీ ఇప్పటికే కసరత్తు చేస్తోంది. ఈ ప్లేస్‌కు ప్రధానంగా ముగ్గురు పోటీ పడుతున్నారు. వీరిలో సంజు సామ్సన్ ఉన్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో సంజు ఆఫార్మాట్‌లో ఫైవరుసలో బ్యాటింగ్ చేస్తాడని ప్రకటించడంతో అతనికి ఆ సిరీస్‌లో అవకాశం రాలేదు. ఇప్పుడు నంబర్ 4 ప్లేస్ ఖాళీగాఉంది కాబట్టి, సంజుకు అవకాశం ఇవ్వాలి. ముఖ్యంగా గత వన్డే సిరీస్‌లో అతను ప్రదర్శించిన ఫామ్‌ను పరిశీలిస్తే, ఇప్పటివరకు 16 వన్డేలు ఆడి 56.66 సగటుతో 510 పరుగులు చేశాడు. అతని పేరులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలుకూడా ఉన్నాయి. అయ్యర్ ప్లేస్‌లో సుల భంగా నాలుగో స్థానంలోకి వచ్చి ఎక్కువ పరుగులు చేయగలడు. మరొకరు తిలక్ వర్మ. గత నెలలో ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌తో తిలక్ వర్మ ఓవర్‌నైట్ స్టార్ అయ్యాడు. 2023లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డేలో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 4 మ్యాచ్‌ల్లో కేవలం 68 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఆసియా కప్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత, అతను మంచి ఫామ్‌లో ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగే సిరీస్‌లో తిలక్ 4వ స్థానంలో బ్యాటింగ్‌ను బలోపేతం చేయగలడు. ఇక రియాన్ పరాగ్ గత ఏడాది శ్రీలంకతో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. అయితే, గాయం కారణంగా అతను జట్టుకు దూరంగా ఉన్నాడు. కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఆడి తొమ్మిది ఓవర్లలో 15 పరుగులు చేసి 3 వికెట్లు తీసుకున్నాడు. అతను భారత్ తరపున తొమ్మిది టి20లు కూడా ఆడగా, ఆరు ఇన్నింగ్స్‌లలో 106 పరుగులు చేసి 4 వికెట్లు తీసుకున్నాడు. పరాగ్ నాల్గవ స్థానంలో బ్యాటింగ్ చేయగలగడంతో పాటు, అదనపు బౌలింగ్ కాకుండా జట్టుకు సమతుల్యతను అందిస్తాడు.

# పారా క్లైంబింగ్ ప్రపంచ కప్‌లో.. మణికందన్‌కు స్వర్ణం




**న్యూఢిల్లీ:** పారా క్లైంబింగ్ ప్రపంచ కప్-2025లో మణికందన్ కుమార్ స్వర్ణం సాధించాడు. ఫ్రాన్స్‌లోని లావల్‌లో జరిగిన పురుషుల ఆర్పీ2 విభాగంలో ఈ భారత ఆటగాడు అత్యున్నత స్థానాన్ని సంపాదించాడు. అక్టోబర్ 24-26 వరకు ఫ్రాన్స్‌లోని లావల్‌లో జరిగిన ఐఎఫ్ఎస్‌సి పారా క్లైంబింగ్ వరల్డ్ కప్ చివరి రోజున భారతదేశానికి చెందిన మణికందన్ కుమార్ 2025 సీజన్‌లో తన తొలి ప్రపంచ కప్ స్వర్ణాన్ని సాధించాడు. పురుషుల ఆర్పీ2 పోటీ పడుతున్న మణికందన్ అసాధారణ ప్రదర్శనతో జర్మనీకి చెందిన ఫిలిప్ ఫ్రోజెక్‌ను 44+ నుండి 44 తేడాతో ఓడించాడు. ఆస్ట్రియాకు చెందిన డేనియల్ వీనర్ 40 కాంస్య పతకాలతో రెండో స్థానంలో నిలిచాడు. కాగా మణికందన్ ఈ ఈవెంట్‌లో పలుసార్లు పతకం గెలుచుకున్నాడు. వాటిలో ఇటలీలోని ఆర్కోలో జరిగిన 2024 ఎడిషన్‌లో స్వర్ణం కూడా ఉంది. ఈ ఈవెంట్ యొక్క చివరి పతకాల పట్టికలో రికార్డు స్థాయిలో 18 దేశాలు చోటు దక్కించుకున్నాయి. ఫ్రాన్స్ ఐదు స్వర్ణాలు, రెండు కాంస్యాలతో అగ్రస్థానంలో నిలిచింది, జర్మనీ ఎనిమిది పతకాలతో అత్యధికంగా ఒక స్వర్ణం, ఐదు రజతాలు, రెండు కాంస్యాలు సాధించింది.

# ఆసియా యూత్ గేమ్స్.. రికార్డు బద్దలు కొట్టిన ధీనిధి



**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్ 2025లో భారత స్విమ్మర్ ధీనిధి దేశింగు 400 మీటర్ల ఫ్రీస్టైల్ రికార్డును బద్దలు కొట్టింది. ఫైనల్‌లో ఐదవ స్థానంలో నిలిచి తన రికార్డును మూడు సెకన్ల తేడాతో మెరుగుపరుచుకుంది. బహ్రెయిన్‌లో జరిగిన ఆసియా యూత్ గేమ్స్‌లో ధినిధి కొత్త జాతీయ రికార్డును నెలకొల్పింది. ధీనిధి 4:21.86 సెకన్లలో పూర్తి చేసి ఫైనల్‌లో ఐదవ స్థానంలో నిలిచింది. ఆమె 4:24.60 సెకన్ల రికార్డును మెరుగుపరుచుకుంది. ఇదే ఈవెంట్‌లో, దేశానికే చెందిన అదితి సతీష్ హెగ్డే 4:32.00 సెకన్లతో ఏడో స్థానంలో నిలిచింది. భారత బాలికల 4+100 మీటర్ల ఫ్రీస్టైల్ రిలే 4:05.73 సెకన్ల సమయంతో ఫైనల్‌లో చివరి స్థానంలో నిలిచింది. ఇక బాలురలో నితీశ్‌సాయి హరినాథ్ 50 మీటర్ల ఫ్రీస్టైల్ ఫైనల్‌లో 23.72 సెకన్లతో ఐదవ స్థానంలో నిలిచాడు. 400 మీటర్ల ఫ్రీస్టైల్ ఫైనల్‌లో ఈత కొట్టిన ధక్షన్ శశికుమార్ 4:00.87 సెకన్లతో ఏడో స్థానంలో నిలిచాడు. 100 మీటర్ల బటర్‌ఫ్లైలో, వేదాంత్ టాండలే 56.31 సెకన్లతో ఏడో స్థానంలో నిలిచాడు.

## ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్.. నవంబర్ 14 నుంచి

# గ్రేటర్ నోయిడాలో పోరు

**హైదరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్ 2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. నవంబర్ 14 నుంచి 21 వరకు గ్రేటర్ నోయిడాలోని షహీద్ విజయ్ సింగ్ పథిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ మెగా ఈవెంట్ జరగనుంది. మొత్తం 18 దేశాల నుంచి 140 మందికి పైగా అగ్రశ్రేణి బాక్సర్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. వీరిలో ముగ్గురు ఒలింపిక్ పతక విజేతలు కూడా ఉండటం విశేషం. ఈ టోర్నమెంట్‌లో 20 మంది (10 మంది పురుషులు, 10 మంది మహిళలు)తో కూడిన బలమైన జట్టుతో భారత్ బరిలోకి దిగుతోంది. ఈ జట్టుకు మాజీ ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్ (51 కిలోలు), ప్రస్తుత ప్రపంచ చాంపియన్లు జాస్మిన్ లంబోరియా (57 కిలోలు), మీనాక్షి (48 కిలోలు), రెండుసార్లు ఆసియా చాంపియన్ పూజా రాణి (80 కిలోలు) వంటి స్టార్ మహిళా బాక్సర్లు నాయకత్వం వహిస్తున్నారు.

పురుషుల విభాగంలో ఈ సీజన్ ప్రపంచ కప్ టోర్నీల్లో పతకాలు సాధించిన హితేష్ (70 కిలోలు), అభినాష్ జమ్వాల్ (65 కిలోలు) వంటి బాక్సర్లు ఉన్నారు. జాదుమణి సింగ్ (50 కిలోలు), పవన్ బర్త్వాల్ (55 కిలోలు), సచిన్ (60 కిలోలు), సుమిత్ (75 కిలోలు), లక్ష య్ చాహర్ (80 కిలోలు), జుగ్నూ (85కిలోలు), నవీన్ కుమార్ (90కిలోలు), నరేందర్ (90+ కిలోలు) వంటి ఇతర భారత బాక్సర్లు కూడా తమ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారు. మహిళల్లో ప్రీతి (54కిలోలు), పర్వీన్ (60కిలోలు), నీరజ్ ఫోగట్ (65కిలోలు), అరుంధతి చౌధరి (70కిలోలు) పోటీ పడుతున్నారు.

ఈ ఫైనల్స్‌లో మూడు పారిస్ ఒలింపిక్ పతక విజేతలైన దక్షి ణ కొరియాకు చెందిన ఏజి ఇమ్, చైనీస్ తైపీకి బాక్సర్లు వూ షిహ్‌యీ, చెన్ నీన్‌చిన్ బరిలో నిలిచారు. వీరితో పాటు వివిధ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో స్వర్ణాలు సాధించిన పలువురు కూడా బరిలో నిలవడంతో పోటీ స్థాయి మరింత పెరగనుంది. ప్రపంచంలోని అత్యుత్తమ బాక్సర్లు స్వదేశంలో పోటీ పడటం మన దేశ బాక్సర్లకు తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ఒక అద్భుతమైన అవకాశమని బీఎఫ్ఐ అధ్యక్షుడు అజయ్ సింగ్ పేర్కొన్నారు.

ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం భారత బాక్సింగ్‌కు గర్వకారణం. ప్రపంచ స్థాయిలో మేము ఎంత ఎదిగామో ఇది ప్రతిబింబిస్తుంది. ప్రపంచంలోని అత్యుత్తమ దేశాలను, ఒలింపిక్ పతకవిజేతలను ఇక్కడ పోటీకి తీసుకురావడం కేవలం గౌరవం మాత్రమే కాదు, బాక్సింగ్ పవర్‌హౌస్‌గా భారత్ పెరుగుతున్న స్థాయికి నిదర్శనం అని అన్నారు. ఈ వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్ సీజన్ మొత్తంలో జరిగిన గ్లోబల్ సిరీస్‌కు ముగింపు పలకనుంది. సీజన్‌లో అత్యధిక ర్యాంకు సాధించిన అథ్లెట్లు పది వెయిట్ కేటగిరీల్లో ట్రోఫీ కోసం పోటీపడతారు.

# వరల్డ్ టేబుల్ టెన్నిస్-2025 ఫైనల్స్‌కు మనుష్-దియా అర్హత

## తొలి భారతీయ జంటగా రికార్డు




**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్-2025 ఫైనల్స్‌కు అర్హత సాధించిన తొలి భారతీయ జంటగా మనుష్ షా-దియా చిటాలే నిలిచారు. ఇది భారత టేబుల్ టెన్నిస్‌కు చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. మంగళవారం తాజా వరల్డ్ టేబుల్ టెన్నిస్ సిరీస్ ఫైనల్స్ రేస్ ర్యాంకింగ్స్ ప్రకారం, మనుష్-దియా జంట డిసెంబర్ 10 నుండి 14 వరకు చైనాలోని హాంకాంగ్‌లో జరిగే సంవత్సరాంతపు ఈవెంట్‌లో స్థానం నిర్ధారించిన ఐదవ మిక్స్‌డ్ డబుల్స్ జట్టుగా నిలిచింది. అలాగే స్టార్ కంటెండర్ మస్కట్ (నవంబర్ 17-22) ముగింపులో డబ్ల్యూటిటి సిరీస్ ఫైనల్స్ రేస్ ర్యాంకింగ్‌లు డబ్ల్యూటిటి ఫైనల్స్‌కు స్వయంచాలకంగా అర్హత సాధించే ఏడు జతలను నిర్ణయిస్తాయి. ఎనిమిదవ స్థానాన్ని హోస్ట్ వైల్డ్‌కార్డ్ జత తీసుకుంటుంది. ఈ సీజన్‌లో, షా మరియు చిటాలే ట్యూనిస్‌లో డబ్ల్యూటిటి కాంటెండర్ టైటిల్‌ను గెలుచుకున్నారు. అలాగే బ్రెజిల్‌లోని ఫోజ్ డో ఇగువాకులో జరిగిన డబ్ల్యూటిటి స్టార్ కాంటెండర్ ఈవెంట్‌లో రన్నరప్‌గా నిలిచారు. తాజా ఐటిటిఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఈ భారత జంట ఎనిమిదో స్థానంలో ఉంది. డబ్ల్యూటిటి ఫైనల్స్ మొదటిసారి 2021లో జరిగాయి. మొదటి నాలుగు ఎడిషన్ల మాదిరిగానే, ఈ సంవత్సరం ఈవెంట్‌లో కూడా సింగిల్స్ విభాగాలలో టాప్ 16 మంది పురుషులు, మహిళలు పోటీపడతారు. అయితే, 2023, 2024 ఎడిషన్లలో భాగమైన పురుషులు, మహిళల డబుల్స్ విభాగాలను హాంకాంగ్‌లో మిక్స్‌డ్ డబుల్స్ ద్వారా భర్తీ చేయనున్నారు.

# దిగివస్తున్న పసిడి ధరలు



**ముంబయి, అక్టోబరు 28:** బంగారం ధరలు ప్రస్తుతం దిగుతున్నాయి. ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన పుత్తడి తిరోగమనబాట పట్టింది. నిన్న ఒక్కరోజే తులంపై రూ. 2,340 తగ్గిన ధర మంగళవారం కూడా స్వల్పంగా దిగొచ్చింది. ట్రేడింగ్‌లో తులంపై రూ.820 తగ్గింది. దీంతో ఇవాళ ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,22,460కి తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.720 తగ్గి రూ.1,12,250కి చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,23,420గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,13,140గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా భారీగా తగ్గాయి. ఒక్కరోజే కేజీపై రూ.5వేలు తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1.48 లక్షలుగా ఉంది. అంతర్జాతీయ విపణిలో వెండి స్పాట్‌ధర ఔన్స్ ఒక్కంటికి 46.59 డాలర్లుగా కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపుగా ఇవే రేట్లు ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో పుత్తడికి డిమాండ్ పడిపోవడంతోపాటు అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తత పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన బంగారం నుంచి ఈక్విటీ మార్కెట్లలోకి తగ్గించడంతో వీటి ధరలు తగ్గుముఖం పట్టాయని నిపుణులు చెబుతున్నారు. కాగా, పది రోజుల క్రితం తులం బంగారం ఎన్నడూ లేని విధంగా రూ.1.35 లక్షలు దాటిన విషయం తెలిసిందే. దీంతో వినియోగదారులు పుత్తడి కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు బంగారం ధరలు తగ్గుతుండటంతో కొనుగోలుదారుల్లో ఉత్సాహం నెలకొంది. అటు రేట్లు తగ్గడంపై పెట్టుబడిదారులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

# రష్యా చమురుకొనుగోళ్లు నిలిపివేసిన భారత్ కంపెనీలు




**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** రష్యా చమురుకొనుగోళ్లు నిలిపివేయాలంటే భారత్‌పై అమెరికా తెస్తున్న ఒత్తిళ్లు ఆచరణలోకి వస్తున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత రిఫైనరీలు కొత్త ఆర్డర్లు ఇవ్వడం మానేశాయి. తాత్కాలికంగా చమురు కొనుగోలును నిలివేశాయి. ఆంక్షలపై మరింత స్పష్టత కోసం వేచిచూసే వైఖరిలో ఉన్నాయి. స్పాట్ మార్కెట్ల నుంచి కొనుగోళ్లతో ఆ లోటును భర్తీ చేసుకుంటున్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపు విషయంలో రష్యా తీరుపై ఆగ్రహంగా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ దేశ చమురు సంస్థలపై ఆంక్షలు విధించారు. రష్యా నుంచి చమురు దిగుమతులు ఆపేయాలని భారత్, చైనాపై ఒత్తిడి కొనసాగిస్తున్నారు. రష్యా సంస్థలైన రాస్‌నెఫ్ట్, లుకాయిల్‌తో పాటు వాటి అనుబంధ సంస్థల నుంచి అమెరికా కంపెనీలు, వ్యక్తులు చమురు కొనకుండా అక్టోబరు 22న అగ్రరాజ్యం నిషేధం విధించింది. అమెరికాయేతర సంస్థలు కొనుగోలు చేసినా పెనాల్టీ ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ రెండు సంస్థలతో కొనసాగుతున్న లావాదేవీలను నవంబర్ 21 నాటికి ముగించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం భారత ముడి చమురు దిగుమతుల్లో మూడో వంతు రష్యా నుంచే వస్తోంది. 2025లో ఇప్పటివరకు సగటున రోజుకు 1.7 మిలియన్ బ్యారెల్స్ చమురును దిగుమతి చేసుకుంది. ఇందులో 1.2 మిలియన్ బ్యారెల్స్ చమురు ఆ రెండు సంస్థల నుంచే వచ్చింది. ఇందులో ఎక్కువ శాతం రిలయన్స్, నయారా వంటి ప్రైవేటు సంస్థలే కొనుగోలు చేశాయి. అమెరికా, ఐరోపా దేశాల నుంచి ఆంక్షలు పెరిగిన కారణంగా ముడిచమురు కొనుగోలు కోసం భారత కంపెనీలు పశ్చిమాసియా వైపు దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై ఇప్పటికే స్పందించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ రిఫైనరీ ఉత్పత్తుల దిగుమతులపై ఈయూ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపింది. అమెరికా, బ్రిటన్,ఐరోపా దేశాలు ప్రకటించిన ఆంక్షల ప్రభావాన్ని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. ఆంక్షల అమలు, నియంత్రణ చట్టాలకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేసింది. అమెరికాకు సహకరిస్తామన్న సంకేతాలను అందించేందుకే భారత రిఫైనరీలు ఆ దేశ కంపెనీల నుంచి చమురు కొనుగోలును పెంచుతున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా 2022 తర్వాత ఈ అక్టోబరులో అమెరికా నుంచి చమురు కొనుగోళ్లు గరిష్ఠ స్థాయికి చేరాయి. ప్రస్తుతం అమెరికా నుంచి వచ్చే చమురు దిగుమతులు రోజుకు 5.4 లక్షల బ్యారెళ్లకు చేరాయని తెలుస్తోంది. ప్రస్తుతం రష్యా నుంచే ఎక్కువగా ముడిచమురు దిగుమతి అవుతుండగా ఇరాక్, సౌదీ అరేబియా రెండు, మూడో స్థానాల్లో ఉన్నాయి.

# అమెజాన్‌లో 30 వేలమందిపై లేఆఫ్ వేటు



**న్యూయార్కు, అక్టోబరు 28:** ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి భారీ లేఆఫ్స్‌కు సిద్ధమైంది. ఖర్చులను తగ్గించుకునే చర్యల్లో భాగంగా, మంగళవారం నుంచి ఏకంగా 30,000 మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. కరోనా మహమ్మారి సమయంలో పెరిగిన డిమాండ్ కారణంగా అధికంగా నియమించుకున్న సిబ్బందిని తగ్గించుకోవడమే లక్ష్యంగా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం 15.5 లక్షల మంది అమెజాన్ ఉద్యోగులతో పోలిస్తే ఈ సంఖ్య స్వల్పమే అయినప్పటికీ, కంపెనీలోని 3.5 లక్షల కార్పొరేట్ సిబ్బందిలో ఇది దాదాపు 10 శాతానికి సమానం. 2022 చివర్లో 27,000 మంది ఉద్యోగులను తొలగించిన తర్వాత, ఇదే అతిపెద్ద లేఆఫ్ కావడం గమనార్హం. అయితే, ఈ వార్తలపై స్పందించేందుకు అమెజాన్ ప్రతినిధి నిరాకరించారు. ఈ ఉద్యోగాల కోత ప్రభావం హ్యూమన్ రిసోర్సెస్ (పీపుల్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ), ఆపరేషన్స్, డివైజెస్, సర్వీసెస్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) వంటి పలు కీలక విభాగాలపై ఉండే అవకాశం ఉంది. ప్రభావిత ఉద్యోగులకు మంగళవారం ఉదయం నుంచి ఈమెయిల్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో సిబ్బందితో ఎలా వ్యవహరించాలనే అంశంపై సోమవారం మేనేజర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు సమాచారం. కంపెనీలో అనవసరమైన ప్రక్రియలను తగ్గించేందుకు సీఈఓ ఆండీ జెస్సీ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. దీనికి తోడు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం పెరగడం వల్ల పునరావృతమయ్యే పనులను ఆటోమేట్ చేస్తూ సిబ్బందిని తగ్గిస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

మరోవైపు, ఈ ఏడాది ప్రారంభంలో అమలు చేసిన వారానికి ఐదు రోజులు ఆఫీసుకు రావాలి అనే నిబంధన వల్ల చాలామంది ఉద్యోగులు స్వచ్ఛందంగా వైదొలుగుతారని కంపెనీ ఆశించినా, అది జరగకపోవడం కూడా ఈ భారీ లేఆఫ్స్‌కు ఓ కారణంగా తెలుస్తోంది. ఒకవైపు ఉద్యోగులను తొలగిస్తున్నప్పటికీ, రానున్న పండగల సీజన్ కోసం గిడ్డంగులు, ఇతర అవసరాల నిమిత్తం 2.5 లక్షల మంది తాత్కాలిక సిబ్బందిని నియమించుకోవాలని అమెజాన్ యోచిస్తోంది. కాగా, కంపెనీకి అత్యంత లాభదాయకమైన ఏడబ్ల్యూఎస్ విభాగం వృద్ధిరేటు, పోటీ సంస్థలైన మైక్రోసాఫ్ట్ అజూర్, గూగుల్ క్లౌడ్ కంటే వెనుకబడింది. అమెజాన్ తన మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను గురువారం ప్రకటించనున్నది.

# ఎలాన్ మస్క్ గ్రోకీ పీడియా రెడీ




**న్యూయార్కు, అక్టోబరు 28:** అమెరికా బిలియనీర్, టెస్లాబాస్ ఎలాన్ మస్క్ మరో సంచలనానికి తెర తీశారు. ముందుగా ప్రకటించినట్లుగానే 'వికీపీడియా'కి పోటీగా గ్రోకిపీడియా పేరుతో కొత్త ఎన్‌సైక్లోపీడియాను పరిచయం చేశారు. ఏఐ (కృత్రిమ మేధ) సాంకేతికతతో పనిచేసే దీని బీటా వెర్షన్‌ను నేడు అందుబాటులోకి తెచ్చారు. ఈ విషయాన్ని మస్క్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. వికీపీడియా కంటే పది రేట్లు ఎంతో బెటర్ అంటూ వెల్లడించారు. వికీపీడియా తరహాలో అంతకంటే మెరుగైన గ్రోకిపీడి యాను డెవలప్ చేస్తున్నట్లు మస్క్ ప్రకటించిన విషయం తెలిసిందే. వికీపీడియా కంటే భారీగా ఉంటుందన్నారు. విశ్వాన్ని అర్థం చేసుకునే లక్ష్యంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వికీపీడియా కన్నా చాలా విశ్వసనీయమైన, పారదర్శకమైన, భిన్నమైన, కచ్చితమైన సమాచారాన్ని ఇవ్వాలన్న ఉద్దేశంతో గ్రోకిపీడియాను తయారు చేస్తున్నట్లు మస్క్ తెలిపారు. ఇవాళ దాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఇదిప్రారంభమైన కాసేపటికే భారీట్రాఫిక్ కారణంగా క్రాష్ అయ్యింది. దీంతో కాసేపటికి సేవల్ని పునరుద్ధరించారు. ఇది వికీపీడియా కంటే కొత్తగా ఏమీలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, అక్టోబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలునష్టాల్లోముగిసాయి. రియాలిటీ, ఐటి, ఆర్థికరంగసేవలు, వినియోగరంగ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి పెరిగి సూచీలు దిగువకు దిగజారాయి. గరిష్ట స్థాయిలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగారు. దీనితో సూచీలపై ఒత్తిడిపెరిగి నష్టాల్లోనే ముగిసాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌సూచీలు కూడా ఫ్లాట్‌గా ముగి సాయి. సెన్సెక్స్ ముందు లాభాల్లోనే ప్రారంభం అయినా ఆద్యంతం ఒడిదొడుకులతో చివరకు150.68పాయింట్ల నష్టంతో 84,628.16 వద్దముగిసింది. నిఫ్టీ కూడా 29.85 పాయింట్ల నష్టంతో 25,936.20వద్ద స్థిరప డింది. ఇక డాలరులతో రూపాయి మారకం విలువలు 88.27గా ఉన్నాయి.

సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్,ఐసిఐసిఐబ్యాంకు, టెక్ మహీంద్ర, బజాజ్ ఫిన్‌సెర్వ్, మహీంద్ర అండ్ మహీంద్రషేర్లు నష్ట పోయాయి. టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి ఎస్‌బిఐ, కోటక్ మహీంద్ర బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్‌షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్‌ధర 64 డాలర్లవద్ద కొనసా గుతుంటే బంగారం ఔన్స్ ఒక్కంటికి 3906 డాలర్లవద్దట్రేడింగ్ జరిగింది. మొత్తంగాచూస్తే మార్కెట్లు ప్రతికూలంగానే ముగిసాయి. బిఎస్‌ఇలో 1910 కంపెనీలు షేర్లు పెరిగిప 2246 షేర్లు దిగజారాయి. 180 షేర్లు స్థిరంగా కొనసాగాయి.

# వైమానికరంగంలో మేకిన్ ఇండియా

### హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌తో రష్యా సంస్థ ఒప్పందం

### భారత్‌లోనే పూర్తిస్థాయి ప్యాసింజర్ విమానాలు




**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** విమానాల విడిభాగాలు, హెలికాప్టర్ల తయారీలో మేకిన్ ఇండియా కార్యాచరణను భారత్‌మరింత ముందుకు తీసుకువెళుతోంది. తాజాగా ఎస్‌జె 100 విమానాలు తయారీకి రష్యాకు చెందిన యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్ సంసిద్ధత వ్యక్తంచేసింది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌తో యుఎసి ఒప్పందంచేసుకుంది. భారత్‌లోపూర్తి స్థాయిలో ప్రయాణీకుల విమానం తయారీ ఇదే తొలిసారి. గతంలో ఎవిఆర్‌ఒ హెచ్ఎస్748 విమానాలను 1961లో తయారుచేయగా 1988లో ఆప్రాజెక్టు నిలిచిపోయింది. రానున్న పదేళ్లలో స్థానిక కనెక్టివిటీకోసం ఎస్‌జె100 వంటి చిన్న పరిమాణం కలిగిన 200 విమా నాలు అవసరం. పౌరవిమానయాన రంగంలో భారత్ ఆత్మనిర్భరత సాధించేందుకుఈ ఒప్పందం కీలకమని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ప్రకటించింది. ఉడాన్ కింద స్వల్ప దూర ప్రయాణాలకు గేమ్‌ఛేంజర్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తంచేసింది. ఎస్‌జే 100 రెండు ఇంజన్లతో కూడిన చిన్నపరిమాణం కలిగిన విమానం. 103 మంది సామర్థ్యం ఉంది. స్వల్పదూరం ప్యాసింజర్‌సేవలకు అనువుగా ఉంటుంది. నిర్వహణ ఖర్చుకూడా తక్కువే. ఇప్పటికే రష్యా సంస్థ 200 విమానాలు తయారుచేస్తే ప్రపంచ వ్యాప్తంగా 16 ఎయిర్‌లైన్ సంస్థలు వీటిని నడిపిస్తున్నట్లు తెలుస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# జలాశయాలు ఫుల్!

**మేహాద్రి గేట్లు ఎత్తివేత -తాటిపూడి, రైవాడ ఫుల్ -ముడసర్లోవ, గంబీరం అదే -పరిస్థితి నిరంతరం పర్యవేక్షిస్తున్న జీవీఎంసీ**

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మొంథా తుపాన్ ప్రభావం కారణంగా పలు రిజర్వాయర్లు పొంగిప్రవహిస్తున్నాయి. నగరానికి నిరంతరం నీరందించే జలాశయాల పరివాహక ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు రిజర్వా యర్ల లో భారీగా వరదనీరు వచ్చి చేరు తుంది. అయితే కొన్ని జలాశయాలు పూర్తిగా నిండిపోవడంతో జీవీఎంసీ అధికారులు వెంటనే 10వ పేజీలో

# నియోజకవర్గం స్థాయి అధికారులు, నాయకులతో హెూంమంత్రి అనిత టెలీ కాన్ఫరెన్స్.!



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మొంథా తుఫాన్ నేపథ్యంలో పాయకరావుపేట నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో హెూంమంత్రి వంగలపూడి అనిత టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సముద్రతీర ప్రాంతాల్లో నివసిస్తున్న మత్స్యకార కుటుంబాలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆమె అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. తుఫాను ప్రభావంతో చెట్లు కూలిన చోట్ల వెంటనే ప్రొక్లెయిన్లు, క్రేన్ల సాయంతో తొలగించాలన్నారు. నియోజకవర్గంలో ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని చెప్పారు. బంగారమ్మపాలెం, 10వ పేజీలో

# ఏపీఈపీడీసీఎల్‌లో విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం



విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

అవినీతి రహిత సమాజ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని ఏపీఈపీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కింజరాపు వెంకట రామకృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా "విజిలెన్స్.. మన భాగస్వామ్య బాధ్యత" అనే థీమ్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమగ్రత ప్రతిజ్ఞను ఎలక్ట్రానిక్ విధానంలో స్వీకరించి, 10వ పేజీలో



# అతడే ఒక సైన్యం

**తుఫాన్‌కు జిల్లా యంత్రాంగాన్ని సంసిద్ధం చేసిన తీరు అద్భుతం -ప్రత్యేక అధికారి వినయ్ చంద్‌పై ప్రశంసల వర్షం**





10లో

# ఈ 12 గంటలే కీలకం.. మరింత అప్రమత్తంగా ఉందాం..

**మంగళవారం రాత్రి 10 నుంచి 12 గంటల మధ్య మొంథా తీరం దాటే అవకాశం : ఎంపీ భరత్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌తో కలిసి వివరాలు వెల్లడించిన అజయ్ జైన్**



విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

మొంథా తుపాను మంగళవారం సాయంత్రం 5 గంటల సమయానికి కాకినాడ తీరానికి 120 కి.మీ. దూరంలో ఉందని, రాత్రి 10 నుంచి 12 గంటల మధ్యలో రాజోలు వద్ద తీరం దాటే అవకాశం ఉందని కోస్తాంధ్ర 9 జిల్లాల తుపాను ప్రత్యేకాధికారి, రాష్ట్ర స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ పేర్కొన్నారు. ఈ 12 గంటలు చాలా కీలకమని, మనమంతా మరింత అప్రమత్తంగా ఉందామని పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలు చాలా వరకు ఆస్తి, ప్రాణ నష్టం చేకూరకుండా సత్ఫలితాలను ఇచ్చాయని ఉద్ఘాటించారు. విశాఖ పట్టణం ఎంపీ శ్రీభరత్, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ లతో కలిసి కలెక్టరేట్ వీసీ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మొంథా తుపాను తాజా వివరాలను వెల్లడించారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న తొమ్మిది జిల్లాల్లో మొంథా ప్రభావం ఉంటుందని, ప్రధానంగా కాకినాడ, కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని చెప్పారు. 9 జిల్లాల్లో 554 క్యాంపులు ఏర్పాటు చేశామని, 31,600 మందిని తరలించామన్నారు. కోనసీమ జిల్లా వాసులు బైటకు రావద్దని హెచ్చరికలు చేస్తున్నామన్నారు. కొబ్బరి, పామ్ ట్రీలు విరిగిపడే ప్రమాదం ఉందని, కోనసీమలో పవర్ సప్లైకి విఘాతం కలిగే అవకాశం ఉందని అజయ్ జైన్ పేర్కొన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా 18 వేల విద్యుత్ 10వ పేజీలో

# నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**అధికారులకు గంటా ఆదేశం**



విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

తుపాను నేపథ్యంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రుషికొండ, సీతకొండ తదితర ప్రాంతాల్లో మంగళవారం పర్యటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు, పార్టీ శ్రేణులు నిరంతరం అప్రమత్తతతో సహాయక చర్యలకు సిద్ధంగా 10వ పేజీలో

# తుఫాన్ నేపథ్యంలో దక్షిణ నియోజకవర్గంలో వివిధ వార్డులలో పర్యటించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**జోరు వానలో నియోజకవర్గ పర్యటనపై ఎమ్మెల్యే పై ప్రశంసలు వర్షం కురిపిస్తున్న ప్రజలు**



10లో

# బాలికను హత్య చేసిన యువకునికి జీవిత ఖైదు



10లో

## అన్ని విధాలుగా ప్రజలను

# ఆదుకుంటాం..భద్రత కల్పిస్తాం

**ఏపీ టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**





10లో

## పోలీస్ కమ్యూనికేషన్‌కు ఎటువంటి అంతరాయం కలుగకుండా అవసరమైన చర్యలపై

# అధికారులకు సీపీ బాగ్చి సూచనలు

**పెద్దిపాలెం హైవే మరమ్మత్తు పనులు పర్యవేక్షణ**





10లో

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో

# భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు

**విశాఖ నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తీవ్ర తుఫాన్ కారణంగా జాతీయ రహదారుల్లో ప్రయాణించే కంటెయినర్ లాంటి భారీ వాహనాలను మంగళవారం రాత్రి 7 గంటల నుంచి జాతీయ రహదారుల వెంట ఉన్న హెరీల్డింగ్ ప్రాంతాల్లో నిలిపివేసినట్లు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని, వీలైతే ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు.

# తుఫాన్ ప్రభావంతో కూలిన చెట్లు

**జలమయమైన రోడ్లు -శక్తి వంచన లేకుండా పనిచేస్తున్న అధికారులు** 10లో

## నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

9వ పేజీ తరువాయి ..

సూచించారు. బీచ్‌లలోకి సందర్శకులను వెళ్లనివ్వకుండా కట్టడి చేయాలన్నారు. రాళ్లు రోడ్డుపైకి పడే కొండ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రజలకు అండగా ఉంటుందని, తుపాను తీవ్రత ఎక్కువగా ఉన్నందున అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తెలిపారు. జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, జీవీఎంసీ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అన్ని విధాలుగా ప్రజలను ..

గాజువాక,అక్టోబర్ 28,ప్రభాతవార్త

పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడ్డ మొంథా తుఫాన్ ప్రభావంతో అతలాకుతలం అయిన గాజువాకను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు యుద్ధ ప్రాతి తిపదికన సహాయక చర్యలకు అధికారులను ఆదేశించారు. మంగళవారం గాజువాకలో గల లోతట్టు పలు ప్రాంతాలు, యారాడ తీర ప్రాంతంలో, తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి బాధితులను పరామర్శించారు. పరిశీలించిన ప్రాంతాల్లో సమస్యలు తెలుసుకొని, స్థానికంగా ఉన్న ప్రజలకు సమస్యలు త్వరగా పరిష్కరి స్తామని అన్నారు. అలాగే అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేసారు. ముందుగా గాజువాక జోనల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు మెంథా తుఫాను ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదురుకోకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ తుఫాన్ ఉగ్రరూపం దాల్చబోతున్నందున, రాబోయే 24 గంటలు అత్యంత కీలకమైనవిగా మారాయని, తీరప్రాంతాల్లో బలమైన గాలులు, భారీ వర్షాలు విస్తరించే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, అవసరం లేకపోతే బయటకు వెళ్లడాన్ని నివారించాలని కోరారు. ఇలాంటి సమయంలో రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అధికారులు నాయకులు ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి, గాజువాక జోనల్ కమిషనర్ బిఆర్ఎస్ శేషాద్రి, సౌత్ ఏసిపి శ్రీనివాస్, గాజువాక,పెద గంట్యాడ మండలం తహసీల్దార్లు, ఏఎంహెచ్ఓ కిరణ్ కుమార్, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, బొడ్డు నరసింహ పాత్రుడు, నాయకులు, కార్యకర్తలు సచివాలయం, పోలీస్ సానిటరీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గం స్థాయి అధికారులు, నాయకులతో

9వ పేజీ తరువాయి ....

సోమిదేవిపల్లి, రాజయ్యపేట గ్రామాల్లో తక్షణ చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ క్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలకు ఎలాంటి కష్టమొచ్చినా, అధికారులు, ప్రజాప్రతినిధులు అందు బాటులో ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గుడిసెల్లో పూరీలల్లో ఉన్నవారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని గ్రామాల్లో విద్యుత్ సౌకర్యా నికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఎటువంటి సమస్యలు రాకుండా అధికారులంతా అప్రమత్తంగా వ్యవహరించాలని ఎప్పటికప్పుడు గ్రామాల్లో సమాచారం సేకరించాలని కోరారు. అధికారులు, నాయకులు తుఫాను ప్రభావం తగ్గేంతవరకు అన్ని గ్రామా ల్లో బాధ్యతగా వ్యవహరించాలని, అవసరమైన చోట సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

## ఈ 12 గంటలే కీలకం.. మరింత అప్రమత్తంగా ఉందాం..

9వ పేజీ తరువాయి ..

స్తంభాలను సిద్ధంగా ఉంచామని వివరించారు. కోనసీమ జిల్లా మామిడికుదురులో చెట్టుపడి 48 ఏళ్ల మహిళ దురదృష్టవశాత్తు మృత్యువాత పడిందని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన మినహా ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్పష్టం చేశారు. మరీ అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

**ప్రతి చోటా తక్షణ సహాయక బృందాలను అందుబాటులో ఉంచాం : జిల్లా కలెక్టర్**

27వ తేదీ ఉదయం నుంచి 28వ తేదీ ఉదయం 8.30 గంటల వరకు విశాఖపట్టణం జిల్లాలో 147 మి.మీ. వర్షపాతం నమోదైందని, 28వ తేదీ ఉదయం 8.30 నుంచి సాయంత్రం 3.00 గంటల వరకు 1.3 సెం.మీ. వర్షపాతం నమోదైందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. సోమవారంతో పోల్చితే మంగళవారం జిల్లాలో వర్షపాతం తగ్గిందని స్పష్టం చేశారు. ఎక్కడా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, జీవీఎంసీ పరిధిలోని 10 జోన్లలో జోన్ కు రెండేసి చొప్పున క్యూ.ఆర్.టి. బృందాలను అందుబాటులో ఉంచామని చెప్పారు. ఎప్పటికప్పుడు చెట్ల కొమ్మలను, డ్రెయిన్లలో పూడికను తొలగిస్తున్నామని వివరించారు. కొండవాలు ప్రాంతాల్లో ప్రజలను సమీపంలోని పునరా వాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు. ప్రస్తుతం 8 క్యాంపుల్లో 144 మంది పునరావాసం పొందారని వివరించారు. ములగాడ, సీతకొండ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయని, ఇతర చోట్ల రాళ్లు జారాయని పేర్కొన్నారు. మేఘాద్రి గెడ్డలో 6,000 క్యూసెక్కులు ఇన్ ఫ్లో, 7,000 క్యూసెక్కులు ఔట్ ఫ్లో ఉందని చెప్పారు. జిల్లాలోని 14 చెరువులు ప్రమాదరకర స్థితిలో ఉన్నాయని, ప్రజలను అప్రమత్తం చేయటంతో పాటు పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు. 119 చెట్లు కూలిపోగా 60 తొలగించామన్నారు. 9 విద్యుత్ స్తంభాలు పడిపోగా ఏడింటిని పునరుద్ధరిం చామన్నారు. 16 యూజీడీ డ్రెయిన్లు పొంగిపొర్లగా మంగళవారం సాయంత్రం నాటికి తొమ్మిదింటిని సరి చేశామని, పనులు కొనసాగు తున్నాయని స్పష్టం చేశారు. 29 చోట్ల నీరు నిలిచిపోగా 22 చోట్ల పునరుద్ధరణ చర్యలు చేపట్టామన్నారు. 8 గోడలు కూలిపోగా 4 చోట్ల చర్యలు చేపట్టామన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా 35 ట్యాంకులను అందు బాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. 2 ఎన్డీఆర్ఎఫ్, 1 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నా యని, వాటిలో 90 మంది సిబ్బంది ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు ఏమైనా అత్యవసరమైతే హెల్ప్ లైన్ 0891-2590100, 96669 09192, 180042 500009 నంబర్లను సంప్రదించాలని సూచించారు. తుపాను తీవ్రత దృష్ట్యా బుధవారం కూడా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించామని కలెక్టర్ పేర్కొన్నారు.

**సరదాలకు ఇది సమయం కాదు.. ఎవరూ బయటకు రావొద్దు : ఎంపీ**

కొంతమంది బీచ్‌లో సెల్ఫీలు తీసుకోవటం కనిపించిందని, దయచేసి అలా ఎవరూ చేయొద్దని, సరదాలకు ఇది సమయం కాదని ఎంపీ శ్రీభరత్ హితవు పలికారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. అధికార యంత్రాంగం బాగా పని చేసిందని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించానని, అధికారులు, సిబ్బంది పక్కా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఫర్వాలేదు కానీ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంటుందని, కావున ప్రజలు సమాచారం కోసం ఫోన్లను ఛార్జింగ్ పెట్టుకోవాలని సూచించారు. 11 ఏళ్ల క్రితం హుద్ హుద్ చేసిన నష్టం గురించి మనందరికీ తెలుసు.. ఇప్పుడు అలాంటి నష్టం వాటిల్లకూడదని దేవుణ్ని ప్రార్థిస్తున్నాను. కాకినాడ, కోనసీమ ప్రజలకు ఏమీ కాకూడదని, ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకూడదని భగవంతున్ని వేడుకుంటున్నానని ఎంపీ భరత్ పేర్కొన్నారు. రాష్ట్రంలో, జిల్లాల్లో అనుభవం కలిగిన నేతలు, అధికారులు ఉన్నారని, అనుకోని రీతిలో ఏమైనా జరిగినా తక్షణమే పునరుద్ధరించే శక్తి వారికుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీఈపీడీసీఎల్‌లో విజిలెన్స్ వారోత్సవాలు ప్రారంభం

9వ పేజీ తరువాయి ..

ధ్రువీకరణ పత్రం పొందినట్లు తెలిపారు. "అవినీతి రహిత సంస్థను నిర్మించడంలో ప్రతి ఉద్యోగి సమష్టి కృషి చేయాలి. అన్ని సందర్భాల్లోనూ నిజాయితీ, పారదర్శకత, సమగ్రతకు కట్టుబడి ఉండడం ద్వారా సంస్థ ప్రతిష్ఠను పెంచవచ్చు" అని ఆయన సూచించారు. సంస్థ పరిధిలోని 11 జిల్లాల ఉద్యోగులు ఈ-ప్లెడ్జ్‌లో పాల్గొని అవినీతి వ్యతిరేక పోరాటానికి తమ మద్దతు తెలపాలని రామకృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు.

## పోలీస్ కమ్యూనికేషన్‌కు ఎటువంటి అంతరాయం కలుగకుండా ..


(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తుఫాను నేపథ్యంలో కమ్యూనికేషన్‌కు ఎటువంటి అంతరాయం కలుగకుండా అవసరమైన చర్యలపై సీపీ శంఖబ్రత బాగ్చి పోలీస్ అధికారులకు సూచనలు అందించారు..మంగళవారం ఆయన ఆనందపురం పోలీసు స్టేషన్ను, పెద్దిపాలెం వద్ద హైవే మరమ్మత్తు పనులను, పోలీసు కమ్యూనికేషన్ రిపీటర్ ను సందర్శించారు. తుఫాను కారణముగా ఆనందపురం పోలీసు స్టేషన్ పరిధిలో పెద్దిపాలెం వద్ద హైవే పై నీరు నిలవడం వలన వాహన రాక పోకలకు అంతరాయం ఏర్పడకుండా చేపట్టిన మరమ్మత్తు పనులను స్వయముగా పర్యవేక్షించారు.అనంతరం సంబంధిత నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి, అక్కడి పోలీసు అధికారులకు తగు అదేశాలు జారీ చేశారు. ఆనందపురం కొండ పై గల పోలీసు కమ్యూనికేషన్ రిపీటర్ ను ఒకటిన్నర కిలోమీటర్లు కాలినడకన చేరుకొని అక్కడి పరిస్థితులను పరిశీలించారు.మొబైల్ నెట్ వర్క్ పనిచేయని యెడల తగు పవర్ బ్యాక్అప్ ఉన్నదీ లేనిదీ గమనించారు. తుఫాను నేపథ్యంలో కమ్యూనికేషన్ కు ఎటువంటి అంతరాయం కలుగ కుండా ఉండేటట్లు అవసరమగు చర్యలపై సిబ్బందికి అదేశాలు ఇచ్చారు. అనంతరం ఆనందపురం పోలీసు స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను పరిశీలించారు, స్టేషన్ పరిసరాలను గమనించి, పలు సూచనలను జారీ చేశారు.

## ఆరు నెలల్లో గణనీయంగా 'స్ట్రోక్' కేసులు!

### అప్రమత్తతే అసలైన మందు :ఆంధ్రా వైద్య కళాశాల విభాగాధిపతి డాక్టర్ సీపాన గోపీ

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



స్ట్రోక్ అంటే మెదడుకు రక్త ప్రసరణ ఒక్కసారిగా ఆగిపోవడం లేదా తగ్గిపోవడం అని చెప్పొచ్చు అని ఆంధ్రా వైద్య కళాశాల (ఏఎంసీ) విభాగాధిపతి డాక్టర్ సీపాన గోపీ ఒక ప్రకటనలో తెలిపారు. దీని వల్ల, మెదడులో కణాలు ఆక్సిజన్, పోషకాలు లేక చనిపోతుంటాయి. ఇదొక తీవ్ర నర సంబంధ వ్యాధి. దీనికి తక్షణ చికిత్స అందించాల్సిందే. స్ట్రోక్ అనేది రెండు రకాలుగా ఉంటుంది. ఇస్కేమిక్ స్ట్రోక్ (సుమారు 80%-%85శాతం), ఇది రక్తనాళం ముసుకుపోవడం వల్ల వస్తుంది. ఇంకోటి హెమరాజిక్ స్ట్రోక్ (15%-%20శాతం), ఇది రక్తనాళం పగిలి స్రావం కావడం వల్ల జరుగుతుంది. ప్రధాన ప్రమాద కారకాలు రక్తపోటు, మధుమేహం, అధిక కొవ్వు, పొగ తాగడం, మద్యపానం, ఊబకాయం, వ్యాయామం లేకపోవడం, హృదయ వ్యాధులు (అట్రియల్ ఫైబ్రిలేషన్ వంటి), నిద్రలో శ్వాస ఆగడం, దీర్ఘకాలిక మానసిక ఒత్తిడి, దంత దోషాలు, గమ్ వ్యాధులు, గాలిలో కాలుష్యం, పండ్లు, కూరగాయలు తక్కువగా తినడం అని ఆయన స్పష్టం చేశారు.

## బాలికను హత్య చేసిన యువకునికి జీవిత ఖైదు

9వ పేజీ తరువాయి ..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) ముక్కుపచ్చలారని చిన్నారిని అతి దారుణంగా హింసించి లైంగిక దాడికి పాల్పడి హత్య చేసిన యువకునికి జీవిత జైలు శిక్ష విధిస్తూ నగరంలోని ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు. జైలు శిక్షతోపాటు అదనంగా 30 వేల రూపాయలు చెల్లించాలని, అందులో రూ.25 వేలు మృతురాలి తల్లిదండ్రులకు చెల్లించాలని న్యాయమూర్తి తమ తీర్పులో స్పష్టం చేశారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితులు పాంగి రమేష్ (22), జిమ్మలి సీతన్న (21)లు ఉమ్మడి విశాఖ జిల్లా ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం జి కే వి సి పోలీస్ స్టేషన్ పరిధిలోని చేరుకుంపాలెం గ్రామానికి చెందినవారు. బాధిత బాలిక వంతల జీవని(10) కూడా ఇదే గ్రామానికి చెందినది. వీరిది వ్యవసాయ కుటుంబం. బాలిక తమ గ్రామానికి సమీపంలోని ఒక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతోంది. 2024 జనవరి రెండో తేదీ ఉదయం జీవని స్నేహితులు పాఠశాలకు వెళ్లడానికి ఉదయం 8 గంటల ప్రాంతంలో ఆమె ఇంటికి వచ్చారు. అప్పటికే బాలిక ఇంటి చురుకి చున్నీతో ఉరేసుకుని కనిపించింది. చిన్నారులు భయంతో వీధిలోకి వచ్చి కేకలు వేశారు చుట్టుపక్కల వారు వచ్చి మృతురాలు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బాలిక తండ్రి వంతల సోమరాజు ఫిర్యాదు మేరకు జీకే వీధి పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులపై భారతీయ శిక్షాస్మృతి 302 ఫోక్సో చట్టంలోని వివిధ నేరాలు కింద కేసు నమోదు చేశారు. అప్పటి పోలీస్ ఇన్స్పెక్టర్ కెపిఎస్ కిషోర్ కేసు నమోదు చేసి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. నీకే వీధి పోలీసు లైజానింగ్ అధికారి వై నాగేశ్వరరావు ప్రాసక్యూషన్కు సహాయం అందించారు. ఈ కేసులో ప్రధమ నిందితుడు రమేష్ బాలికపై లైంగిక దాడి చేసి హత్య కేసులో కూడా ఉన్నాడు. నేరం జరిగిన నుంచి రమేష్ పరారీలో ఉన్నాడు. కేసు పెండింగు లో ఉంది. రెండవ నిందితుడు జమిలి సీతన్న పై హత్య నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి జీవిత ఖైదు విధించారు.

## అతడే ఒక సైన్యం

అనకాపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

బలమైన యంత్రాంగం ఉండడం ఒక ఎత్తు అయితే దానిని సమర్ధవంతంగా నడిపించడం ఒక ఎత్తు. ప్రమాదకరమైన మొంథా తుఫాన్ విరుచుకుపడనున్న నేపథ్యంలో అనకాపల్లి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సంసిద్ధం అయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికార యంత్రాంగం జిల్లావ్యాప్తంగా తుఫాన్ ను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. ఇటువంటి విపత్తులు సంభవించినపుడు అధికార యంత్రాంగంలో అలసత్వం, నిర్లక్ష్యం చూస్తుంటాం. కాని ఇపుడు జిల్లా యంత్రాంగం చురుకుగా, అప్రమత్తంగా ఉండటానికి ప్రధాన కారణం తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనకాపల్లి జిల్లాకు నియమించిన ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్ కారణంగా చెప్పవచ్చు. జిల్లా బాధ్యతలు స్వీకరించిన వెంటనే అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వారికి బాధ్యతలు అప్పగించడమే కాకుండా అలసత్వం చూపిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తీవ్ర హెచ్చరికలు జారీ చేయడం విశేషం. తాను కూడా క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యటనలు చేస్తానని చెప్పడంతో అధికారులకు మత్తు వదిలిపోయింది. తీర, ముంపు ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తత, లితుఫాను పునరావాస క్రేంద్రాలలో మౌలిక సదుపాయలు కల్పన, మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షిణ, ప్రాణ, ఆస్థి నష్టం కలుగకుండా రక్షణ చర్యలు, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలను సిద్ధం చేయడం వంటి కీలక అంశాలపై దృష్టి సారించారు. ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష, గ్రామాలన్నింటినీ మ్యాపింగు చేసుకొని అక్కడ సచివాలయ సిబ్బందిని నియమించడం, గుర్తించిన గ్రామాలలోని ప్రజలను తుఫాను షెల్టర్లకు తరలించడం, అదనంగా పాఠశాలలు, కాలేజీ భవనాలను గుర్తించి సిద్ధంగా ఉంచుకోవడం వంటి ముందస్తు చర్యలు చేపట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిత్యావసర సరుకులు ముందుగానే ఆయాగ్రామాలకు తరలించడమే కాకుండా మంగళవారం నుంచే రేషన్ డిపోల ద్వారా పంపిణీ కూడా చేయించారు. ప్రతి పునరావాస కేంద్రానికి ఇంచార్జి అధికారిని నియమించాలని, ప్రతి కేంద్రంలోను ఆహారం, మంచినీరు, కరెంటు, చిన్నపిల్లలకు పాలు, మందులు సిద్దంగా ఉంచుకోవాలని, మెడికల్ టీం సిద్ధంగా ఉండాలని, పారిశుద్యం సక్రమంగా నిర్వహించాలని జిల్లా యంత్రాంగం కు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ శాఖ అదనపు కరెంటు స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు, సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉంచుకొవాలని, ఎక్కడైనా కరెంటు స్థంబాలు విరిగిపోతే వెంటనే మార్చాలని, విద్యుత్ పునరుద్దరణ చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. అలాగే సమాచారం అంతరాయం కలుగకుండా సెల్ టవర్లు వద్ద జనరేటర్లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన డీజిల్ నిల్వచేసుకోవాలని, వారంరోజులలో ప్రసవం జరిగే గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులకు తరలించడం, ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలను జిల్లా కేంద్రంలో సిద్దంగా ఉంచడం వంటి కీలక నిర్ణయాలు చక చకా తీసుకున్నారు. వినయ్ చంద్ ఆదేశాలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ జాహ్నవి కీలక పాత్ర పోషించారు. జిల్లా అధికార యంత్రాంగాన్ని ఇంతలా అప్రమత్తం చేసిన ఉన్నతాధికారి వినయ్ చంద్ పై సర్వత్రా ప్రశంసలు జల్లు కురుస్తుంది.

## తుఫాన్ నేపథ్యంలో దక్షిణ నియోజకవర్గంలో వివిధ వార్డులలో

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దక్షిణ నియోజకవర్గం నియోజవర్గ స్థాయిలో ఉన్న పలు వార్డుల్లో పర్యటించారు. ఆయా వార్డులు పర్యటనలో భాగంగా కూటమి శ్రేణులతో , స్థానిక ప్రజలను కలిసి తుఫాను ప్రభావం పై ఆరా తీశారు. అదేవిధంగా పునరావాస కేంద్రాలను మరియు నిరాశ్రయులకు కల్పించే ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పలుచోట్ల నీరు నిల్వ ఉండడాన్ని గమనించి, సంబంధిత అధికారులను పిలిపించి, క్లియర్ అయ్యేవిధంగా స్వయంగా పర్యవేక్షించారు. జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు మరియు ఎమ్మార్వో పాత్రుడు మరి ఇతర అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలియజేశారు. తుఫాన్ ప్రభావం అధికంగా ఉన్నట్లయితే తీసుకోవాల్సిన చర్యలు పై కూడా అధికారులకు వివరించారు. 35వ వార్డు స్టేడియం దగ్గర్లో నీరు నిల్వ ఉండడాన్ని గమనించి వెంటనే క్లియర్ అయ్యేవిధంగా చూడాలని అధికారులకు తెలిపారు. 36వ వార్డులో ఎవెన్ కాలేజ్ కాలేజీ వద్ద గోడ కూలిన నేపథ్యంలో ఆటో పూర్తిగా ధ్వంసమై కుటుంబంతో మాట్లాడి, సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. నావెల్ క్యాంటీన్ వద్ద స్థానిక మత్స్యకారులు కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తుఫాను ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి సహకారం కావాలన్నా తాను సిద్ధంగా ఉన్నానని వివరించారు. 39 వ వార్డు 31 వ వార్డు మరి ఇతర వార్డుల్లో ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్ తో పాటు వివిధ హోదాలలో ఉన్న టిడిపి, జనసేన ,బిజెపి శ్రేణులు స్థానిక వార్డు సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది ,సచివాలయం సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బందితో పాటు విభాగాల అధికారులు పాల్గొన్నారు..

## తుఫాన్ ప్రభావంతో కూలిన చెట్లు



విశాఖపట్నం, అక్టోబర్ 28 ప్రభాత వార్త

మొంథా తుపాన్ ప్రభావంతో మంగళవారం జిల్లాలో పలుచోట్ల చెట్లు, గోడలు పడిపోయాయి. కొండవాలు ప్రాంతాల్లో పైనుండి రాళ్లు పడడంతో అధికారులు వారిని సురక్ష ప్రాంతాలకు తరలించారు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగిపోవడంతో వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది. మరికొన్ని ప్రాంతాల్లో చెట్లు వాహనాలపై పడినడంతో చెట్టు కింద ఉండే కార్లు, ఆటోలు నుజ్జయ్యాయి. రాత్రంతా పడిన వర్షాలకు రోడ్లు జలమయమ య్యాయి. దీంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. గంభీరం నది ఉగ్రరూపంతో ప్రవహించింది. గాజువాక సిండియా రోడ్లో పూర్తిగా నీరు నిండిపోవడంతో బస్సులో కూడా రాకపోకలకు కష్టతరమైంది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు వీటిపై స్పందించి పడిపోయిన చెట్లను హుటాహుటిన తొలగించారు. మాధవధారలో వర్షాలకు దెబ్బతిన్న భవనాన్ని తక్షణమే కలెక్టర్ సందర్శించి ఆ భవనంలో నివాసం ఉన్నవారికి మరో ప్రాంతానికి తరలించారు. భవనం ఎంత బలంతో ఉందో పరిశీలించి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత రెండు రోజులుగా జిల్లా కలెక్టర్, రాష్ట్ర స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ ఆధ్వర్యంలో అధికారులు శక్తి వచ్చిన లేకుండా పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రభుత్వానికి అందజేస్తున్నారు.


## జలాశయాలు ఫుల్!

9వ పేజీ తరువాయి ..

అప్రమత్తమై చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే మేహాద్రి జలాశయంకు చెందిన నాలుగు గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటిని విడిచిపె డుతున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మేహాద్రిని పరిశీలించి సూచనలు చేశారు. ఇక కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి గ్రేటర్ కమిషనర్ కేతన్గార్గ్ జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీకృష్ణ, ఇతర అధికారులతో మాట్లాడి రిజర్వాయర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జలాశయాలు ఫుల్ః ఏలేరు 85.49 మీటర్లు, గోదావరి 13.70 మీటర్లు, తాటిపూడి 294.30 అడుగులు, రైవాడ 112.25 మీటర్లు, మేహాద్రి 59.7 అడుగులు, ముడసర్లోవ 163.60 అడుగులు, గంభీరం 123 అడుగులు, గోస్తనీ 30 అడుగులకి చేరాయి.

## తుఫాన్ తీరం దాటే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్


విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ తీరం దాటే సమయంలో భారీ వర్షపాతం తో పాటు గాలులు వీచే అవకాశం ఉన్నందున మంగళవారం రాత్రి 6 గంటల నుండి బుధవారం ఉదయం 6 గంటల వరకు నగర ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఇప్పటికే ప్రజలను అప్రమత్తం చేశామని మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు. జీవీఎంసీ సిటీ ఆపరేషన్స్ సెంటర్లో 24 గంటలు విధులు లో జీవీఎంసీ ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారని, అలాగే జోనల్ కంట్రోల్ రూమ్ లలో, సచివాలయాలలో నిరంతరం విధులలో ఉద్యోగులు, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షిస్తారని కమిషనర్ తెలిపారు. తుఫాన్ తీరం దాటే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల సహాయక చర్యలు దిశగా జీవీఎంసీ సిటీ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణలో ప్రత్యేక కార్యచరణ చేపట్టడం జరుగుతుందన్నారు.

## విశాఖ విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ అప్పలరాజు హఠాత్మరణం

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాత వార్త



విశాలాంధ్ర విశాఖ బుక్ హౌస్ మేనేజర్ పోలవరపు అప్పలరాజు మంగళవారం ఉద యం గుండెపోటుతో ఆకస్మిక మరణం పొందారు. బంధువులు, స్నేహితులు హుటాహుటిన కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారించడంతో విషయం తెలుసుకున్న బంధువులు, కుటుంబ సభ్యులు పరుగు పరుగున ఆసుపత్రికి వచ్చి కన్నీరు మున్నీరై విలపించారు. పోలవరపు అప్పారావు, అప్పల నరసమ్మ దంపతులకు ఏకైక పుత్రుడు గా 1979 ఏప్రిల్ 20లో పుట్టిన అప్పలరాజుకు భార్య కనకరత్నం, కుమారుడు వెంకట్ నీరజ్, ఐదుగురు అక్క చెల్లెలు వున్నారు. విశాఖ నగరంలో వన్ టౌన్, లక్ష్మీ టాకీస్ పద్మా నగర్‌లో జన్మించిన రాజు, దినపత్రిక పేపర్ బోయగా చేరిన తర్వాత కాలంలో 1996లో విశాలాంధ్ర బుక్ హౌస్‌లో ప్యాకర్‌గా చేరారు. యోగి మేనేజర్ ఉన్న గా కాలంలో రాజు బుక్ హౌస్ ఉద్యోగిగా చేరిన అంచంచలుగా ఎదుగుతూ శ్రీకాకుళం బ్రాంచ్ మేనేజర్‌గా, తర్వాత విశాఖపట్నం మేనేజర్ గానే కొనసాగారు. అరసం, సిపిఐ పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. అప్పలరాజు పార్థివ దేహానికి సిపిఐ నేతలు ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు.విశాలాంధ్ర తరపున విశాఖపట్నం బ్యూరో పి. రామక్రిష్ణ , ఎడిషన్ మేనేజర్ సనపల నరసింహులు, సర్కులేషన్ బాధ్యులు కిరణ్ తదితరులు ఘన నివాళులర్పించారు.

## జిల్లాలో ముందుగానే రేషన్ పంపిణీ : జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి

అనకాపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



తుపాను దృష్ట్యా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లాలో రేషన్ డిపోల ద్వారా మంగళవారం నుంచే నవంబర్ నెల రేషన్ సరకులు అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తెలిపారు. జిల్లాల్లోని కార్డు దారులందరికీ ఈ సరకులు పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా పరిధిలో అయిదు లక్షల ముప్పై అయిదు వేల నాలుగు వందల తొంబైరెండు మంది కార్డుదారులకు ముందుగానే రేషన్ సరకులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా రేషన్ డిపోలకు బియ్యం, పంచదార తదితరాలు తరలించామన్నారు. జిల్లాలో మంగళవారం 30789 మంది కార్డుదారులకు సుమారు 382 మెట్రిక్ టన్నులు బియ్యం, 27719 మంది కార్డుదా రులకు సుమారు 30 మెట్రిక్ టన్నులు పంచదార పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే మూడు రోజుల పాటు జిల్లాలో పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా పెట్రోల్ బంక్ లలో తగినంత నిల్వలు సిద్ధం చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## దారి మళ్లిన ఉపద్రవం.. విస్తారంగా వర్షాలు

( ప్రభాతవార్త -విశాఖపట్నం)

మొంథా తుఫాన్ ఉపద్రవం దారిమళ్లింది. కేవలం ఐదు గంటలు అప్రమత్తంగా ఉంటే పూర్తి ఉపశనం లభించే అవకాశం ఉండే వీలుందన్నారు వాతావరణ శాఖ అధికారులు. రాబోయే 24 గంటల్లో ఏపీలో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని.. భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మొంథా తుపాను 233 మండలాల్లోని 1419 గ్రామాలు, 44 పట్టణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని అంచనా వేశారు. దీంతో ఆయా ప్రాంతాల్లో 2194 రిలీఫ్ క్యాంపులను అధికారులు సిద్ధం చేశారు. ఉత్తరాంధ్రలోని విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలతోపాటు.. ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాలైన తిరుపతి, చిత్తూరు, రాయచోటి, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాలకు సైతం ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్ జారీ చేశారు. విశాఖ జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. అలాగే ఈదురుగాలుల దెబ్బకు చెట్లు నేలకూలాయి. జ్ఞానాపురం రైల్వే అండర్పాస్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఆనందపురం - అనకాపల్లి జాతీయ రహదారిపై సర్వీసు రోడ్డు నీళ్లలో మునిగింది. ఆరిలోవ రామ కృష్ణాపురం ప్రాంతంలో గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచిస్తున్నారు. మొంథా తుపాను నేపథ్యంలో.. తీర ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని వాతావరణ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తోంది. తుపాను నేపథ్యంలో విశాఖ వాతావరణ కేంద్రం కాకినాడ తీరానికి పదో నెంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేసింది.

## వాల్తేర్ డివిజన్ భద్రతా చర్యలను మరింత పటిష్టం : డిఆర్ఎం

విశాఖపట్నం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేం దుకు తూర్పు తీర రైల్వేలోని ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని విస్తృతమైన ఏర్పాట్లను ఏర్పాటు చేసిందని రైల్వే డిఆర్ఎం తెలిపారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా మాట్లాడుతూ, రైలు రద్దు, మళ్లిం పులు, షార్ట్-టర్మినేషన్లకు సంబంధించి సకాలంలో సమాచారం అందించడానికి డివిజన్ అంతటా 10 ప్రధాన స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు తెలియ జేశారు. రోజుకు 23 కంటే ఎక్కువ రైళ్లు రద్దు చేయ బడ్డాయి, ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడానికి 15 రైళ్లను తిరిగి షెడ్యూల్ చేశారు అని తెలిపారు. ఏవైనా అంతరాయాలను నిర్వహించడానికి, విద్యుత్ వైఫల్యాలు సంభవించినప్పుడు కార్యకలా పాలను పునరుద్ధరించడానికి 17 డీజిల్ లోకోమోటివ్ లు, జనరేటర్‌లను సిద్ధంగా ఉంచమన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో త్వరగా స్పందించడానికి సిద్ధంగా ఉన్న నిపుణుల బృందాలను ప్రతి 50 కిలోమీటర్ల వ్యవధిలో మోహరించారు అని పేర్కొ న్నారు. పునరుద్ధరణ పనుల సమయంలో బ్యాకప్‌గా పనిచేయడానికి రైల్వే కాలనీలు, స్టేషన్లలో తగినంత తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలియజేశారు. పరిస్థితి ని నిరంతరం పర్యవేక్షించడానికి క్షేత్ర కార్యకలాపాలను సమన్వయం చేయడానికి డివిజనల్ ప్రధాన కార్యాలయంలో 24/7 వార్ రూమ్‌ను సక్రియం చేశారు అని అన్నారు. తుఫాను అనంతరం రైలు సేవలను త్వరగా పునరుద్ధరించడానికి కొత్తవలస-కిరండూల్,కోరాపుట్-రాయగడ, రాయగడ-విజయనగరం, దువ్వాడ-విశాఖపట్నం-పలాస విభాగంలోని వివిధ కీలక ప్రదేశాలలో ప్రమాద సహాయ రైళ్లు, మెటీరియల్ రిలీఫ్ రైళ్లు, ఎక్స్‌కవేటర్లు బుల్డోజర్‌లను వ్యూహాత్మకంగా ఉంచారు అని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల భద్రతను నిర్ధారించడానికి రైల్వే వంతెనలు, ట్రాక్‌లు, యార్డులు మరియు సిగ్నలింగ్ వ్యవస్థలపై నిరంతర నిఘా నిర్వహిస్తున్నారు. దుర్బలమైన ప్రదేశాలను నిశితంగా పరిశీలించడానికి పెట్రోల్‌మెన్ మరియు వాచ్‌మెన్‌లను కూడా నియమించారు అని చెప్పారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SHABANA TAJ W/O SHAIK KASIM previously called SHAIK SHABANA TAJ R/O 8-20-8 TAMIL STREET, CHINNAWALTAIR, VIZAG now changed my name from SHAIK SHABANA TAJ to SHABANA TAJ.Henceforth I will be called as SHABANA TAJ for all purposes.
(Ro.No.27723)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

సంక్షిప్త డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) శ్రీ డింగరి సురేష్ కుమార్, తండ్రి : శ్రీ బోపోసింగ్ డింగరి, ఫ్లాట్ నెం.503, శ్రీ నివాస్, డి నెం.31-7-2 దగ్గర, శాతవాహన నగర్, రోడ్ నెం.5 దగ్గర, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046 మరొక చిరునామా : శ్రీ డింగరి సురేష్ కుమార్, తండ్రి : శ్రీ బోపోసింగ్ డింగరి, 31-11-4/2, కూర్మన్నపాలెం, శాతవాహనసగర్, గాజువాక మండలం, దువ్వాడ, విశాఖపట్నం-530046. 2) శ్రీమతి డింగరి మమతా దేవి, భర్త : శ్రీ డింగరి సురేష్ కుమార్, ఫ్లాట్ నెం.503, శ్రీ నివాస్, డి నెం. 31-7-2 దగ్గర, శాతవాహన నగర్ రోడ్ నెం.5 దగ్గర, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046 మరొక చిరునామా : శ్రీమతి డింగరి మమతా దేవి, భర్త : శ్రీ డింగరి సురేష్ కుమార్, 31-11-4/2, కూర్మన్నపాలెం, శాతవాహనసగర్, గాజువాక మండలం, దువ్వాడ, విశాఖపట్నం-530046.

(II) బకాయి మొత్తం: తేది.15.10.2025 నాటికి మొత్తం రూ.68,18,258/- (అక్షరాల అరవై ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల రెండు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) (హోమ్ లోన్ అకౌంట్ నెం.42444251979 క్రింద రూ.65,72,332/- మరియు సురక్ష లోన్ అకౌంట్ నెం.42444350016 క్రింద రూ.2,45,926/-) + భవిష్య వడ్డీతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు, మొ॥వి తో కలిపి చెల్లించవలెను.

(III) డిమాండ్ నోటీసు తేది: 15.10.2025 NPA తేది: 14.10.2025

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు:

విశాఖపట్నం జిల్లా, గాజువాక యొక్క సబ్-జిల్లా, విశాఖపట్నం యొక్క రిజిస్ట్రేషన్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, కూర్మన్నపాలెం గ్రామం యొక్క సర్వే నెం.124/16 నందు మొత్తం విస్తీర్ణం 1076 చ॥గ॥లులోని విస్తీర్ణం 823.33 చ॥గ॥లుకు సమానమైన 688.413 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 57.173 చ॥గ॥లు లేదా 47.80 చ॥మీ॥లు స్థలంతో శ్రీ నివాస్ యొక్క నాల్గవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1750 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.503, హద్దులు : తూర్పు : M/s. శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ వారికి చెందిన స్థలం మరియు జి.కె. ఆనంద్ గారి మిగిలిన స్థలం, దక్షిణం : ఇతరుల ఖాళీ స్థలం, పడమర : 30 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు. శ్రీ నివాస్ యొక్క నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.503 హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం : మెట్లు మరియు ఓపెన్ డక్ట్.

పైన చెప్పబడిన ఋణగ్రహీత/హామీదారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉక్కునగరం బ్రాంచ్-8054, విశాఖపట్నం వారి నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారం నిరర్ధక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున, ఋణగ్రహీత/హామీదారుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున మీరు పైన పేర్కొన్న మొత్తములను ఈ పత్రికా ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ & ఇతర ఖర్చులతో కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 15.10.2025
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## చేనేత కాలనీలో అధికారులు, నాయకులు



నక్కపల్లి, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హెూం, విపత్తు నిర్వహణ శాఖ మాత్యులు వంగలపూడి అనితమ్మ ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ , ఎమ్మార్వో ఆర్. నరసింహమూర్తి , ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి, విఆర్ఓ కామరాజు, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, తదితరులు తుఫాను చర్యల్లో భాగంగా నక్కపల్లి వీవర్స్ కాలనీ వాసులు తుఫాను కారణంగా ముంపుకు గురవుతున్న పరిస్థితులను గుర్తు చేస్తూ పాడుబడిన ఇళ్ళల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. బుధవారం భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నాయి కనుక అధికారులకు గ్రామస్తులు సహకరించాలని ,గత పరిస్థితులు దృష్టిలో ఉంచుకోవాలని వెంకటేష్ వారికి అవగాహన కల్పిస్తూ కోరారు. ప్రభుత్వ అధికారులతో పాటు నక్కపల్లి టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ముంథా తుఫాన్ ప్రభావం తీరం దాటే సమయంలో, బలమైన ఈదురు గాలులతో పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని ముందస్తు చర్యలగా శిధిల వ్యవస్థలో ఉన్న గృహాలు వద్దకు వెళ్లి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుఫాన్ తాకిడికి గురైన ప్రజలకు భోజనం సౌకర్యం కల్పించాలని ఎమ్మార్వో అధికారులకు సూచించారు. ముందుగా వెంకటేష్ మండలంలోని ఉద్దండ పురం గ్రామంతో పాటు పలు గ్రామాల్లో తుఫాను పరిస్థితులపై అధికారులతో కలిసి పర్యటించి గ్రామస్థులకు జాగ్రత్త చర్యలు తెలియజేశారు. టిడిపి కార్యకర్తలు ప్రజలకు సహాయ సహకారాలు అందించే విషయంలో సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు అద్దూరి లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, పచ్చిపులుసు నాగేశ్వరరావు, నడిగట్ల నరేష్, బద్రి తదితరులు ఉన్నారు.

## కోతకు గురైన సముద్రం.. నేలకొరిగిన చెట్లు.!

( నక్కపల్లి, ప్రభాతవార్త)



తుఫాను ప్రభావంతో పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న అలల తాకిడికి సముద్రం ముందుకు రావడం మే కాకుండా కోతకు గురైంది. మండలంలోని రాజయ్యపేట గ్రామం తో పాటు తీర ప్రాంతమంతా ఇదే పరిస్థితి కనిపించింది. మత్స్యకారులు ముందస్తు చర్యలో భాగంగా వేట చేసే బోట్లు ఒడ్డుకు చేర్చడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇదే కాకుండా మండలంలోని గుల్లిపాడు రహదారి మార్గంలో వీచిన గాలులకు చెట్లు రహదారులపై విరిగిపడ్డాయి. గ్రామస్తులు ఆ చెట్ల తొలగించే పనిలో నిమగ్నమయ్యారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన ప్రజాప్రతినిధులు అధికారులు



చోడవరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ద్వారకా నగర్, బానయ్య కోనేరు, రెల్లి వీధి, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను చోడవరం గవర్నమెంట్ హై స్కూల్, నూకాంబికా కళ్యాణ మండపం లలో పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలను తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్న, టిడిపి యువసేన సకురు కోటేశ్వరరావు, స్థానిక వార్డు వారికిమెంబర్ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, వీఆర్వో వెంకటలక్ష్మి పరిశీలించి వారికి మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. అలాగే ఎటువంటి అనారోగ్యం రాకుండా ముందస్తు చర్యలో భాగంగా మెడికల్ సిబ్బందిచే పునరావాస కేంద్రంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవాడ కనకమహాలక్ష్మి, ఎక్సమ్పిటిసి పొట్నూరు మనితల్లి అప్పలరాజు, బాలి బోయిన దేముడు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జోగా కొల్లన్న, పార్ధు, విస్సు, నేమాలహరి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన చోడవరం స్వయంభూ



చోడవరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

చోడవరంలో వేంచేసి ఉన్న ప్రసిద్ధ శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారు నీట మునిగారు. రెండు రోజులకు కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా చెరువులో గల ఊట నీరు చెరువు గర్భం నుంచి గర్భగుడిలోకి ప్రవేశించి స్వామివారిని నీట ముంచింది. అయితే ఇది ఎప్పుడు భారీ వర్షాలు కురిసిన ఈ పరిస్థితి నెలకొంటాది. ఎప్పటికప్పుడు ఆలయ అర్చకులు కమిటీ వారు ఈ నీటిని తొలగిస్తూ ఉంటారు.స్వామి వారు చెరువులోనే వెలిశారు కాబట్టి అక్కడే ఆలయ నిర్మించారు. అప్పటినుండి కూడా ఈ పరిస్థితి కొనసాగుతుంది.

## నిర్వాసితులకు న్యాయం చేయాలంటే రంపచోడం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలి

### ఆదివాసీ గిరిజన సంఘం నేత పులి సంతోష్ కుమార్




వి.ఆర్.పురం,అక్టోబర్ 28,ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితులకు న్యాయం చేయాలంటే, రాష్ట్ర ప్రభుత్వం రంపచోడం కేంద్రంగా ఎజన్సి కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలని,ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం రేఖపల్లిలో ఆదివాసీ గిరిజన సంఘం సమావేశం జరిగింది. సమావేశంలో సంతోష్ కుమార్ కొత్త జిల్లాల అంశంపై మాట్లాడారు. విలీన మండలాలు ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉండటంతో, జిల్లా కేంద్రం పాడేరు ఇక్కడి ప్రజలకు చాలా దూరమైందన్నారు. జిల్లా కేంద్రం దూరం కావటంతో, ఇక్కడి ప్రజలు ఏదైనా సమస్యను పాడేరు వెళ్లి కలెక్టర్ దృష్టికి తీసుకెని వెళ్లాలంటే, వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆయన వాపోయారు. విలీన మండలాల ప్రజలకోపోతు, రంపచోడవరం నియోజకవర్గ ప్రజలందరు నేడు ఈ సమస్యను ఎదుర్కొంటు న్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు వలన తీవ్రంగా నష్టపోతున్న వి.ఆర్.పురం, చింతూరు, కూనవరం, ఎటపాక, దేవీపట్నం మండలాల నిర్వాసిత ప్రజలు, జిల్లా కేంద్రం దూరం కావటంతో సమస్యలు పరిష్కారం కాక తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుతం రంపచోడవరంలో ఏడు మండలాలు, వి.ఆర్.పురం, చింతూరు, కూనవరం, ఎటపాక నాలుగు విలీన మండలాలు, అదే విధంగా ఏలూరు జిల్లాలోని నాలుగు మండలాల తోపాటు, నాన్ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామాలను కలిపి రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం కేంద్రంగా ఏజెన్సీ జిల్లా ఏర్పాటు చేసినట్లైతే, పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలు త్వరగాతిన పరిష్కారమవుతాయన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి, రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేసి, నిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు పూనెం.ప్రదీప్ కుమార్, పాడియం.శ్రీరామమూర్తి, తుర్రం.బాబురావు, మిడియం.సీతయ్య, గొర్లె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించండి

### మంత్రి నిమ్మల రామానాయుడికి నేతల వినతి

వి.ఆర్.పురం,అక్టోబర్ 28,ప్రభాతవార్త



మండలంలోని పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా.నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల.రామానాయుడు కు వినతి పత్రం అందించారు. మంగళవారం వి.ఆర్.పురం టిడిపి నాయకుల బృందం అమరావతిలో పర్యటించారు. మంత్రి నిమ్మల.రామానాయుడును ఆయన ఛాంబర్ లో కలుసుకొని, మండలంలోని నిర్వాసితుల సమస్యలను వివరించారు. పోలవరం ప్రాజక్ట్ గిరిజనేతర నిర్వాసితులకు తిరుపూరు పరిసరాల్లో కోరుకున్నచోట 3 సెంట్లు ఇంటి స్థలం కల్పించి,ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని, కాలనీల్లో గుడి, బడి, స్మశాన వాటిక ఇతర మౌలిక వసతులన్నీ కల్పించాలని, 18 ఏళ్ళు నిండిన యువతి, యువకులకు 2022 కటాఫ్ డేట్ సవరించి, తాజా డేట్ ప్రకారంగా 18 ఏళ్ళు నిండిన యువతి, యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కల్పించాలని వారు వినతి పత్రంలో కోరారు. అదే విధంగా సర్వే జరగకుండా పెండింగ్ పడ్డ వి.ఆర్.పురంలో 35 గృహాలు, వి.ఆర్.పురం బీసీ కాలనీలో 220, రామవరం లో 104 గృహాలను వెంటనే సర్వేచేసి ప్రక్కన వ్యాల్యూ (ఇంటి విలువలు) పత్రాలను లబ్దిదారులకు అందివ్వాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాలకు పోలవరం ప్రాజెక్ట్ దాని అనుబంధం పరిశ్రమలలో 50% ఉద్యోగాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొర్రా.నరసింహారావు, ముత్యాల.సిద్దార్థ, కొట్ల.బాలయ్య, ముత్యాల.చంద్రశేఖర్ రావు, బొర్రా.సూరి, కాంగ్రెస్ నాయకులు సయ్యద్.సర్రాజ్, ముత్యాల.జలక్ష్మ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## రూ.3,15,23,000 పెన్షన్లు సొమ్ము మంజూరు

### కొయ్యూరు ఎంపీడీవో జేడివి ప్రసాద్ రావు

కొయ్యూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండలంలో 7,499 మంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్దిదారులకు గాను రూ.3,15,23,000 సొమ్ము మంజూరైనట్లు ఎంపీడీవో జేడీవి ప్రసాదరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31వ తేదీన పెన్షన్ సొమ్మును బ్యాంకుల నుంచి విత్ డ్రా చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించా మన్నారు. నవంబర్ 1వ తేదీ ఉదయం నుంచి లబ్దిదారులకు పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించామన్నారు. లబ్దిదారులందరూ ఇళ్ల వద్దే అందుబాటులో ఉండి, సకాలంలో పెన్షన్లు అందుకొని సహకరించాలని ఎంపీడీవో కోరారు.

## అప్రమత్తత అవసరం.. లేదంటే తప్పదు ప్రమాదం..!

### ప్రజలకు తుఫానుపై కొయ్యూరు సీఐ ఎస్ఐ అవగాహన



కొయ్యూరు అక్టోబర్ 28 ప్రభాతవార్త

మొంతా తుఫాను వలన ప్రజలు కచ్చితంగా అప్రమత్తంగా వ్యవహరించాలని, లేదంటే ముప్పు తప్పదని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ కిశోర్ వర్మ ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం తుఫాను వర్షంను సైతం లెక్కచేయకుండా వారు మండలంలోని చింతాలమ్మ తల్లి ఘాట్ రోడ్డు, పలు గ్రామాలలో గస్తీ తిరుగుతూ తుఫాను పరిస్థితిని గమనించారు. రాజేంద్రపాలెంలో ప్రజలతో మాట్లాడుతూ– తుఫాను వర్షాల పట్ల నిర్లక్ష్యం తగదని హితవు పలికారు. అనవసర పనులకు బయటకు రావద్దని, అవసరమైన పనులను వీలున్నంతమేర వాయిదా వేసుకోవాలని సూచించారు. చిన్నపిల్లలను, వృద్ధులను బయటకు పంపించరాదన్నారు. దౌనూరు సమీపంలో రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్టును తొలగింప చేశారు. ఆటో,జీపు యూనియన్లు అత్యవసర సమయాలలో ప్రజలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో పాడేరు పంచాయితీలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు

పాడేరు,అక్టోబర్28,ప్రభాతవార్త:



మొందా తుఫాన్ కారణం వల్ల పాడేరు మేజర్ పంచాయతీలో లోతట్టు ప్రాంతాల మెయిన్ రోడ్, గవర్నమెంట్ తల్లి పిల్ల హాస్పిటల్, ఫిష్ మార్కెట్, చాకలిపేట గ్రామాలు డ్రైనేజీల్లో వర్షపు నీరు నిలిచి పోకుండా,చెత్తా చెదారం పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీత పనులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు,పంచాయితీ ఈఓ రమేష్ మంగళవారం దగ్గరుండి పనులను పర్యవేక్షించారు.తుఫాన్ కారణంగా పాడేరు పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల్లో ఎక్కడా ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు.పంచాయితీ ప్రజలను అన్నివేళలా అందుబాటులో సచివాలయం సిబ్బందితో పాటు పారిశుద్ధ్య కార్మికులు అందుబాటులో ఉంటారని సుబ్బారావు తెలిపారు.భారీ వర్షం కురుస్తున్నా పట్టణ వీధుల్లో పారిశుద్ధ్యం లోపించకుండా..వర్షపు నీరు ఎక్కడా నిలిచిపోకుండా కార్మికులు అందుబాటులో ఉంచామని అత్యవసర పరిస్థితులను ఎదుర్కోడానికి సర్పంచ్ ఉషారాణి సచివాలయం సిబ్బందిని,పంచాయితీ కార్మికులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించడం జరిగిందనీ అయితే ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అత్యవసరం అయితే తప్పా ఇళ్ళ నుంచి బయటకు రావద్దని కోరినట్టు టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు పేర్కొన్నారు.

## నేటి మధ్యాహ్నం వరకు తుఫాను ప్రభావం..

### ప్రజలు ఇళ్లకు పరిమితం కావాలి -పూరి గుడెసలో ఉన్నవారికి పునరావాస కేంద్రానికి తరలింపు -జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు / హుకుంపేట, అక్టోబర్28,ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ ప్రభావం అక్టోబర్ 29(బుదవారం) మధ్యాహ్నం వరకు ఈ పరిస్థితి కొనసాగుతుందని, ప్రజలు ఇళ్లకు పరిమితం కావాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం తుఫాను ప్రభావ ప్రాంతాల పరిశీలనలో భాగంగా హుకుంపేట గడికించుమండ గ్రామాన్ని సందర్శించారు. పర్యటనలో కచ్చా ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను హుకుంపేట గడి కించుమండ సచివాలయంలో పునరావాసం కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ కుటుంబ సభ్యులతో మీకు స్లాబ్ గృహాలు లేవా అని అడగగా మాకు గృహాలు మంజూరూ చేయలేదని మహిళలు తెలిపారు. మీకు ఇళ్ళు మంజూరుకు సర్వే జరిగిందా అని కలెక్టర్ అడుగగా లేదని కాని మాకు ఇప్పుడు గృహం అవసరమన్నారు. తుఫాన్ ప్రభావంతో అక్టోబర్ 29 మధ్యాహ్నం వరకు అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు ఇళ్లకు పరిమితం కావాలని, పిల్లలను ఇంటి నుండి బయటకు రాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సచివాలయంలో పునరావాస కేంద్రంలో ఉంటున్న వారికి మంచి ఆహారము, త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ ఆర్డీఓ లోకేశ్వరరావు, రెవెన్యూ, సచివాలయ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## తుపాన్ ప్రభావంలో పడిపోయిన చెట్లు..నేలకొరిగిన ప్రత్తి పంట..

రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త



తుపాన్ వల్ల లబ్బర్తి.. అనంతగిరి గ్రామాలు మధ్య రహదారిపై పడిన భారీ చెట్టును మంగళవారం పడింది. సమాచారం తెలిసిన వెంటనే రాజవొమ్మంగి సి. ఐ గౌరీశంకర్, ఎస్.ఐ.శివకుమార్ వారి పర్యవేక్షణలో స్థానికులు సహకారం తొలగించారు. రాజవొమ్మంగి మండల కేంద్రం నుండి అడ్డతీగల మండల కేంద్రానికి 15 గ్రామాలు మీదుగా వెళ్ళడానికి ఈ రహదారి పై నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. శరభవరం పంచాయితీ వనకరాయి గ్రామంలో పప్పుల పకీరయ్య మేకలపాకపై పెద్ద చింతచెట్టు పడడటంతో ప్రమాదంలో ఒక్క మేక చనిపోయిందని మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు అన్నారు. స్థానికులు సహాకారంతో చెట్టును తొలగించినట్లు కార్యదర్శి శివ తెలిపారు. శరభవరం కాలనీ అప్పన్నపాలెం గ్రామాలు మధ్య చెట్టు పడటంతో తొలగించామని కార్యదర్శి శివ అన్నారు. తుపాన్ ప్రభావంతో ఈదురు గాలులుతో కురిసిన వర్షం వల్ల కింద్ర కాలనీ గ్రామానికి చెందిన ముగ్గురు గిరిజన రైతుల ప్రత్తి పంట పంట పడిపోయింది. కాయదశలో పడిపోవడం వల్ల ఇప్పటి వరకూ ఎకరానికి రూ. 50 వేలు పంట నష్ట పోయామని రైతులు దేవుడమ్మ, అప్పారావు, దేవుడు రైతులు అంటున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రాజేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి శివ, వీఆర్వో కనిగిరి మురళీకృష్ణ, సచివాలయ సిబ్బంది శ్రీకాంత్, సంధ్య, కిరణ్ కుమార్, బేబీ పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

### ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యత



పాడేరు,అక్టోబర్28,ప్రభాతవార్త

మొంథా తుఫాన్ దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌నీ సందర్శించారు. ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. పల్లపు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో ఆహారం త్రాగునీరు మందులు మరియు ఇతర నిత్యవసరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. తుఫాను పరిస్థితి పై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సకాలంలో సమాచారా అందించాలని తెలిపారు. అత్యవసర సహాయం కోసం ఫిషింగ్ బోట్లను జెసిబిలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అధికారులందరూ మరియు కంట్రోల్ రూమ్ సిబ్బంది 24×7 అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఊహాగానాలు లేదా పుకార్లు నమ్మవద్దని కోరారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. ఎమర్జెన్సీ కోసం టార్చ్ లైట్లు కొవ్వొత్తులు మరియు బ్యాటరీలను సిద్ధంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఆర్డిఓ లోకేశ్వరరావు, డిఆర్ఓ కే పద్మలత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్‌తో అల్లూరి జిల్లా స్తంభించిన జనజీవనం

పాడేరు,అక్టోబర్28, ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ ప్రభావంతో అల్లూరి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.దీంతో జిల్లాలో అన్ని మండలాల్లో జనజీవనం స్తంభించి పోయింది. జిల్లాలో ఉన్న ప్రధాన ఘాట్ రోడ్లో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వాహనాలు రాకపోకలు అధికారులు నిలిపివేశారు. తుఫాన్ ప్రభావంతో ఘాట్‌లో చెట్టు కొమ్మలు పడత్తో పాటు కొండ వాగుల్లో నుంచి వర్షపు నీరు ఘాట్ రోడ్లపైకి ఉద్రిక్తంగా ప్రవహించడంతో ప్రమదకరంగా మారాయి.గత రెండు రోజులు అల్లూరి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో రహదారులన్నీ జలమయంగా మారాయి.తుఫాన్ కారణంగా పంటపొలాల్లోకి వర్షపు నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.అలాగే ఏజెన్సీలో ఉన్న ప్రధాన గెడ్డలు,వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మత్యగెడ్డ,రాళ్లగెడ్డ,అద్దుమండ తదితర గెడ్డలు ప్రమాద కారణంగా ఉద్రిక్తం గా ప్రవహిస్తున్నాయి.మన్యంలో పలు చోట్ల రహదారులకు,వంతెనలను వర్షం కారణంగా దెబ్బ తిన్నట్టు సమాచారం.అలాగే పలు చోట్ల ఇల్లు దెబ్బ తిన్నట్టు తెలుస్తోంది.

### తప్పిన ప్రమాదం..

పాడేరు మండలం నందిగరువు వద్ద తుఫాన్ ప్రభావంతో గ్రామంలో ఉన్న భారీ వృక్షం నేలకొరిగింది.ఐతే చుట్టు ప్రక్కల ఇల్లులు ఉన్నా ఆ చెట్టు ఖాళీ ప్రదేశంలో కూలడంతో ఎటువంటి నష్టం వాటిల్ల లేదు.చెట్టు కుల్చుతున్న సమయంలో ఆ చెట్టు ఇళ్ళపై పడుతుందే మోనని గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. దీంతో భారీ వృక్షం ఖాళీ ప్రదేశంలో కూలడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. అల్లూరి జిల్లాలో మాత్రం మొంథా తుఫాన్ ప్రభావంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో ఎటువంటి విపత్కులనైనా ఎదుర్కోడానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, పీఓ శ్రీ పూజ పర్యవేక్షిస్తూ యంత్రాంగాన్ని సిద్ధం చేశారు.

## మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

హుకుంపేట, అక్టోబరు 28,ప్రభాతవార్త



మొంథా తుఫాను నేపథ్యంలో హుకుంపేట మండలం లో మంగళవారం కలెక్టర్ దినేష్ కుమార్ సుడిగాలి పర్యటన చేశారు. ఉదృతంగా బ్రిడ్జిల పై ప్రవహిస్తున్న గెడ్డలను నేరుగా సందర్శించి ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా 24 గంటలు పోలీసు అధికారులు అలాగే రెవెన్యూ అధికారులు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తుఫాను ప్రభావిత ప్రాంతాలన్నీ అప్రమత్తం చేయడం జరిగిందని తుఫాను కారణంగా ఎటువంటి విపత్తులు ఎదురైన ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తుఫాను తీవ్రత ఇంకా పెరిగే అవకాశం ఉందని ప్రజలు తమ అత్యవసర పనుల నిమిత్తం బయటకు రావాలి తప్ప అనవసరంగా ఇల్లు వదిలి బయటకు రావద్దని కోరారు. మండల కేంద్రానికి సమీపానగల గడిపించమండ గ్రామాలలో కచ్చ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను గ్రామ సచివాలయాలంలో పునరావసం కల్పిస్తున్న ప్రజలతో ఆయన మాట్లాడారు. మీకు స్లాబ్ ఇల్లులు లేవా అని ప్రశ్నించగా మాకు గృహాలు మంజూరు చేయలేదని మహిళలు సమాధాన మిచ్చారు. కేంద్రాలలో పునరావసం పొందుతున్న ప్రజలకు మంచి ఆహారం త్రాగునీరు మౌలిక సదుపాయలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో ఎటువంటి చిన్న నష్టం కూడా వాటిల కుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్త తీసుకోవాలని ప్రమాదాలు జరిగిన వెంబటే తమకు తెలియపరచాలని అధికారులు కోరారు. జిల్లాలో ఎటువంటి సంఘటనలు జరిగిన టోల్ ఫ్రీ నెంబర్778029281 సమాచారం అందించాలన్నారు. ఇంచార్జ్ ఆర్ డి ఓ లోకేశ్వరరావు రెవిన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కచ్చా (మట్టి) గృహాలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించండి

### ప్రతి రెండు గంటలకు నివేదికలు అందజేయాలి-ముంపు ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించండి -జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు,అక్టోబర్ 28,ప్రభాతవార్త:

మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో ఎక్కడ ఎంత చిన్న సమస్య అయినా మా దృష్టికి తేవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లాలో మొంథా తుపానుకు సంబంధించి సంబంధిత అధికారుకారులతో టెలికాన్ఫెరెన్స్ నిర్వహించారు. జిల్లాలో పడుతున్న వర్షలపై జరిగిన నష్టాలపై సమీక్షించారు. అందరు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ముంపు ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ముందస్తు చర్యలను పర్యవేక్షించాలని అందులో కచ్చా (మట్టి) గృహాలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలాన్నారు. రహదారులపై చెట్లు, కొమ్మలు విరిగి పడిన తక్షణమే వాటిని తొలగించి అంతరాయం లేకుండా చూడాలన్నారు. రాత్రి వేళల్లో రహదారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్ల అలెర్ట్ చేయాలన్నారు. గ్రామంలో ఏదైనా జరిగితే వెంటనే గుర్తించి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతి పని ముందుకు వెళ్లేలా చూడాలని ఆదేశించారు. చెట్లు పడడం ఆపగలిగితే విజయం సాధించినట్లేనని, కావున అటువంటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. చెట్లు పడి విద్యుత్ తీగలు తెగిపోయాయన్న సమస్య ఉండరాదని అన్నారు. విస్తృత వర్షాలు కురిసిన సమయంలో విద్యుత్ వినియోగంపై గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఎటువంటి ప్రయాణాలు చేయరాదని, ప్రతి రెండు గంటలకి ఒకసారి సమాచారం అందజేయాలనీ జిల్లా కలెక్టర్‌ను కోరారు. అంబులెన్సులు, మందులు అందుబాటులో ఉండాలన్నారు. అలాగే జనరేటర్లు, డీజిల్, విద్యుత్ స్తంభాలు, ఇసుక బస్తాలు అవసరం అనుకునే ప్రాంతాలకు ముందుగా తరలించాలన్నారు.అలాగే తీసుకున్న చర్యలను వెంటవెంటనే గూగుల్ షీట్లో అప్లోడ్ చేయాలన్నారు. పురాతన, శిదిల భవనాలను గుర్తించి, ఎవరూ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తహసిల్దార్లు వీఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఒక్కరు తప్పు చేసినా అందరికీ చెడ్డ పేరు వస్తుందనే సంగతిని గుర్తెరిగి ప్రతీ ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. త్రాగునీరు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల మీద అవగాహన కల్పించాలన్నారు. నిత్యావసర సరుకులు పంపిణీకి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆర్. డబ్ల్యూ.ఎస్ చేపట్టిన పనులను అడిగి తెలుసుకున్న ఆయన అన్ని ట్యాంకులు నీటితో నింపి ఉంచాలని, ఎటువంటి లీకులు లేకుండా చూసుకోవాలన్నారు. వసతి గృహాల్లో, పాఠశాలల్లో వాటర్ ట్యాంక్ నింపుకొని ఉంచాలన్నారు. తుఫాను ప్రభావం తగ్గేవరకు వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు విద్యార్థినిలు బయటకు రాకూడదని సూచించారు. జిల్లాలో ఎటువంటి పశు నష్టం జరగరాదని, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉండాలని చెప్పారు. డ్రైన్స్ అన్ని క్లీన్‌గా ఉండాలని, ఎక్కడా ఎటువంటి సమస్య రాకూడదని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ మహిళా పోలీసులు సచివాలయాల్లో అందుబాటులో ఉన్నారన్నారు. మహిళా పోలీసులు పనిచేసే కేంద్రంలో ఉండాలని ఆదేశించారు. సచివాలయ పరిధిలో జరిగే విషయాలను ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలన్నారు. పాఠశాలకు సెలవులు ప్రకటించారని, వసతి గృహాల్లో పిల్లలు ఉన్నందున పలు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వాగుల వద్దకు వెళ్లి స్టీల్స్ తీసుకోవడం, ఫోటోలు తీసుకోవడం నియంత్రించాలన్నారు ఈ టెలికాన్ఫరెన్స్లో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్లు, మండల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తాసిల్దార్లు ఉన్నారు.

## తుపాన్‌లో పంటలు పరిరక్షణకు రైతులు జాగ్రత్తలను పాటించాలి: ఏఓ చక్రధర్

రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త



తుపాన్ ప్రభావం వల్ల వరి, ప్రత్తి పంటలకు జరిగే నష్టాల నివారణకు తగు జాగ్రత్తలను పాటించాలని మండల వ్యవసాయాధికారి చక్రధర్ తెలియజేస్తున్నారు. గ్రామాల్లో అవగాహన సదస్సులను రైతులతో నిర్వహించారు. వరి కంకులు యెర్పడే దశలో ఉన్న రీత్యా అధిక వర్షాలు పడిన యడల, రైతులు ముఖ్యమైన తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. పొలంలో ముందుగ నీరు నిలబడకుండా నీరు బయటకి పోయేలా బోదెలు ఏర్పటు చేసుకోవాలన్నారు. నీరు అంత బయటికి పోయిన తరువాత బూస్టర్ డోస్‌గా 20కిలోల యూరియా, 20కిలోల పొటాష్‌ను ఒక ఎకరంలో వేయాలన్నారు. తెగుళ్ల ఉధృతి పెరగకుండా ఎకరాకు 200యం. ఎల్ ప్రొపికోనజోల్ మంధును 200 లీటర్లు నీటిలో కలుపుకుని పిచికారి చేయాలన్నారు. ప్రత్తి పంటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.నీరు పంట పొలాల నుండి బయటికి పోయే విధంగా కాలవలు తీసి, 20 కిలోలు యూరియా 15 కిలోల పొటాష్ ఒక ఎకరం పొలంకు వేయాలన్నారు. పూత, పింధే, కాయ రాలుట నివారణానికి నాఫ్థిలిన్ అసిటిక్ ఆమ్లం ఒక యం.ఎల్ మందును4.5 లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. అధిక వర్షాలు వలన పైరులో మెగ్నిషియం లోపం వల్ల ఆకులు ఎర్రబడి ఎండి రాలిపోతాయ న్నారు. నివారణకై మేగ్నిషియం సల్ఫేట్ 10గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. కాయ కుళ్ళి తెగులు, ఆకు మచ్చ తెగులు నివారనకై 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్‌ను ఒక లీటర్ నీతిలో కలిపి పిచికారి చేయాలన్నారు. సచివాలయ వ్యవసాయ సహాయకులు సలహాలు ప్రకారం చేయాలన్నారు.

## తుపాన్ గాలులతో పడిపోయిన విద్యుత్ స్తంభం..

### మరొక చోట నాలుగు స్తంబాలు..విద్యుత్ లైన్ పై పడ్డ చెట్టు




రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త

తుపాన్‌లో ఈదురుగాలుల వల్ల మంగళవారం చికిలింత పంచాయితీ దుర్గానగర్ గ్రామ సమీపంలో విద్యుత్ స్తంభం పడిపోయింది. దీనివల్ల చికిలింత, వంచంగి, మారేడుబాక పంచాయితీల్లో గల 13 గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సిబ్బంది విద్యుత్ పునరుద్దరణకు ఏర్పాట్లు చేసారు. రాజవొమ్మంగి పంచాయితీ వయ్యాడలో నాలుగు విద్యుత్ స్తంబాలు పడిపోయాయి. చీకట్లో విద్యుత్ పునరుద్దరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. గడుఓకుర్తి పంచాయితీ బోనంగిపాలెం గ్రామ సమీపంలో విద్యుత్ లైన్‌పై చెట్టు పడటంతో సిబ్బంది తొలగించి మూడు గ్రామాలకు విద్యుత్ వచ్చేలా చేశారు. దూసరపాము.. లబ్బర్తి జంక్షన్ వద్ద 150 మీటర్లు విద్యుత్ లైన్ తెగిపోవడంతో తిరిగి ఏర్పాటు చేశారు. ఈదురు గాలులతో వర్షం కురుస్తున్నప్పటికీ తమ సిబ్బంది విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించారని ఇన్‌ఛార్జి ఏ.ఇ కె. అబ్బాయిదొర తెలిపారు.

## ఆ విద్యుత్ సిబ్బందికి హాట్సాఫ్..!

### జోరు తుఫాను వానలోనూ విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు

కొయ్యూరు,అక్టోబర్ 28, ప్రభాతవార్త



కుర్చీలో కూర్చుని చేసే ఉద్యోగాన్ని కూడా ఎంతో భారంగా భావించే కొంతమంది ఉన్న ఈ రోజుల్లో తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యుత్ సరఫరా పునరుద్ధరణే తమ లక్ష్యం, అందులో చేయడం ఎటువంటి నిర్లక్ష్యం అనే రీతిలో వ్యవహరించిన కొయ్యూరు విద్యుత్ శాఖ సిబ్బందికి నిజంగా హాట్సాఫ్ చేయాల్సిందే. మోంథ తుఫాను ప్రభావంతో సోమవారం నుండి మండల కేంద్రంమండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. అయితే మధ్య మధ్యలో ఈదురు గాలులకు కొన్నిచోట్ల విద్యుత్ వైర్లు తెగిపోవడం, మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవడం జరగడంతో విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. అయితే విద్యుత్ సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా వానలోనూ పునరుద్ధరణ పనులు చేపట్టడం వినియోగదారులను విస్మయానికి యానికి గురిచేసింది. దీనితో సేవా భావంతో కూడిన విద్యుత్ సిబ్బంది విధి నిర్వహణకు పలువురు హాట్సాఫ్ అంటున్నారు.



## నాలుగు బస్సు సర్వీసులు రద్దు.. ఏలేశ్వరం డి.ఎం.సత్యనారాయణ

రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త

తుపాన్ వల్ల అల్లూరి, అనకాపల్లి జిల్లాల వైపు రాత్రివేళల్లో వెళ్లే నాలుగు బస్సు సర్వీసులను మంగళవారం నిలుపుదల చేయడం జరిగిందని ఏలేశ్వరం డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఉదయాన్నే వచ్చే బస్సులు రావని, ప్రయాణికులు గమనించాలన్నారు.



## ఇంటిపై కూలిన చింత వృక్షం

### సకాలంలో స్పందించిన జీ.కే వీధి ఎస్ఐ సురేష్

గూడెం కొత్త వీధి, అక్టోబర్ 28 (ప్రభాతవార్త)

మండలంలోని రింతాడ పంచాయితీ పరిధి లోని పనసలొద్దీ గ్రామంలో కొర్ర పెద్దమ్మి,పండన్న నివాసంపై మంగళవారం పెద్ద ప్రమాదం తప్పింది.కొర్ర పెద్దమ్మి, పండన్న ఇంటిపై భారీ చింత చెట్టు ఒక్కసారిగా వీదురు గాలులకు విరిగిపడి కూలడంతో ఆ ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చెట్టు కూలిన సమయంలో ఇంటిలో చిన్నపిల్లలు, మహిళలు ఉండటం ఆందోళన కలిగించింది.అదృష్టవశాత్తూ ప్రాణ నష్టం జరగకపోవడం స్థానికులకు ఊరట నిచ్చింది.సమాచారం అందుకున్న వెంటనే జీ.కే వీధి ఎస్సై కే.సురేష్ సిబ్బందితో పాటు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గ్రామస్తుల సహకారంతో చెట్టును తొలగించే పనిలోనిమగ్న మయ్యారు. భారీగా కొమ్మలు ఇంటిలోకి చొచ్చుకుపోవడంతో గృహోపకరణాలకు కొంత నష్టం జరిగినట్లు తెలుస్తోంది. సిబ్బంది కష్టపడి చెట్టును పూర్తిగా తొలగించి కుటుంబాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు.ఎస్సై సురేష్ మాట్లాడుతూ గ్రామంలో పాత చెట్లు, వర్షాల నేపథ్యంలో బలహీనపడ్డ వృక్షాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా ఇలాంటి చెట్లు గమనించిన వెంటనే గ్రామ పెద్దలు, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామస్తులు మాట్లాడుతూ పిలిచిన వెంటనే గ్రామానికి చేరుకుని సహాయం చేసిన పోలీసుల సేవాభావం అభినందనీయం. సమయానికి స్పందించకపోతే పెద్ద ప్రమాదమే జరిగేదని ప్రశంసల వర్షం కురిపించారు. ఈ ఘటనతో గ్రామంలోని ఇతర కుటుంబాలు కూడా తమ ఇళ్ల చుట్టుపక్కల ఉన్న పెద్ద చెట్లను పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

## తుఫాన్ ప్రభావంతో వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

గూడెం కొత్తవీధి,అక్టోబర్ 29(ప్రభాతవార్త)



మండలంలోని"మొంథా తుఫాన్" ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం ఎడిఆర్ అప్పలస్వామి, సహాయ వ్యవసాయ సంచాలకులు బి.తిరుమల రావు,మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు,చింతపల్లి అధికారి మధుసూదన్ రావు గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ, అసరాడ, ఏబులం గ్రామాల్లోని వరి పొలాలను పరిశీలించారు.అధిక వర్షాల కారణంగా నీటిని తొలగించేందుకు చిన్న కాలువలు ఏర్పాటు చేయాలని, మానిపండు తెగులు నివారణకు ప్రొపికోనాజోల్ మందు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. అలాగే ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన కింద పప్పు ధాన్య పంటలైన మినుముల విత్తనాలను ఉచితంగా అందజేస్తామని అధికారులు తెలిపారు.

## అరకు ఘాట్ రోడ్డుపై మొంథా తుఫాన్ ప్రభావం

### వర్షపు నీటితో నిండిపోయిన ఘాట్ రోడ్డు - ఉధృతంగా ప్రవహిస్తున్న జలపాతాలు

అరకులోయ, అక్టోబర్ 28, ప్రభాత వార్త



అరకు ఘాట్ రోడ్డు పై మొంథా తుఫాన్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. తుఫాన్ ప్రభావంతో అరకు లోయ నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురి సింది. రోజంతా కురిసిన భారీ వర్షం కారణంగా అరకు ఘాట్ రోడ్ వర్షపు నీటితో నిండిపోయింది. అలాగే ఘాట్ రోడ్డులోని జలపాతాలు ఉధృతంగా ప్రవహించాయి. దీంతో ఘాట్ రోడ్‌లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇదిలా ఉండగా మొంథా తుఫాన్ వలన ఎటువంటి నష్టం జరగకుండా ఉండేందుకుగాను ముం దస్తు చర్యల్లో భాగంగా అధికారులు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా అరకలోయలోని ప్రముఖ సందర్శిత ప్రాంతాలైన గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యాన వన కేంద్రం, డుంబ్రిగుడ చాపరాయి జలపాతం, బొర్రా గుహలుతో పాటు జలపాతల సందర్శనను అధికారులు నిలిపివేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా కిరండోల్ - కొత్తవలస (కె కె) లైన్‌లో నడిచే పాసింజర్, ఎక్స్ ప్రెస్ రైళ్ల సర్వీస్ లను నిలిపి వేస్తున్నట్లు రైల్వే శాఖ అధికారులు ప్రకటించారు.

## అన్నవర దేవస్థానంలో అల్లూరి జిల్లా వాసులు భజనలు

రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాత వార్త




అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో కార్తీక మాసం సందర్భంగా ఏడవ రోజు సప్తాహ మహోత్సవం నేపథ్యంలో నిర్వహించిన భజనా కార్యక్రమంలో. అల్లూరి జిల్లా వాసులు భజనలు చేశారు. రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామానికి చెందిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జున భజన మండలి వారు మంగళవారం ఉదయం ఆరు గంటలు నుండి ఎనిమిది గంటలు వరకూ చేసారు. అన్నమయ్య కళా క్షేత్రం అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు రచయిత యల్లపు ఈశ్వరరావు గసమన్వయకర్త నక్కా గోవిందు కమిటీ సభ్యులు సుంకర సత్తిబాబు, పొన్నాడ సూరిబాబు, మీనవల్లి రాజబాబు, అడపా సాయికృష్ణ, ఆవురుపల్లి మల్లిఖార్జున, నక్కా అర్జున్ పాల్గొని భజనలు చేశారు.

## దారకొండ పంచాయతీ నూతన వైసీపీ కమిటీ ఎన్నిక

గూడెం కొత్తవీధి,అక్టోబర్ 28,ప్రభాతవార్త



మండలంలోని దారకొండ పంచాయతీ దారకొండ గ్రామంలో జీ.కే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వ ర్యంలో దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు అధ్యక్షతన సోమవారం దారకొండ పంచాయితీ దారకొండ గ్రామంలో "వైఎస్ఆర్సీపీ నూతన పంచాయితీ కమిటీల ఎన్నిక" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దారకొండ పంచాయితీ పార్టీ అధ్యక్షులుగా పిల్ల నాగ వెంకట సత్య నారాయణను నియమించడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా రెడ్డి ఆనంద రావులను,ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింది, అనంతరం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు నిరసన గా "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, వైసీపీ పార్టీ ని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసి 2029 లో జగన్ మోహన్ రెడ్డిని రెండో సారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది అని, ఏమైన సమస్యల పైనే తమ దృష్టికి తెచ్చినట్లు అయితే పార్టీ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు దృష్టిలో ఉంచి పరిష్కారం చేయిస్తామని కార్యకర్తలకు భరోసా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మాడి రామన్న,లక్కవరపుపేట ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటి బాబు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ రావు,నాయకులు వంతల చిట్టి బాబు,పోతురాజు జగన్నాథం, మత్స్య రాస గజపతి రాజు, కొట్టెక్కి ప్రసాద్, కిముడు రాంబాబు, పాంగి ప్రహ్లాదు, రౌతుల రాంబాబు, సెట్టి సత్తి బాబు, దారబాబు, పరమేష్, మరియు పలు గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను సందర్శించిన ఐటీడీఏ పీవో శ్రీ పూజ


అనంతగిరి, అక్టోబర్ 28 ,ప్రభాతవార్త



అనంతగిరి మండలంలోని బొర్ర పంచాయితీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని శ్రీ పూజ అరకు శాసనసభ్యులు రేగం మత్యలింగంతో కలిసి మంగళవారం సందర్శించారు. అనంతరం చప్పిడి వద్ద వంట్లమామిడి గిరిజనులతో మాట్లాడి, ధైర్యం చెప్పారు. సోమవారం రాత్రి కొనాపురం పంచాయితీ వంట్ల మామిడి గ్రామం మట్టి దిబ్బలు జారిపడిన నేపథ్యంలో చప్పిడి వద్ద పునరావాసం కల్పించారు. అనంతరం చప్పిడి గ్రామానికి చేరుకుని, కొండను ఆనుకొని ఉన్న ఓ వీధికి చెందిన 15 కుటుంబాల గిరిజనులను బొర్ర పునరావస కేంద్రాలకు తరలివెళ్లాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, తహసీల్దార్ వీరభద్ర చారి, సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృత సభ్యుడి కుటుంబానికి మా తోట మాక్స్ సొసైటీ ఆర్థిక సాయం

గూడెం కొత్తవీధి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని ఇటీవల పెంటపాడు బ్రిడ్జి సమీపంలో జరిగిన బైక్ ప్రమాదం లో మృతి చెందిన సురవరం గ్రామానికి చెందిన వానిరెడ్డి దావీదు రెడ్డి కుటుంబానికి శ్రీ మహిళా మా తోట మాక్స్ సొసైటీ తరఫున ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. చింతపల్లి మా తోట సొసైటీ మేనేజర్ జల్లి బాబు రావు దహన ఖర్చుల నిమిత్తం కుటుంబానికి ₹5,000 రూపాయలు అందజేశారు.మరణానికి కొద్ది రోజుల ముందే దావీదు రెడ్డికి కాఫీ తోటల్లో వీడింగ్ పనులు చేపట్టేందుకు ₹70,000 లోన్ మంజూరు చేసినట్లు తెలిపారు.మానవతా దృక్పథంతో సొసైటీ నిబంధనల ప్రకారం, దావీదు చెల్లించవలసిన ₹63,000 బాకీ రుణాన్ని సీఈవో నెల్లూరు వెంకట సత్యనారాయణ మాఫీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.దావీదు రెడ్డి భార్య జ్యోతికి నామినీగా ఈ నగదు సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ ఎల్ల,సుబ్బారావు, డైరెక్టర్ బుంటి ఈశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఆఫీస్ అసిస్టెంట్ బి.పుణ్యవతి, సురవరం గ్రామస్తులు,మాక్స్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్తులు సొసైటీ మానవతా దృక్పథాన్ని అభినందించారు.



## కెకె లైన్‌లో కొండచరియాలు పడి రైలు నిలిపివేత

అనంతగిరి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఇటివల కురుస్తున్న భారీ తుపాన్ కారణంగా కొత్తవలస కిరోండోల్ రైల్ మార్గం మధ్య బొర్ర చిమిడిపల్లి 66 కిలోమీటర్లు దగ్గర కొండచరియలు విరిగిపడి రైలు పట్టాలపైన కొండ వాగు ప్రవహిస్తోంది తుపాన్ కారణంగా రైల్వే అధికారులు ముందుగానే అప్రమత్తమై రైలు రాకపోకలు నిలిపివేశారు విరిగిపడిన కొండ చరియలు తొలగించడానికి రైల్వే అధికారులు చర్యలు చేపట్టారు.

## తుపాన్ వల్ల 54 మంది గర్భిణీలను ఆసుపత్రులకు తరలింపు..

### అడిషినల్ డి.ఎం. అండ్ హెచ్. ఓ డా.సరిత



రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త

తుపాన్ నేపథ్యంలో ఈనెలలో ప్రసావానికి సిద్ధంగా ఉన్న 54 మంది గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రులకు. మంగళవారం చేర్చడం జరిగిందని రంపచోడవరం అడిషినల్ డి.యం. అండ్ హెచ్.ఓ డా.సరిత తెలిపారు. వారిలో 14 మందిని పి. హెచ్. సిలు, ఐదుగురుని సి.హెచ్.సి ఆసుపత్రులు, 33 మందిని రంపచోడవరం ఏరియా ఆసుపత్రుల్లో చేర్చడం జరిగిందన్నారు. అన్ని పి.హెచ్.సిల్లో వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు.

## అప్రమత్తమైన అధికార యంత్రాంగం.. గ్రామాల్లో విస్తృతంగా పర్యటనలు!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మొంథా తుఫాను సహాయక చర్యల్లో భాగంగా మండల స్థాయి అధికారుల బృందం ఆ గ్రామాల్లో ఉన్న ప్రజాప్రతినిధులతో కలిసి పెద్ద ఎత్తున సహాయక చర్యలు నిమగ్నమయ్యారు ప్రధానంగా ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో కే.చలపతిరావులతోపాటు పలువురు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బందితో కలిసి ఎక్కడ ఎటువంటి పరిస్థితి ఎదురు కాకుండా అటు ప్రజలను అప్రమత్తం చేస్తూ ఇటు అధికారులు కూడా కంటిమీద కునుకు లేకుండా అప్రమత్త మవుతున్నారు. ఎప్పటికప్పుడు హెల్ప్ సెంటర్ కు వచ్చిన వివరాలను సేకరిస్తూ ఆయా గ్రామాల్లో ఉన్న సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. శిధిలావస్థలో ఉన్న గృహాల్లో ఏ ఒక్కరు ఉండకుండా చర్యలు చేపట్టడమే కాకుండా తీర ప్రాంతంలో ఉన్నవారికి పలు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు అవగాహన కల్పించారు. మండలంలోని రాజయ్యపేటతో పాటు పెద్ద తీనార్ల, బోయపాడు, డిఎల్ పురం, బంగారమ్మపేట, తదితర ప్రాంతాల్లో అధికారులు పర్యటిస్తూ అక్కడ పరిస్థితులు అడిగి తెలుసుకుని సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు .పెద్ద తీనార్ల గ్రామంలో నిర్వాసితులకు భోజనాలు ఏర్పాట్లు చేశారు. దగ్గరుండి అధికారులు అక్కడున్న ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, జిల్లా మత్స్యకార నాయకులు గోసల చిన్న తాతారావు, లతోపాటు పలువురు నాయకులతో కలిసి సహాయ చర్యల్లో పాల్గొని వడ్డించారు. ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు ,తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తి ,మండల స్థాయి అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించడంతోపాటు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని, ప్రజలు సహకరించాలని కోరారు. చందనాడతోపాటు ఆయా గ్రామాల్లో తుఫాన్ సెంటర్లు వద్ద ఏర్పాటుచేసిన సైక్లోన్ రిలీఫ్ సెంటర్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాజయ్యపేట గ్రామంలో తుఫాను బాధితులకు ఏర్పాటు చేసిన భోజనాలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సచివాలయ సిబ్బంది విధులకు డుమ్మా కొడితే కఠిన చర్యలు తీసుకుంటామని నక్కపల్లి ఎంపీడీవో సీతారామరాజు హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం నక్కపల్లి మండలం అమలాపురం తుఫాను రక్షిత భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సహాయక చర్యలను సకాలంలో చేపట్టాలని అక్కడ ఉన్న సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ రక్షిత కేంద్రం వద్ద ఉండాలని, విధులకు గైరాజర్ కాకూడదని సూచించారు. గ్రామాల్లో ముందస్తు పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని ఎక్కడ కూడా కాలవల్లో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకున్నారు. వారితోపాటు మండల టిడిపి అధ్యక్షులు లక్ష్మణరావు, కార్యదర్శి కొప్పిశెట్టి చిట్టిబాబు, ఆర్ ఐ రవి ,టిడిపి నాయకుడు సింహాద్రి ,పంచాయతీ కార్యదర్శులు సత్యం ,చిన్నం నాయుడు ,పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు, వీఆర్వోలు ఉన్నారు.

## తుఫాను సహాయక చర్యల్లో టిడిపి నాయకులు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాల్లో చేరుతున్న వర్షపు నీరును కింది ప్రాంతానికి తరలించే విషయంలో గ్రామస్తులతో పాటు సహాయక చర్యల్లో పలువురు టిడిపి నాయకులు నిమగ్నం అవు తున్నారు. మండలంలోని ఉపమాక శివారు మన బాల వాణిపాలెంలో కింది ప్రాంతానికి మీరు వెళ్ళకపోవడంతో పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, కూటమి నాయకులు పాము గణేష్, జి. సత్తిబాబు లు కలిసి మీరు కిందికి పోయేటట్లు చర్యలు చేపట్టారు. వారితో పాటు పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్, వీఆర్వో కామరాజు ఉన్నారు.

## మొంథా తుఫాన్ తాకిడికి కోతకు గురవుతున్న తీర ప్రాంత గ్రామాలు

### వెంటనే స్పందించిన తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు -సముద్రం ఒడ్డున ఉన్న బోటులను జెసిబి సహాయంతో సురక్షిత స్థలంలోకి తరలింపు

పాయకరావుపేట,అక్టోబర్ 28, ప్రభాతవార్త



పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రం కావడంతో మండలంలోని రెండు మత్స్యకార గ్రామాల్లో సముద్ర తీరం మంగళ వారం తీవ్ర కోతకు గురైంది. ఈ విషయం తెలిసిన స్థానిక తహసిల్దార్ ఎస్ ఏమహేశ్వర రావు వెంటనే స్పందించి రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. మండలంలోని పాల్మన్ పేట,వెంకటనగరం మత్స్యకారుల బోట్లు చేపల వేట అనంతరం ఆయా గ్రామాల సముద్రం తీరం పక్కన సంబంధిత మత్స్యకారులు భద్రపరుస్తూ ఉంటారు.తుఫాన్ ప్రభావం నేపథ్యంలో భారీ వర్షాలు కురవడంతో బోట్లు సమీపంలోని తీరం కోతకు గురికావడంతో ఈ విషయాన్ని బాదిత మత్స్యకారులు సహా ఆ గ్రామాల ప్రజాప్రతినిధులు మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్థానిక తహసిల్దార్ మహేశ్వరరావు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ దృష్టికి తీసుకెళ్లిన మీదట స్పందించిన ఆమె బోట్లను రక్షించాలని తహసిల్దార్ మహేశ్వరరావు ను ఆదేశించారు.వెంటనే తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు ఉన్నఫలంగా రెవెన్యూ సిబ్బందితో కలిసి కోతకు గురైన పాల్మన్ పేట,వెంకటనగరం తీర ప్రాంత గ్రామాలకు తరలివెళ్లి వెళ్లారు. అక్కడ మత్స్యకారులతో చర్చించిన మీదట వెంటనే జెసిబిని రప్పించి సముద్రం ఒడ్డున ఉన్న బోటులను జెసిబి సహాయంతో సురక్షిత స్థలంలోకి తరలింపు ప్రక్రియ చేపట్టారు.తహసిల్దార్ మహేశ్వరరావు సమాచారం తెలిసిన వెంటనే స్పందించడంతో రెండు మత్స్యకర గ్రామాల్లో ఉన్న సుమారు 40 వరకు చాపల వేటకు ఉపకరించే బోట్లను రక్షించినట్లయింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందులో భాగంగా తాహసిల్దార్ మహేశ్వరరావు తుఫాన్ ప్రభావిత తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో పర్యటించి తుఫాన్ ను ఎదుర్కొనేందుకు భద్రత చర్యలపై మత్స్యకారులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ టి. త్రినాథ్, వీఆర్వో సహా రెవిన్యూ సిబ్బంది,పాల్మన్ పేట, వెంకటనగరం తదితర గ్రామాల ప్రజా ప్రతినిధులు, మత్స్యకార నాయకులు అశోక్ సహా మత్స్యకారులు పలువురు పాల్గొన్నారు.

## తుఫాను పరిస్థితులపై చర్చ!

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



తుఫాను కారణంగా కుడుస్తున్న భారీ వర్షాలకు మత్స్యకార గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో మన పరిస్థితులపై నియోజకవర్గ ప్రత్యేక అధికారి సచ్చితాదేవి, మండల ప్రత్యేక అధికారి విజయ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాత్రి చర్చించారు. మండలంలోని ఎక్కడైనా వరద ఉధృతికి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారా.. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా గ్రామాల్లో ఉన్నారా.. లేదా.. శిథిలావస్థ గృహాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు తరలించారు లేదా.. అవసరమైన చోట భోజన ఏర్పాట్లు చేస్తున్నారో లేదో.. రహదారి మార్గాల పరిస్థితులు, విద్యుత్తు వంటి సమస్యలు పైన చర్చించారు. ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావులు మండలంలోని పరిస్థితులు తోపాటు తీర ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులు వివరించారు. నక్కపల్లి పట్టణంలోని కొత్తపేటలో ఒక ఇల్లు కూలిపోయిం దని, గుల్లిపాడు ప్రాంతంలో చెట్లు విరిగాయని, నక్కపల్లి చేనేత కాలనీలో శిథిలావస్థ భవనాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించమని స్థానిక నాయకులతోపాటు గ్రామ కార్యదర్శులు సహాయ చర్యల్లో పాల్గొంటున్నారని వారికి సీతారామరాజు వివరించారు. తీరం దాటే అంతవరకు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.

## జాతీయ రహదారిపై నిలిపివేస్తున్న భారీ వాహనాలు.!

(నక్కపల్లి ,ప్రభాతవార్త )



జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మొంథా తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలో భాగంగా మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా వద్ద సిఐ మురళి ఆధ్వర్యంలో భారీ వాహనాలను నిలిపివేస్తున్నారు. అత్యవసరమైన వాహనాలు తప్ప ఏ ఒక్క వాహనాలు కూడా విడిచిపెట్టడం లేదని సిఐ తెలిపారు. వాహనదారులు సహకరించాలని కోరుతున్నారు. ఆయనతోపాటు ఎస్సై సన్నిబాబు ఉన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం..!

### కూనవరం మండలంలో పర్యటించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నో క్వాల్

కూనవరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త :



మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా ఏజెన్సీలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిశుభం నోక్వాల్ మంగళవారం కూన వరం మండలంలో పర్యటించారు.తుఫాన్ ప్రభావంతో అధిక వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.మండలంలో పలు లోతట్టు ప్రాంతాల రహదారులలో ఉన్న కల్వర్టులను ఆయన పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి భారీ వర్షాలు సంభవిస్తే తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. డివిజన్లో ఉన్న కంట్రోల్ రూమ్‌తో నిరంతరం సమన్వయం కొనసాగించాలని అన్నారు. తుఫాన్ ప్రభావంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో నున్న ప్రజలు, నదీ తీర ప్రాంతాలలో నున్న ప్రజలు అప్రమత్తంగా ఉండా లని సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని సూచించారు.ప్రజల భద్రతే మా ప్రాధాన్యతగా పరిగనిస్తున్నామని, తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.చింతూరు ఐటిడిఏ హాలులో జరగనున్న గ్రీవెన్స్ను తుఫాన్ ప్రభావం దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ఈ పర్యటనలో ఆయన వెంట మండల ప్రత్యేక అధికారిణి సి హెచ్ రామ తులసి, తహసీల్దార్ శ్రీనివాసరావు,ఎంపిడిఓ జగన్నాధరావు, ఎస్సై లతా శ్రీ, వ్యవసాయాధికారిణి సీ హెచ్ దేవి, ఏపిఓ శ్రీకాంత్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## నీట మునిగిన అంగన్వాడి కేంద్రం

ఆనందపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



ఆనందపురం మండలం గొట్టిపల్లి-2 అంగన్వాడి కేంద్రం నీట మునిగింది. గత మూడు రోజులగా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు అంగన్వాడి కేంద్రం చుట్టూ నీరు చేరి భవనంలోకి ప్రవేశించింది. దీంతో భవనంలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. సుమారు మూడు అడుగులు మేర నీరు చేరడంతో అప్రమత్తమైన సిబ్బంది సరుకులను, రికార్డులను బయటకు తరలించారు. గెడ్డవాగులో భవనం నిర్మించడం వలన ప్రతి ఏడాది వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకుంటుం దని స్థానికులు అంటున్నారు. సమాచారం అందుకున్న ఐసీడిఎస్ పీవో శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి ప్రశాంత్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. సరుకులను, రికార్డులను గొట్టిపల్లి-1 కేంద్రంలో భద్ర పరిచామని మరలా ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని వారు చెప్పారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో కేజిబివి విద్యార్థికి రజత పతకం

ఆనందపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



ఆనందపురం మండలం నేలతేరులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థిని రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో రజత పతకం సాధించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న కె.ధనలక్ష్మి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోని జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 టైక్వాండో పోటీల్లో 40 కిలోల వెయిట్ కేటగిరీలో రజత పథకం సాధించింది. ఈ మేరకు ఆమెను వ్యాయామ ఉపాధ్యాయురాలు బి. రమాదేవి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జి. షీలా, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శివాజీ, వైస్ చైర్మన్ ఓ. మంగప్పన్న, కో-ఆప్షన్ మెంబర్ అక్కిరెడ్డి దేవుడు బాబు, టైక్వాండో శిక్షకుడు ఆనంద్, బంగారురాజు తదితరులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి పాఠశాలకి, తల్లిదండ్రులకి, రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## మడులలో నేటి నిల్వలను తొలగించాలి

ఆనందపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



భారీ వర్షాలు కారణంగా మడులలో నిలిచిన నీటిని తొలగించాలని జిల్లా ఉద్యాన శాఖాధికారి బి.శ్యామల రైతులకు సూచించారు. ఆమె మంగళవారం పొడుగు పాలెం, దుక్కవానిపాలెం గ్రామాల్లో పర్యటించి ఉద్యానవ న పంటలైన అరటి, కూరగాయలు, ఆకుకూరలు పంటలను పరిశీలించారు. పంట పొలంలో కాలువలను ఏర్పాటుచేసి నిలిచిపోయిన నీటిని బయటికి పంపించాలన్నారు. అనంతరం పంటలపై బ్లైటాక్స్ స్ప్రే చేస్తే మొక్కలు చనిపోకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్ అసిస్టెంట్ రేఖ, మండల వ్యవసాయ అధికారి సంధ్య రత్న ప్రభ, ఉద్యాన అధికారి సోనీ పాల్గొన్నారు.

## ఆనందపురం కోళ్ళ ఫారం కాలుష్యంపై విచారణ

ఆనందపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



ఆనందపురం పంచాయతీ పరిధిలోని 24 కాలనీలో ఉన్న కోళ్ల పారంపై అధికారులు మంగళవారం విచారణ జరిపారు. అక్కడ ఉన్న కోళ్ల ఫారం వలన దుర్గంధం వ్యాపించి ఈగలు, దోమలు వలన అంటురోగాలు ప్రభల తున్నాయని స్థానికులు అధికారులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు కాలుష్య నియంత్రణ మండలి బోర్డు ఏఈ సూర్యకళ క్షేత్ర స్థాయిలో విచారణ జరిపారు. కోళ్ల పారం వలన ఇబ్బందులు పడుతున్నామని వాటిని తొలగిం చాలని స్థానికులు కోరారు. ఈ సమస్యపై పూర్తి స్థాయి నివేదికను రూపొందించి జిల్లా వైద్యాధికారులకు అందజేస్తామని ఈ సందర్భంగా ఏ ఈ సూర్యకళ వెల్లడించారు.

## వెల్లంకి రోడ్డుని పరిశీలించిన సీపీ

ఆనందపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



మండలంలోని వెల్లంకి వద్ద జాతీయ రహదారిని సీపీ శంక బ్రత బాగ్చి మంగళవారం పరిశీలించారు. ఇక్కడ సర్వీసు రోడ్డులో వరద నీరు నిలిచిపోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారింది. ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. ఈ మేరకు సమస్య ఎలా ఉత్పన్నమవుతోంది. ఎలా పరిష్కరించాలన్న విషయమై పరిశీలన చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయము లేకుండా పలు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## కరెన్సీని సృష్టించే..'మెజీషియన్ వసంత్'కు కేరళలో గౌరవం

### నేషనల్ మ్యాజిక్ ఫెస్ట్-2లో పురస్కారం -ఆనందం వ్యక్తం చేస్తున్న విశాఖ వాసులు


(విశాఖపట్నం - ప్రభాతవార్త)



ఒంటి చేత్తో కరెన్సీని సృష్టించే మెజీషియన్ 'జయంతి వసంత్ కుమార్'కు కేరళలోని అలెప్పీలో గౌరవం దక్కింది. అక్కడి సెయింట్ జార్జి ఆడిటోరి యంలో నిర్వహించిన నేషనల్ మ్యాజిక్ ఫెస్ట్-2లో విశాఖ వాసి వసంత్‌కు మరో పురస్కారం దక్కింది. 'మళయాలీ మేజీషియన్స్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఈ నెల 25, 26వ తేదీల్లో అలెప్పీలో నిర్వహించిన ఈ ఫెస్ట్‌లో వసంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టేజీపై 500, 200, 100తో పాటు యాభై రూపాయల నోట్లను గాల్లో సృష్టించి సహచర ఇంద్రజాలికుల్నీ నోరెళ్లబెట్టేలా చేశారు. వసంత్ జంతర్ మంతర్‌ను చూసి కార్యక్రమానికి హాజరైన సుమారు 200మంది మెజీషియన్లు ఆశ్చర్యపోయారు. వసంత్ సృష్టిస్తున్న నోట్ల ప్రదర్శనను మెచ్చుకుని రిటైర్డ్ అదనపు ఎస్పీ డాక్టర్ ఎస్. మనోహర రావు, ఫెస్టివల్ నిర్వాహకులు బిను పైటల్, జనరల్ సెక్రటరీ జోసెఫ్ జేబా, వై.దర్శా తదితరులు ఆయనకు సర్టిఫికెట్‌తో పాటు జ్ఞాపికను అందజేసి గౌరవించారు. రకరకాల విన్యాసాలతో ప్రేక్షకుల్ని మైమరిపించే మెజీషియన్లను చూశాం గానీ నోట్లను సృష్టించే వసంత్ లాంటి ఇంద్రజాలికుల్ని చూడడం ఇదే మొదటిసారి అని కేరళ వాసులు సైతం కొనియాడారు. వసంత్‌కు దక్కిన గౌరవం పట్ల విశాఖ వాసులు, సహచర మెజీషియన్లు అభినందిస్తున్నారు.

## తుఫాను నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా పెందుర్తి పోలీసుల జాగ్రత్త చర్యలు

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)



తుఫాను ప్రభావంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పెందుర్తి పోలీసులు అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టారు. పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెం గ్రామం నుండి మేగాద్రిగెడ్డకు వెళ్లే ప్రధాన రహదారి ద్వారా డ్యామ్ ప్రాంతానికి ప్రజల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. డ్యామ్‌పై సంచరించడం వల్ల జారిపడటం లేదా నీటిలో ప్రవహించే ప్రమాదం కలవచ్చునన్న కారణంగా, అక్కడ తాత్కాలిక అడ్డంకులు ఏర్పాటు చేసి పోలీసులు ప్రవేశాన్ని నిరోధించారు.ఈ చర్యలు పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మార్గదర్శకత్వంలో అమలు చేశారు. తుఫాను పరిస్థితుల్లో ప్రజల ప్రాణ భద్రతను కాపాడేందుకు పోలీసులు ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేయడం పట్ల స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

## 51వ వార్డులో పర్యటించిన జిల్లా కలెక్టర్



మాధవధార, అక్టోబర్ 28, ప్రభాతవార్త

స్థానిక 51 వార్డులో మంగళవారం మొంథా తుఫాన్ వర్షాలు విపరీతంగా పడడం వల్ల వాంబె కాలనీలో బిల్డింగ్ పెచ్చులు పడడం వల్ల అక్కడ ప్రజలను జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, ఉత్తర నియోజక వర్గం శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు పరామర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే ఈ తుఫాన్ తర్వాత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారిని పంపించి బిల్డింగ్ పరిస్థితిని పూర్తిగా అంచనా వేయమని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలను 51వ వార్డ్ కార్పొరేటర్ రేయ్యి వెంకటరమణ కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మాధురి, డిప్యూటీ తాసిల్దార్ సువర్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కోమలి, వీఆర్వోలు, ఎయిర్పోర్ట్ పోలీసులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కుటమి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో "మెంథా తుఫాన్" ఎఫెక్ట్

### జనజీవనం...అస్తవ్యస్తం... -రహదారులు జలమయం-పొంగుతున్న గెడ్డలు-పునరావాస కేంద్రాలకు చేరిన ముప్పు ప్రాంత వాసులు -సహాయక చర్యలు చేపడుతున్న అధికారులు



గాజువాక,అక్టోబర్ 28,ప్రభాతవార్త

మెంథా తుఫాన్ ఎఫెక్ట్తో గాజువాకలో జనజీవనం స్తంభించింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఎగువ ప్రాంతం నుంచి దిగువ ప్రాంతానికి వరదలా నీరు ప్రవహించడంతో గెడ్డలు, కాలువలు పొంగి పొర్లుతూ చెరువులను తలపిస్తున్నాయి. కొండ ప్రాంతాలలో సరైన భద్రత లేకపోవడంతో కొండ చర్యలు విరిగి పడుతున్నాయి. దీంతో అక్కడి ప్రజలు బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుంటూ భయాందోళన లో ఉన్నారు. యారాడ, గంగవరం, పెదగంట్యాడ, తుంగ్లాం, మింది, పాత గాజువాక,శ్రీనగర్, డ్రైవర్స్కాలనీ,సింహాగిరి కాలనీ,వికాస్నగర్, అజిమాబాద్, జగ్గుజంక్షన్, పోర్ట్రోడ్డు ప్రధాన గెడ్డ తదితర ప్రాంతాలలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఇంటికే పరిమితమయ్యారు. 65వ వార్డ్ వికాసనగర్ చాకలి గెడ్డ వద్ద రిటైనింగ్ వాల్ కూలిపోవడంతో స్థానికులు పలు ఇబ్బందులకు గురైయ్యారు.యారాడ తీర ప్రాంతం అల్లకల్లోలం గా ఉండడం తో స్థానికులు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లారు. జీవీఎంసీ 69వ వార్డ్ లో కృష్ణ మహంతి చెరువు నిండిపోయి నీరు బయటకు రావడంతో స్థానికులు ఇబ్బందులకు గురయ్యారు. మింది ప్రాంతంలో మురుగు బయటకు రావడం వలన దుర్వాసన,దోమలు బెడద ఎక్కువైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేసారు. ప్రధాన రహదార్లు చెరువులను తలపించడంతో రాకపోకలకు తీవ్ర విఘాతం కల్గింది. గాజువాక,పెదగంట్యాడ మండల తహసీల్దార్లు జోన్ 6జెడ్సీ,ఏఎంహెచ్ఓ పలు విభాగాల అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధి పల్లా శ్రీనివాసరావులు సుడిగాలి పర్యటన చేసారు. ముప్పు ప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి,వారికి తగిన సహాయక చర్యలు అందిస్తున్నారు. సోషల్ మీడియా లో వస్తున్న కథనాలు నమ్మొద్దని,సహాయక చర్యలకు కంట్రోల్ కేంద్రాలను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## పద్మనాభం మండల గ్రామీణ ప్రాంతాల జాలర్లకు ఉపాది కరవు

పద్మనాభం, అక్టోబరు 28, ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఏర్పడిన మంథా తుఫాను వల్ల పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో ఉన్న జాలర్లకు ఉపాధి కరవైంది. దీంతో కుటుంబం పలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో మద్దిగ్రామం, పాండ్రంగి, పొట్నూరు, పద్మనాభం గ్రామాలలో సుమారు నాలుగు వందల జాలర్ల కుటుంబాలు ఉన్నాయి. వీరికి ఎటువంటి ఆస్తులు గాని, భూములు గాని లేవు. వీరు వృత్తి చేపల వేట మాత్రమే. అయితే గోస్తనీ నదిలోను, చెరువుల్లోను, గెడ్డల్లోను చేపలు వేటాడీ జీనం సాగిస్తారు. అయితే గత మూడు రోజుల నుండి మెంథా తుఫాను ప్రభావంతో చేపల వేటలేక ఆదాయం కరవైంది.దీంతో నిత్యావసర సరుకులకి నానా అవస్థలు పడుతున్నారు.ఏదైనా కూలికి వెలదామంటే కూలిలేదు.దీంతో జాలర్లు ఉపాది కరవై ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తుఫాను మూడు రోజులకి నిత్యావసర వస్తువులను సరఫరా చేసి ఆదుకోవాలని జాలర్లు కోరుతున్నారు.

## వాంబే కాలనీ సందర్శించిన ఎమ్మెల్యే పల్లా ఎస్డిసి సునీత



గాజువాక,అక్టోబర్ 28,ప్రభాతవార్త :

గాజువాక నియోజవర్గం 65 వ వార్డు డాక్టర్ వైయస్సార్ నగర్ వాంబే కాలనీలో మొంత్ తుఫాన్ ప్రభావంతో కొండ ప్రాంతంలో చెట్లు నేలకూలడం తో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీను, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దాసరి సునీత మండల తహసీల్దార్, సిఐ పార్థసారధి అధికారులు సిబ్బందితో చేరుకొని పరిస్థితిని ఆరా తీశారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. వార్డ్ కార్పొరేటర్ బొడ్డు నరసింహ మూర్తి,వైకాపా మహిళా విభాగం నేత జుట్టు లక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది అధికారులు వెంట ఉన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ఎమ్మెల్యే గంటా పర్యటన

ఆనందపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



తుఫాన్ ప్రభావానికి గురైన ప్రాంతాలలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం పర్యటించారు. ఆనందపురం మండలంలోని సిర్లపాలెం నుంచి పేకేరు వెళ్లే రూట్లో ఉన్న కల్వర్టు వరద నీటి తాకిడికి సగానికి పైగా కూలిపోయింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ మేరకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దెబ్బతిన్న ప్రాంతాన్ని సందర్శించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పంట పొలాలను గ్రామంలో రోడ్లను, కాలువలను పరిశీలించారు. కుసులువాడ గుండం చెరువు ప్రధాన కాలువకు గండిపడడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని స్థానిక సర్పంచ్ మహంతి వెంకట లక్ష్మి శివాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మార్వో జి.శ్రీనుబాబు, ఎండీఓ జానకి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమావేశమై ముంపునకు గురైన పొలాలను గుర్తించి.. వాటి జాబితాలను తయారు చేయాలని చెప్పారు. తాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పొడుగుపాలెం గ్రామంలో ఉధృతంగా ప్రవహిస్తున్న పంట కాలువలు, కల్వర్టులను పరిశీలించారు. మండల టీడీపీ అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, శిర్లపాలెం సర్పంచ్ అప్పలనాయుడు, తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, ఎంపీటీసీ రెడ్డి బాబు, పార్టీ నాయకులు గంద్రెడ్డి సోమినాయుడు, కాకర వెంకట రమణ, స్వామి, శివాజీ, ఆదినారాయణ, లక్ష్మణరావు, సత్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావం వల్ల మండల ప్రజలకు ఎటువంటి నష్టం రాకుండా చూడాలి



పద్మనాభం ,అక్టోబరు 28,ప్రభాతవార్త

మెంథా తుఫాను ప్రభావం వల్ల మండల ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లికుండా చూడాలని భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను కోరారు. మంగళవారం ఆయన పాండ్రంగి గ్రామం వద్ద గోస్తనీ నది ప్రవాహాన్ని పరిశీలించారు. ఆయన అధికారులతో మాట్లాడుతూ గ్రామాలలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రాణ,పంట, పశు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే చెరువుల గండ్లు కొట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, కరెంటు సమస్యలు రాకుండా చూడాలన్నారు.అంటువ్యాధులు ప్రభల కుండా చూడాలన్నారు. ండల టీడీపీ అధ్యక్షుడు రమణ, నాయకులు దామోదరరావు, గంగరాజు, కాళ్ల సత్యనారాయణ,లక్ష్మీనాయుడు, ఎర్రినాయుడు, పిఎసిఎస్ చైర్మన్ బాణాల శ్రీను, మహంతి శ్రీను,పాల్గొన్నారు.

## మెడికవర్లో స్ట్రోక్ దినోత్సవం

ఆరిలోవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఎంవీపీ కాలనీ లో ఉన్న మెడికవర్ హాస్పిటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాక్షిక పక్షవాతం బారినపడి వారికీ మెడికవర్ వైద్యుల మెరుగైన వైద్యం అందించడంతో ప్రస్తుతం ఎవరి సహాయం లేకుండా జీవనం సాగిస్తున్న వారితో సమావేశం కొనసాగించారు. మెడికవర్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ సత్యారావు మాట్లాడుతూదేశంలో గుండెపోటు తర్వాత ఎక్కువ మందిని బలిగుంటున్న వ్యాధి పక్షవాతం అని, ఒక్కసారిగా మనిషిని కుప్పకూలిచే మహమ్మారి కేసులు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయని, అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్తో పాటు ముఖ్యంగా ధూమపానం, మారిన ఆహారపు అలవాట్లు కారణంగా జీవన విధానం బ్రెయిన్ స్ట్రోక్కి కారణం అంటూ వైద్యులు తెలిపారు. సెంటర్ హెడ్ డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ టి సురేష్, డాక్టర్ కే సురేష్, డాక్టర్ దలై, డాక్టర్ వినయ్ భూషణ్, డాక్టర్ పవన్, డాక్టర్ అనిల్ దేవర తదితరులు పాల్గొన్నారు.

## పప్పు రాజారావు ఆర్థిక సహాయంతో మెంథా తుఫాన్ 'భాదితులకు ఆహారం' అందజేత



గాజువాక,అక్టోబర్28,ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ ప్రభావంతో గాజువాకలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇళ్లకే పరిమితమై 71వ వార్డు ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు ఆర్థిక సహాయంతో మంగళవారం వార్డు టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో ఆహారాన్ని అందజేశారు. శ్రీనగర్, శ్రీరామ్ నగర్ ,ఉప్పర కాలనీ,సుందరయ్య కాలనీ, రెల్లు కాలనీ, దుర్గా నగర్ తదితర ప్రాంతాల పేద ప్రజలకు బోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు మాట్లాడుతూ వార్డులోనిపలుప్రాంతాలలో సుమారు 400 మంది బాధితులకు బోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధిష్టానం ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచనలు మేరకు వార్డులో తుఫాన్ వలన జరిగిన నష్టాలను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేస్తున్నామని, వారి ద్వారా ప్రభుత్వ సహాయ సహకారాలు అంచించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు అప్రమత్తం గా ఉండాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమములో వార్డు నాయకులు నక్కా రాజారావు, ఎమ్.బాబురావు ,కె.చంద్రరావు,వానపల్లి జగ్గారావు, నాయకులు సచివాలయ,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో భారీ కొండచిలువ కలకలం

ఆరిలోవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ఆరిలోవ క్రాంతి నగర్ ప్రాంతంలో ఒక ఇంటి పక్కన ఉన్న కాలువ వద్ద మంగళవారం ఉదయం సుమారు 12 అడుగుల పొడవున్న కొండచిలువ ప్రత్యక్షమైంది. ఒకవైపు భారీ వర్షం.. మరోవైపు కాలనీలో కొండచిలువతో కాలనీవాసులు భయభ్రాంతుల కు గురయ్యారు. స్థానికులు ఫిర్యాదుతో ఫారెస్ట్ సిబ్బంది వచ్చి కొండచిలువను పట్టుకునే ప్రయత్నం చేశారు. కాని కొండచిలువ గోడలోకి దూరడంతో దానిని రిస్క్యూ చేయలేక సిబ్బంది వెనుతిరిగారు. దీంతో స్థానికలే సాహసం చేసి బలవంతంగా తోక పట్టుకొని లాగి కొండచిలువను బంధించి ఫారెస్ట్ ఏరియాలోకి వదిలి వేశారు. ఫారెస్ట్ సిబ్బంది నిర్లక్ష్యం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పద్మనాభం మండలంలో పర్యటించిన భీమిలి వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్నశ్రీను



పద్మనాభం,అక్టోబరు 28, ప్రభాతవార్త

మండలంలో పలుగ్రామాలలో తుఫాను ప్రభావిత గ్రామాలలో మంగళవారం భీమిలి నియోజకవర్గం వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్నశ్రను పర్యటించారు. చిన్నాపురం జంక్షనులో ముంపున కు గురైన దుకాణాలను, ఇళ్లలను పరిశీలించారు. అనంతరం మద్దిగ్రామ సమీపంలో పల్లెగెడ్డపై నుండి ప్రవహిస్తున్న నీటి ఉధృతిని పరిశీలించారు. ఈ గెడ్డపై రాకపోకలు నిలిపివేయాలని ఆయన పోలీసులను కోరారు. అలాగే పంటపొలాలలో పర్యటించి వరిపంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు, నాయకులు బంగారప్పడు, బి.సత్యనారాయణ, అప్పలరాజు, పల్లి గోవింద, శివరామకృష్ణ, పాల్గొన్నారు.

మెదడుకు రక్త సరఫరా తగ్గినప్పుడు బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది

## కేర్ వైద్యులు డాక్టర్ ఎంజివి ఆదిత్య, డాక్టర్ జి కిషోర్ బాబు

ఆరిలోవ అక్టోబర్ 28 ప్రభాతవార్త

మెదడుకు రక్త సరఫరా తగ్గినప్పుడు లేదా అంతర్లీన ప్రమాద కారకాల కారణంగా రక్తనాళాలు లీక్ అయినప్పుడు బ్రెయిన్ స్ట్రోక్ వస్తుందని కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్టులు డాక్టర్ ఎం.జీ.వీ. ఆదిత్య, డాక్టర్ జి కిషోర్ బాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం బ్రెయిన్ స్ట్రోక్ నివారణ దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధిక రక్తపోటు, మధుమేహం, ధూమపానం, మద్యం, ఊబకాయం, గుండె సమస్యలు, జన్యు శాస్త్రం సాధారణ ప్రమాద కారకాలలో ఉన్నాయని, సాధారణ లక్షణాలు ఆకస్మిక అవయవాలు బలహీనత, ముఖం వాలిపోవడం మాట్లాడడంలో ఇబ్బందులు, అసమతుల్యత, వాంతులు లేదా ఆకస్మిక స్పృహ కోల్పోవడం వంటివి బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలని తెలిపారు. స్ట్రోక్ వచ్చిన తర్వాత మొదటి నాలుగు గంటలు 'గోల్డెన్ విండో' అని వైద్యులు తెలిపారు. ఈ సమయంలో మెదడు పనితీరును కాపాడటంలో శాశ్వత వైకల్యాన్ని నివారించడంలో చాలా కీలకమన్నారు. ఈ నాలుగు గంటల లోనే క్లాట్ - బస్టింగ్ ( థ్రోంబెక్టమీ) చికిత్స లేదా మెకానికల్ థ్రోంబెక్టమీ చేయడం ద్వారా రక్తప్రావాహం తిరిగి సాధ్యమవుతుందన్నారు. ఈ సమయం మిస్ చేస్తే తిరిగి కోలు కోలేని మెదడు గాయం జరిగే ప్రమాదం ఉంటుందని, అందుకే స్ట్రోక్ లక్షణాలు గమనించిన వెంటనే ఆసుపత్రికి చేరి చికిత్స తీసుకోవాలని కోరారు.

## 68వ వార్డులో రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ సుడిగాలి పర్యటన



గాజువాక,అక్టోబర్ 28,ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డులో రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి,వార్డ్ ఇంచార్జ్ గుడివాడ లతీష్ జీవీఎంసీ సిబ్బందితో కలిసి మంగళవారం పలుప్రాంతాలను పరిశీలించారు. మెంథా తుఫాన్ ప్రభావం తో పూడుకపోయినా డ్రైన్లు, విద్యుత్ శాఖ పోల్స్, వేలాడే వైర్లపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్డ్లోని ముఖ్యమైన డ్రైన్లను పరిశీలించి, కొన్ని బ్లాక్ అయిన డ్రైన్లను క్లియర్ చేయించారు. రాబోయే 48 గంటల్లో తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట జీవీఎంసీ, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## తుఫాన్ పునరావాస కేంద్రాలను పరిశీలించిన కెఎన్ఆర్

గాజువాక,అక్టోబర్ 28,ప్రభాతవార్త



బిజేపి గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు మంగళవారం గాజువాక పాతకర్నవానిపాలెం కృష్ణ దేవరాయ కళ్యాణ మండపం, డ్రైవర్ కోలని ద్రోణంరాజు కళ్యాణ మండపంలో వున్న పునరావాస కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కేఎన్ఆర్ మాట్లాడుతూ బిజేపి తరపున వంద మంది కార్యకర్తలు నాయకులు తుఫాను బాధితులకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇరవై వార్డుల్లో ఆయా వార్డు ,మండల అధ్యక్షులు నాయకత్వంలో ఏర్పాట్లను పర్యవేక్షించామని అన్నారు. లోతట్టు ప్రాంతాలు, కొండ వాలు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గాజువాక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ దయానిధి,తహసీల్దార్ శ్రీనివాసరావుని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సచివాలయం సిబ్బంది,ఎ ఎన్ ఎంలు తదితరులు ఉన్నారు.

## తాండవ ప్రాజెక్టు పరిశీలించిన రాజేష్బాబు

### తుఫాన్ ప్రభావంపై అప్రమత్తత అవసరం అధికారులకు సూచన

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



శాసన సభ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు యువ నాయకులు, కౌన్సిలర్ రాజేష్బాబు మెఉంధ తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తాండవ ప్రాజెక్టును పరిశీలించారు. ఈఃందర్భంగా ఆయన తాండవ ప్రాజెక్టు అధికారులు డిఈ, ఏఈల లో సమావేశమై ప్రాజెక్టు వద్ద ఉన్నటువంటి ప్రస్తుత నీటి నిల్వులు వాతావరణ పరిస్థితులను రాజేష్బాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అంటే వర్షాలు అధికంగా కురిసినా లేదా తక్కువగా ఉన్నా తక్షణమే చేపట్టాల్సిన చర్యల గురించి స్పీకర్ ఆదేశాలను ఆయన అధికారులకు స్పష్టం చేశారు ప్రాజెక్టు పరిస్థితిని నిత్యం నిశితంగా పరిశీలిస్తూ ఈ విషయాలను ఎప్పటికప్పుడు స్పీకర్ కి కూడా తెలియజేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈసందర్భనలో నాతవరం మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ జనసేన పార్టీ నియెఆజకవర్గం ఇన్చార్జి రాజన్న సూర్య చంద్ర, ప్రాజెక్టు డ్కెరెక్టర్లు ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పక్షవాతం బారిన పడకుండా తప్పించుకోవడం ఎలా



విశాఖపట్నం, అక్టోబర్28,ప్రభాతవార్త:

అక్టోబర్ 29వ తేదీని ప్రతి సంవత్సరం పక్షవాత దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో ఈ జబ్బును గురించి అవగాహన కలిగించటం. ప్రతి సంవత్సరం ఒక థీమ్ ను ప్రజలలో అవగాహన కల్పించుటకు ఉపయోగిస్తారు. ఈ సంత్సరం థీమ్ "స్ట్రోక్పై చర్యలు తీసుకోవడానికి అవగాహన మరియు ప్రాతినిధ్యాన్ని కలిపి ముందుకు తీసుకవెళ్దాం." పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోవడం వలన ప్రతి నిమిషం 1.9 మిలియన్ల నరాలు మెదడులో చనిపోతూ ఉంటాయి , దీని వలన రోగి అవయవాలు అచేతనం కావడం జరుగుతుంది.

### పక్షవాతం లక్షణాలు, సులువుగా గుర్తించడం

బిఈఎఫ్, ఏ, ఎస్,టి అనే పదమును ఉపయోగిస్తారు. బి అనగా బ్యాలెన్స్ అంటే నడుస్తున్నప్పుడు అదుపుతప్పడం. ఈ అనగా ఐస్ అంటే చూపులో కలిగే లోపం. ఎఫ్ అనగా ఫేస్ అంటే మూతి వంకర పోవడం, ఏ అనగా ఆర్మ్ అనగా చేతులు మరియు కాళ్లు చచ్చుపడటం. ఎస్ అనగా స్పీచ్ అనగా మాట తడబాటు పడడం. టి అనగా టైమ్ అంటే సమయం యొక్క ప్రాముఖ్యత. పక్షవాతం వచ్చినప్పుడు వీటిలో ఏదో ఒక లక్షణం ఉన్నపాటున రావడం జరుగుతుంది. పక్షవాతంను త్వరితముగా గుర్తించడం అత్యంత ప్రాముఖ్యమైన విషయం. ఎందువల అనగా లిమొదటి 4.5 గంటలు చాలా ప్రాముఖ్యం, పక్షవాతం బారిన పడకుండా ఉండుటకు కారకాలైన. బిపి, షుగర్,కొలెస్ట్రాల్ , ఉభయ కాయం, మరియూ మద్యపానం,ధూమపానం వంటి అలవాట్లు ఉన్నవారు వైద్య పరవేక్షణలో ఉండడం, ప్రతి రోజు వ్యాయామం చేయడం, సరైన ఆహారం తీసుకోవటం వంటి అలవాట్లను అలవరుచుకోవడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చు.

## సింధియా....మల్కాపురం రోడ్డు జలమయం

గాజువాక,అక్టోబర్ 28,ప్రభాతవార్త



పశ్చిమ మధ్య బంగాళాఖాతాం ఏర్పడ్డ మెంథా తుఫాన్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతానికి శాపంగా మారింది. ఎడతెరిపిలేని వర్షంతో సింధియా..మల్కాపురం ప్రధాన రహదారులు చెరువుల ను తలపిస్తున్నాయి. మల్కాపురం పోలిస్టేషన్ జలమయంమైంది. రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో వాహన దారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే గణబాబు, కమిషనర్ స్వయంగా పరిశీలించినా మార్పు కనిపించలేదు. పోలీస్ స్టేషన్ ఎదురుగానే ఓ కారు నీటిలో చిక్కుకున్న పరిస్థితి. ఎప్పుడు వర్షం కురిసినా ఈ ప్రాంతంలో ఇదే పరిస్థితి ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. నాలుగు సార్లు గణబాబు గెలిచినా పరిస్థితిలలో ఎక్కడ మార్పు రాలేదని,అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడేఅన్నట్లుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## నేవీ ఉద్యోగి ఆత్మహత్య

గాజువాక,అక్టోబర్ 28,ప్రభాతవార్త

ఐఎన్ఎస్ వీర్ బహుఅడ్మిన్ బిల్డింగ్ ఓల్డ్ షిప్ ఆఫీస్లో నేవల్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. మల్కాపురం పోలిస్టేషన్ పరిధి సిందియా వద్ద మంగళ వారం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇండియన్ నేవిలో విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ బెంజాల(30) ఉరి వేసుకొని మృతి చెందగా మల్కాపురం పోలీసులకు సమాచారం అందించారు. ప్రకాష్ సైకలాజికల్ ప్రాబ్లం ట్రీట్మెంట్ కూడా పొందుతున్నాడు. తన చావుకి ఎవరూ కారణం కాదంటూ లెఫ్ట్ హ్యాండ్ మీద తన చావుకు ఎవరు బాధ్యులు కారు అని రాసి ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. అనారోగ్య కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు సమాచారం. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియవలసి ఉందని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని మల్కాపురం పోలీసులు తెలిపారు.

## మొంధ తుఫాన్ పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కౌన్సిలర్ రాజేష్బాబు

### బాధితులకు 150మందికి దుప్పాట్లు పంపిణీ -జనరేటర్ ఏర్పాటుకు ఆదేశాలు

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు యువ నాయకులు కౌన్సిలర్ రాజేష్బాబు మెఉంధ తుఫాన్ పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. తొలుత తాండవ ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం ఆయన నాతవరం మండలం మాధవ నగరం హైస్కూల్లో పునరావాస కేంద్రాన్ని సందర్శిం చారు. రాజేష్బాబు ప్రజలతో స్వయ్యంగా మాట్లాడి వారికి అందు తున్న సౌకర్యాలు ఇతర ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చలితీవ్రత కారణంగా ఇబ్బంది పడుతున్నామని దుప్పట్లు కావాలని బాధితులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించి రాజేష్బాబు తన సొంత నిధులతో 150దుప్పట్లును తెప్పించి బాధితులకు పంపిణీ చేశారు. అదేవిధంగా పునరావాస కేంద్రంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసు కున్నారు. తక్షణమే జనరేటర్ ఏర్పాటు చేయవలసింది సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ నాతవరం మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ జనసేన పార్టీ నియెఆజకవర్గం ఇన్చార్జ్ రాజన్న సూర్య చంద్ర ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### నర్సీపట్నం ఆర్డీవో విల్లూరి వెంకట రమణ -తుఫాను ప్రభావిత గ్రామాలలో సహాయక చర్యలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష

పాయకరావుపేట,అక్టోబర్ 28, ప్రభాతవార్త



పశ్చిమ మధ్య తీరంలో ప్పడిన మొంథా తుఫాన్ మరింత తీవ్రతరం కావడంతో దాని ప్రభావాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు మండల అధికార యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉండాలని నర్సీపట్నం ఆర్డీవో విల్లూరి వెంకట రమణ అధికారులను ఆదేశించారు. మండలంలోని తుఫాను ప్రభావిత తీర ప్రాంత గ్రామాలలో సహాయక చర్యలు తదితర కీలక అంశాలపై మంగళవారం ఆయన స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి, డిఆర్డియే ప్రాజెక్ట్ డైరెక్టర్, డాక్టర్ సచీదేవి, తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు,పాయకరావుపేట మండల ప్రత్యేక అధికారి,సర్వ శిక్షా అభియాన్ పీవో జయప్రకాష్ సహా మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రతం అవుతున్న దృష్ట్యా ప్రధానంగా మండలంలోని లోతట్టు ప్రాంత నివాసితులను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. తుఫాను తాకిడిని ఎదుర్కొనేందుకు వీలుగా మండలంలో గల 11 తీర ప్రాంత గ్రామాల సహా లోతట్టు ప్రాంత వాసులను తక్షణం సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆర్డీవో ఆదేశిం చారు. అలాగే మండల కేంద్రం పాయకరావుపేట పట్టణంలో లోతట్టు ప్రాంత నివాసితులను అప్రమత్తం చేయడం ద్వారా పట్టణంలో ఏర్పాటు చేసిన 5 పునరావాస కేంద్రాలకు విధిగాజి తరలించాలన్నారు. నిర్వాసితులకు పునరావాస కేంద్రాల్లో రెండు పూటలా భోజనం వసతి సదుపాయాలు కల్పించాలని ఆర్డీవో రమణ అధికారులను ఆదేశించారు. అలాగే తుఫాను సహాయక చర్యల్లో భాగంగా ముందస్తుగా గజ ఈతగాళ్ల వివరాలు సహా రవాణాకు వీలుగా ఆటోలు, ట్రాక్టర్లు సహ ట్రక్కులు తదితర వాహనాలను సిద్ధం చేసి ఉంచాలని సూచించారు.తుఫాను ప్రభావిత గ్రామాల్లో సహాయ చర్యలకు వీలుగా అవసరం మేరకు వాలంటీర్లను కూడా ముందుగా ఎంపిక చేసుకుని ఉంచాలన్నారు.మొంథా తుఫాన్ను దీటుగా ఎదుర్కునేందుకు వీలుగా మండల స్థాయి అధికారులు సహా అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు,సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆర్డీవో వివి రమణ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెడ్ క్వార్టర్ డిటి శాంతిభూషణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీ.త్రినాధ్,మండల సహాయ గణాంక అధికారి ఎస్ హెచ్ అక్బర్ సహా సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో జలమయమైన రహదారులు

పద్మనాభం, అక్టోబరు 28, ప్రభాతవార్త



మెంథా తుఫాను వల్ల కురుస్తున్న బారీ వర్షాలకు పద్మనాభం మండలంలో పలు గ్రామాల రహదారులు జలమయమయ్యాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అధిక వర్షాలతో రోడ్లు నదులు, గెడ్డలను తలపించాయి. రోడ్లు కనబడకుండా వర్షపునీరు ప్రవహించడంతో వాహన దారులు నానా అవస్థలు పడ్డారు. అలాగే రోడ్లు దెబ్బతిన్నాయి. బొత్సపేట, వెంకటాపురం వద్ద ఉన్న రోడ్లుపై ఉదయం నుండి నీరు ప్రవహించింది. పొట్నూరు ప్రారంభంలో ఉన్న చప్టాపై నీరు ఉధృతంగా ప్రవహించడంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.

## ప్రభుత్వం ఆదుకుంటుంది ఆందోళన చెందకండి



అనకాపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా పంట నష్టాలకు గురైన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు ఆందోళన చెందరాదని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. మంగళవారం ఆయన వెంకుపాలెం గ్రామంలో పూర్తిగా నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తుఫాను వల్ల భారీ వర్షాలకు వెదుళ్ళగడ్డకు గండి పడటం వల్ల భారీ ఎత్తున నీటి ప్రవాహం రావడంతో వరి పంటకు భారీ నష్టం వాటిల్లిందని, సుమారు 250 ఎకరాలు నీటిలో మునిగి ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం వ్యవసాయ శాఖ ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు రైతులకు కలిగిన తుఫాను వల్ల కలిగిన నష్టాన్ని తెలిపారు. పొలమరశెట్టి సూరిబాబు, పొలమరశెట్టి అప్పలస్వామి నాయుడు, దాడి శ్రీనివాసరావు, రాపేటి నాగేశ్వరరావు, కట్టా నాయుడు, ఆడారి నారాయణరావు, శరగడం నాగేశ్వరరావు, కాండ్రేగుల సత్యనారాయణ, కాండ్రేగుల రవీంద్ర, పోలిమేర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సుడిగాలి పర్యటన జరిపిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

### ప్రజల భద్రత కోసం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

### -తుఫాన్ నేపథ్యంలో రాకపోకలపై ఆంక్షలు

అనకాపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను స్వయంగా సందర్శించి, పునరావాసం మరియు సహాయక చర్యలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పట్టణంలోనూ, మండలంలోనూ సుడిగాలి పర్యటన జరిపారు. వెంకుపాలెం గ్రామ శివారులో గల శారదా బ్రిడ్జ్, అలాగే వెంకుపాలెం %-% కుంచంగి గ్రామాల పరిసర ప్రాంతాలను సందర్శించి తుఫాన్ ప్రభావాన్ని పరిశీలించారు. అనకాపల్లి పట్టణ ఆర్టీసీ కాంప్లెక్స్ సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రజలకు పునరావాస కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు, ఆహారం, నీరు, వైద్య సౌకర్యాలు సమకూర్చేలా చర్యలు తీసుకోవాలి. పోలీసు శాఖ తరపున క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని, ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గేవరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అధికారుల భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, అవసరమైతే మాత్రమే బయటకు రావాలని సూచించారు. మొంథా తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల భద్రతార్థం ఈరోజు రాత్రి 7 గంటల నుండి నేషనల్ హైవే-16పై అన్ని రకాల వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆంక్షలు తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు సురక్షిత ప్రాంతాల్లో తమ వాహనాలు నిలుపుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. తుఫాన్ ప్రభావిత 17 జిల్లాల్లో రాత్రి వేళల్లో రవాణా వ్యవస్థ తాత్కాలికంగా నిలిపివేయనుందని, అదే సమయంలో తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్నందున భారీ వర్షాలు, ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. "అత్యవసర పరిస్థితులు తప్పించి ప్రజలు రాత్రి ప్రయాణాలు చేయకుండా ఇంటి వద్ద సురక్షితంగా ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అశోక్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట్ నారాయణ, టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, రూరల్ ఎస్సై జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన ప్రగడ...

ఎలమంచిలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో ఎర్రవరం గ్రామంలో ముంపుకు గురి అయిన ప్రాంతాన్ని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పరిశీలించి, అధికారుల సహకారంతో ముంపు నీరు పోయేందుకు జెసిబితో కాలువ అడ్డుపడిన చెత్తను తొలగించారు. ముంపు ప్రాంతాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచనలు ఇచ్చారు. క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్, పట్టణ టిడిపి అధ్యక్షులు గొర్లి నానాజీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొటారు సాంబ, క్లస్టర్ ఇన్చార్జులు బోద్ధపు శ్రీనివాసరావు, నాయకులు కొండబాబు, కూండ్రపు వెంకు నాయుడు, కాండ్రేగుల వెంకటరమణ,వార్డు అధ్యక్షులు సేనాపతి తులసీరామ్, కరెడ్ల మల్లికార్జునరావు, యూనిట్ ఇన్చార్జి రాజా మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో పట్టణంలో మూడు పునరావాస కేంద్రాలు : పరిశీలించిన ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని తుఫాను కారణంగా కొన్ని ప్రాంతాలలో గృహాలు ప్రమాదకరంగా ఉండడంతో అందులో నివసించే వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ, సిపి పేట, జూనియర్ కళాశాల కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ కాలనీలో పునరావాస కేంద్రాలలో ఉంటున్న వారిని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పరామర్శించారు. వారికి సదుపాయాలు కల్పించాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రటరీ ఆడారి ఆదిమూర్తి, క్లస్టర్ ఇంచార్జిలు కరణం రవికుమార్, బోద్దపు శ్రీనివాసరావు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొటారు సాంబ, రాజాన సూర్య నాగేశ్వరరావు, ఆడారి రమణబాబు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, కరెడ్ల మల్లికార్జునరావు, వార్డు అధ్యక్షులు గొర్లె బాబురావు, నాగిపల్లి సుబ్బయ్య నాయుడు, కిలాడి అప్పలరాజు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలలో ఉన్న వారిని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి

ఎలమంచిలి,అక్టోబర్ 28, ప్రభాతవార్త



మొంథా తుఫాను కారణంగా పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో మూడు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. తుఫాను కారణంగా గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు కొన్ని ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు గృహాలు ప్రమాదకరంగా మారడంతో అక్కడ ఉండే వారిని అక్కడుండి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడికి తరలించారు. పట్టణంలోని ఎన్టీ ఆర్ కాలనీ, సిపి పేట ప్రభుత్వ పాఠశాల, గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ కాలనీలో కల పునరావాస కేంద్రాన్ని మున్సిపల్ చైర్పర్సన్ పిల్లా రమాకుమారి పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో మాట్లాడుతూ తుఫాను తీవ్రత తగ్గే వరకు అక్కడే నివసించాలని మీకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం..

### తుఫాను కారణంగా ఇంటి మీద కూలిన చెట్టు...కడు పేద కుటుంబం

ఎలమంచిలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త





గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మున్సిపాలిటీ పరిధి లోని సోమలింగపాలెం గ్రామంలో మంగళవారం ఒక్కసారిగా చెట్టు ఇంటి మీద పడటంతో ఇంటిలో ఉన్నవారు భయభ్రాంతులై బయటికి వచ్చారు. ఎవరికి ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇందులో నివసించేవారు కడు పేదవారిని కూలికి వెళ్తే తప్ప కడుపు నింపుకోలేని పరిస్థితుల్లో ఉన్న వారిని వీరిని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానిక నాయకులు స్పందించి వీరికి అవసరమయ్యే వాటిని సమకూర్చారు. ఎమ్మార్వో ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే స్పందించి అధికారులను పంపించి పరిశీలించి వారిని పునరావాస కేంద్రానికి తరలించారు.

## తుఫాను ప్రాంతాల్లో భోజనాలు ఏర్పాట్లు!

(నక్కపల్లి ప్రభాతవార్త)



తుఫాను దృష్టిలో ఉంచుకొని మండలంలోని గునుపూడి గ్రామంలో భోజనాలను ఏర్పాటు చేశారు. భారీ వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న పలువురను స్థానిక పాఠశాల వద్దకు చేర్చి వారికి భోజనాలను ఏర్పాటు చేశారు. సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) దగ్గరుండి వడ్డించారు. ఆయనతోపాటు సీతోర్పలు, అంగన్వాడి, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## పేదవారిని ఆదుకున్న కర్రి శివ శంకర్ గణేష్....



ఎలమంచిలి, అక్టోబర్ 28 ,ప్రభాతవార్త:

తుఫాను కారణంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పేదవారు పడుతున్న ఇబ్బందులను చూసి చలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కర్రి శివ శంకర్ గణేష్ సోమలింగపాలెం లోని మంగళవారం పేదవారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగ పాలెం గ్రామంలో స్కూల్కి వెళ్తే తప్ప కడుపు నింపుకోలేని వారికి ఈ తుఫాను కారణంగా పని లేక ఇబ్బందులు గురి అవుతున్నారన్న సమాచారంతో వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో గ్రామంలో సుమారు 200 మందికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

## ఆక్రమణలు తొలగించండి తాసిల్దార్కు వినతి.!

( నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని డిఎల్ పురం నుంచి గునుపూడి ప్రాంతానికి వెళ్లే లింకు రోడ్డు పూర్తిస్థాయిలో ఆక్రమణలకు గురవుతుందని, పూర్తిస్థాయిలో పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని గునుపూడి గ్రామ సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు రాజు (బాబు) తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తికి విన్నవించుకున్నారు. తుఫాను పరిస్థితులను పరిశీలించేందుకు గ్రామానికి వచ్చిన తాసిల్దారును డీఎల్ పురం ఎంపీటీసీ తో పాటు మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు గింజల శ్రీనివాసరావు, గరికిన సింహాద్రి, గింజల తాతలు కలసి ఈ ఆక్రమణలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రీ-సర్వేల భాగంగా ఆక్రమణలు తొలగించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గునుపూడి పిడబ్ల్యుడి మురికి కాలువ పెంటకోట వరకు ప్రత్యేక నిధుల ద్వారా పూడుకు తీసేందుకు సంబంధించిన పనులను గ్రామానికి వచ్చిన ఆయన పరిశీలించారు. వర్షం పడితే ముంపుకు గురై 150 ఎకరాల వరకు పంట నష్టం వాటిల్ల ప్రమాదం ఉందని దీని దృష్టిలో ఉంచుకొని తక్షణమే చర్యలు చేపట్టాలని వారి కోరారు.



## తుఫాను కారణంగా ఇంటి మీద కూలిన చెట్టు

### తక్షణం స్పందించిన జనసేన నాయకురాలు కర్రి ఝాన్సీ

ఎలమంచిలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగపాలెం గ్రామంలో మంగళవారం తుఫాను కారణంగా గత రెండు రోజుల నుండి పడుతున్న వర్షాలకు చెట్టు ఇంటి మీద పడింది. సంఘటన జరిగిన వెంటనే జనసేన నాయకురాలు కర్రి ఝాన్సీ సంఘటన స్థలానికి వెళ్లి వారిని పరామర్శించి, మీకు అండగా ఉంటామని ధైర్యం చెప్పి, వారిని పునరావాస కేంద్రానికి తరలించారు.

## చెట్లు తొలగిస్తున్న సిబ్బంది!

(నక్కపల్లి,ప్రభాతవార్త)



తుఫాను కారణంగా ఎస్ రాయవరం మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు ఒకసారిగా అప్రమత్తమయ్యారు. ఎక్కడ కూడా ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఎంపీడీవో మీనా కుమారి, తాసిల్దార్ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ నీరజ, డిప్యూటీ ఎంపీడీవోతో పాటు సిఐ రామకృష్ణ, ఎస్సై విభీషణరావులు ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు అప్రమత్తం చేశారు. సముద్ర తీర ప్రాంతాల్లో మత్స్యకారుల పరిస్థితులు అడిగి తెలుసుకుని వారికి భోజన ఏర్పాట్లతోపాటు అవసరమైన వారికి పునరావాస కేంద్రాలకు తరలించే పనిలో అధికారులతో పాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ ,వినోద్ రాజు, వెంకట రాజులతోపాటు టిడిపి నాయకులు అప్రమత్తమయ్యారు. ఇది ఇలా ఉండగా ఉప్పరపల్లి రహదారిలో వీచిన గాలులకు రోడ్లపై చెట్లు పడిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడినప్పటికీ స్పందించిన అధికారులు ఆ చెట్లను తొలగించే పని చేపట్టారు. పూర్తి స్థాయిలో మత్స్యకారులు, ప్రజలు సహకరించాలని ఎవరికైనా ఎటువంటి అత్యవసరమైన పరిస్థితి ఎదురైతే తక్షణమే హెల్త్ లైన్ సెంటర్ కు సమాచార అందజేయాలని అధికారుల ఆదేశించారు.

## ముందస్తు చర్యలు చేపట్టిన అధికారులు.!



(నక్కపల్లి, ప్రభాతవార్త )

గత పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలోని ఉన్న చేనేత కాలనీ లో భారీ వర్షాల కారణంగా నీరు నిల్వ ఉండకుండా కాలనీ లోకి ప్రవేశించకుండా ఉండేందుకు జెసిబి సహాయం తో కాలువను శుభ్రం చేశారు. మండలంలోని ఎక్కడైనా ఇటువంటి పరిస్థితులు ఎదురైనప్పటికీ వాటిని తక్షణమే సరి చేసేందుకు జెసిబితో పాటు ట్రాక్టర్లు కూడా సిద్ధం చేశామని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు తెలిపారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, ఉప సర్పంచ్ వీసం రాజు, కార్యదర్శి పివిపి రాజశేఖర్లు ఉన్నారు.

## పాకలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న జనసైనికులు!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని జానకయ్య పేట గ్రామం తుఫాన్ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని పాకలో ఉన్నవారిని సురక్షిత నిర్వాసిత ప్రాంతాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు ఇప్పటికే పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న జనసైనికులకు తుపాను సహాయక చర్యల్లో పాల్గొని ప్రజలు అండగా నిలబడాలని ఆదేశించిన విషయం తెలిసినదే.! ఈ మేరకు జిల్లా సహాయక కార్యదర్శి కురం దాసు అప్పలరాజు ముసలివారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వీరితో సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది ఉన్నారు.

## మెడికల్ క్యాంప్ ఏర్పాటు.!




(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో తుఫాన్ తీవ్రతని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తీర ప్రాంతంలో అన్ని చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఏ టువంటి అనారోగ్యాలు సంభవించకుండా ఉండేందుకు స్కూల్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఇదే కాకుండా మత్స్యకారులకు భోజనాలు సిద్ధం చేసి వడ్డించారు. ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు,వీఆర్వో చిట్టిబాబు ,కార్యదర్శి మహేష్, రమేష్, వెంకట లక్ష్మి, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్, అప్పల నరస, లక్ష్మి ,మహిళా పోలీసులు ,గ్రామ సిబ్బంది దగ్గరుండి సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు.

## ఉధృతంగా పారుతున్న రైవాడ జలాశయం...

### ఏ క్షణాన్నైనా ప్రమాదం.. ముందస్తు చర్యల్లో భాగంగా మూడు గేట తెరిచే అవకాశం.. నదీ పరివాహ ప్రాంతం అప్రమత్తం చేసిన అధికారులు..

ఎలమంచిలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:



మండలంలోని రైవాడ జలాశయం నీటిమట్టం పెరిగిందని ఎమ్మార్వో వరహాలు తెలియజేశారు. రైవాడ నీటిమట్టం 112.30 మీటర్లకు చేరుకున్నదని, రైవాడ జలాశయం గరిష్ట నీటిమట్టం 114.00మీ, ప్రస్తుత జలాశయంలోనికి వరద నీరు ఇన్ఫ్లో సుమారు 3000 క్యూసెక్కులు ఉన్నది, వాతావరణ శాఖ జారీ చేసిన తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు జిల్లా అధికారుల ఆదేశాలు ప్రకారం జలాశయం స్పిల్ వే ద్వారా మూడు గేట్లు తెరిచి 2700 క్యూసెక్కుల నీటిని జలాశయం నుండి శారదా నదిలోకి వరద నీరు విడిచిపెట్టడం తుందని జలాశయం దిగున నది పరవాక ప్రాంతం అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్వో తెలిపారు. ఇప్పటికే జలాశయం దిగున నది పర్వాహక ప్రాంతంలో ఉన్న వారందరినీ ముందస్తు చర్యల్లో భాగంగా హెచ్చరికలు జారీ చేశామని తెలిపారు.

## మొంథా తుఫాన్పై తాండవ పరిసర గ్రామాల్లో ప్రత్యేక అధికారి పర్యటన..



గొలుగొండ అక్టోబర్ 28 ప్రభాతవార్త

మొందా తుఫానుతో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న జాలర్లు చేపల వేటగాళ్లను సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచిస్తూ మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణమూర్తి ఆయా గ్రామాల్లో పర్యటించారు. ఇన్చార్జి ఎంపీడీవో గొల్లబాల శ్రీనివాసరావు తో కలిసి తాండవ జలాశయం పరిసర గ్రామాలైన వెంకటాపురం, పొగచెట్లపాలెం, జోగంపేట గ్రామాలను సందర్శించి పర్వాహక ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలు మత్స్యకారులతో మాట్లాడుతూ తుఫాన్ సమయంలో తాండవలో చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. నదీ పరివాహ ప్రాంతంలో సంచరించవద్దని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మండలాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండలంలో అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండి అధిక వర్షాలకు బయట సంచరించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన పూరిల్లు -పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతితులు

(నక్కపల్లి, ప్రభాతవార్త )



తుఫాన్ నేపద్యంలో భారీ వర్షాల కారణంగా నక్కపల్లి పట్టణంలోని కొత్తపేట లో ఒక ఇల్లు కూలింది. విషయం తెలుసుకున్న పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ , ఎమ్మార్వో ఆర్ .నరసింహమూర్తి, విఆర్ఓ కామరాజు, ఎస్సై కన్నబాబు లు చేరుకుని వారికి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఏ ఒక్కరు కూడా దెబ్బతిన్న ఇళ్లల్లో ఉండవద్దని వెంకటేష్ కోరారు. నక్కపల్లి టిడిపి పట్టణ అధ్యక్షులు అద్దూరి లోవ రాజు, నాయకులు నడిగట్ల, నరేష్ ,దేవవరపు లోవరాజు, స్కూల్ చైర్మన్ శ్రీను, పచ్చిపులుసు నాగేశ్వరరావు, కొప్పిశెట్టి వీరబాబు తదితరులు ఆయనతోపాటు ఉన్నారు.

## ముంపు ప్రాంతాలను పర్యటించిన ప్రజాప్రతినిధులు అధికారులు



చోడవరం,అక్టోబర్ 28, ప్రభాతవార్త

తుఫాను కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చోడవరం పంచాయతీలో ద్వారకా నగర్, బాలాజీ నగర్, బానయ్య కోనేరు, రెల్లి వీధి తదితర ప్రాంతాలు పూర్తిగా జలదిగ్బంధంలో ఉన్నాయి.దీంతో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు అధికారులు,పార్టీ కార్యకర్తలు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. జెసిబి తో మీరు పోయే విధంగా చర్యలు తీసుకున్నారు దీంతో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని చోడవరం గవర్నమెంట్ హైస్కూల్, నూకాంబిక కళ్యాణ మండపాలలో పునరావాస కార్యక్రమాలు ఏర్పాటు చేశారు .వారందరికీ మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ శ్రీదేవి, మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, వీఆర్వో వెంకటలక్ష్మి, ఎంపీహెచ్వో రవికుమార్, ఎంఎల్పి సుదీప్తి, ఆశా కార్యకర్తలు ద్వారపురెడ్డి అరుణ శ్రీనివాస్, సాయి, లక్ష్మి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, హాస్పిటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు. టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్న, టిడిపి యువ సేన సకురు కోటేశ్వరరావు, వార్డు మెంబర్ టి శ్రీనివాస్, బాలి బోయిన దేవుడు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లిబాబు, జోగా కుల్లన్న, నేమాల హరి, విస్సు, పార్థు, ఎరుకు రెడ్డి కోటి, కోడూరు కనకమహాలక్ష్మి, దాచేపల్లి గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై పడిపోయిన చెట్టును తొలగించిన పోలీసులు



నర్సీపట్నం,అక్టోబర్ 28,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం పెట్రోల్ బంక్ వద్ద నర్సీపట్నం తుని ప్రధాన రహదారిలో గత రాత్రి 2 గంటల సమయంలో భారీ చెట్టు పడిపోయింది. ఈ నేపథ్యంలో నర్సీపట్నం టౌన్ సీఐ జీ.గోవిందరావు తక్షణమే స్పందించి పోలీస్ సిబ్బందిని అక్కడకు పంపించారు. నాతవరం ఎస్సై వై.తారకేశ్వరరావు పర్యవేక్షణలో చెట్టును తొలగించి రహదారిని క్లీయర్ చేశారు. దీంతో వాహనాల రాకపోకలకు సజావుగా సాగుతున్నాయి. తుపాన్ నేపథ్యంలో ఎక్కడైనా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు రోడ్లపై పడిపోతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ గోవిందరావు కోరారు.

## విద్యుత్ షాక్తో మహిళకు తీవ్ర గాయాలు

నర్సీపట్నం,అక్టోబర్ 28,ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ 28వ వార్డు అయ్యన్నకాలనీలో సోమిరెడ్డి రామలక్ష్మి (రాము) మహిళకు విద్యుత్ షాక్కు గురై తీవ్ర గాయాలపాలైంది. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ సహాయంతో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్కు తరలించగా అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ కు తరలించారు. ఇళ్ల మధ్యలో నుంచి 11 కేవీ వైర్లు ఉండటంతో ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు అంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## డెంకాడ గిరిజన గ్రామాన్ని సందర్శించిన ఎస్ ఐ రామారావు



గొలుగొండ అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఆరిల్లోవ అటువీ ప్రాంతంలో నివాసముంటున్న డెంకాడ గిరిజన గ్రామాన్ని ఎస్ ఐ పి రామారావు సందర్శించారు. మొందా తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు గిరిజనులు ఇబ్బందులకు గురికాకుండా ఉండాలని ఉద్దేశంతో గ్రామాన్ని సందర్శించి మౌలిక వసతులపై ఆరా తీశారు. కొత్త ఏల్లవారం పంచాయతీ శివారు గ్రామంగా ఉన్న డెంకాడకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో అధిక వర్షాలకు ఇరువైపులా గడ్డలు ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. దీంతో ఎస్ ఐ గ్రామంలో పర్యటించి నివాసం ఉంటున్న గిరిజనులతో వసతి సౌకర్యాలు ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఇబ్బంది అవసరాలను బట్టి అత్యవసర సేవలకు ఏవైనా అన్ని వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా గిరిజనులకు భరోసా కల్పించారు. రహదారి లేకపోవడంతో ఇంత వర్షంలోనే గడ్డలు దాటుకొని గ్రామం చేరుకొని యోగక్షేమాలు కనుక్కున్నారు. ఇన్చార్జి తాసిల్దార్ రామారావు ఆదేశాలతో గిరిజనులను కరక గ్రామంలో ఉన్న ఎంపీపీ స్కూల్ కు రిహాబిటేషన్ సెంటర్ గా కేటాయించి వారిని అక్కడికి తరలించారు. కార్యక్రమంలో రెవెన్యూ కార్యదర్శి మణికంత, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం(నాతవరం),అక్టోబర్ 28,ప్రభాతవార్త



మొంథా తుపాన్ నేపథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర కోరారు. మంగళవారం నాతవరం మండలం శరభవరం ఏలేరు కాలువను పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. ఏలేరు కాలువ ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. తుపాన్ నేపథ్యంలో ఏ ఒక్కరికి ప్రాణహాని జరగకూడదనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికార యంత్రాంగానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారన్నారు. తుపాన్ తీరం దాటే సమయంలో దాటిన తర్వాత అత్యంత వేగంగా గాలులు వీయనున్నాయని, వర్షపాతం అత్యధికంగా నమోదు కానుండటంతో ప్రజలందరిని అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలం దరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరూ బయటకు రాకూడద న్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, గుడిసెలు, పాత శిథిల భవనాల్లో ఉన్న ప్రజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని, పునరావాస కేంద్రాలలో మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. పార్టీ జిల్లా ఉ పాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, నాతవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు వర్రె నరసింహ పాల్గొన్నారు.

## వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా స్పెషల్ ఆఫీసర్, జె సి..



గరివిడి అక్టోబర్,28 ప్రభాతవార్త

తుఫాన్ నేపథ్యంలో గరివిడి పట్టణ పరిధిలో గల ఎర్ర చెరువు నీటి వలన ముంపుకి గురయ్యే ప్రాంతాలను జిల్లా ప్రత్యేక అధికారి రవి పఠాన్ శెట్టి,జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ఎస్., మంగళవారం పరిశీలించారు. ఎర్ర చెరువులో నీరు ఉధృతి పెరిగిన సందర్భంలో బంగారమ్మ కాలనీ,రెల్లి వీధి ప్రాంతాలకి నీటి తో ముప్పు వాటిల్లే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు పరిశీలించారు. అలాగే పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.ఎర్ర చెరువు దగ్గర ఉన్న విద్యుత్ స్తంభాలు ఎత్తు పెంచాలని ప్రజానీకం కోరిన నేపథ్యంలో అధికారులు తక్షణమే విద్యుత్ స్తంభాలు ఎత్తు పెంచాలని విద్యుత్ అధికారులకి స్పెషల్ ఆఫీసర్,జె సిలు ఆదేశించారు. చెరువు వలన ఎటువంటి నష్టం వాటిల్లధని అధికారులు హామీ ఇచ్చారు. చెరువు మరమ్మతులు, ఇతర అంశాలపై పలు సూచనలు చేశారు. అలాగే ప్రజలు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కాగా తుఫాన్ నేపథ్యంలో మండల స్థాయి అధికారులు అప్రమత్తం గా ఉండాలని పాఠాన్ శెట్టి, సేతు మాదవన్‌లు సూచించారు. చీపురుపల్లి ఆర్‌డిఓ జి.సత్యవాణి, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ చింత బంగార్రాజు, చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు, మురళీ కృష్ణ, కొండ పాలెం సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, రెస్కో మాజీ డైరెక్టర్ వలిరెడ్డి లక్ష్మణరావు, టిడిపి నాయకుడు దుక్క రామకృష్ణ, ఈఓ ఎస్ నాగమణి, ఆర్ఐ అచ్చుతరావు సిబ్బంది పాల్గొన్నారు.

## 40 మంది వృద్ధులకు నేత్ర శస్త్ర చికిత్సలకు తరలింపు

కురుపాం, అక్టోబర్28 ప్రభాతవార్త



నేత్ర శస్త్ర చికిత్సలు కోసం వృద్ధులకు విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలిస్తున్నట్లు నేత్ర వైద్యాధికారి జి. నగేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్ ఆదేశాలమేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. భాస్కరరావు పర్యవేక్షణలో జిల్లాలో నిర్వహించారు. ఈ ప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమంలో బాగంగా గుమ్మలక్ష్మీపురం,కురుపాం మండలంలో గల సచివాలయంల పరిధిలో గ్రామాలలోనిర్వహించారు. నేత్ర వైద్య శిభిరంలలో చేసిన నేత్ర పరీక్షలలో కేటరాక్ట్ (అంతరకుసుమం)టేరిజియం (కొయ్యకండ) వున్న వారిని 40 మందిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం కురుపాం సామజిక ఆరోగ్య కేంద్రం నుండి విజయనగరం పుష్ప గిరి కంటి ఆసుపత్రి కి తరలించి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామ నిన్నారు. శస్త్ర చికిత్సలకు వెళుతున్న రోగులకు పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మా లాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యత జిల్లా కలెక్టర్, చైర్మన్ తీసుకొని అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమిత్ర సురేష్, ఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.



## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

కొమరాడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కొమరాడ మండల అధికారులు ఎంపీడీవో మల్లికార్జునరావు, తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్ఐ నీలకంఠం అన్నారు. మంగళవారం నాగావళి నది తీర ప్రాంతంలో ఉన్న పూర్ణపాడు, కల్లికోట తదితర గ్రామాల్లో పర్యటించారు. అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ఇంటి నుండి బయటకు వెళ్ళకూడదని,అదే విధంగా గిరిజనులు పోడు వ్యవసాయం కోసం కొండకి వెళ్ళకూడదునారు.చెట్ల కింద విద్యుత్ స్తంభాలకు దగ్గరగా ఉండకూడదని,లోతట్టు ప్రాంతంలో ఉన్న వారు సురక్షిత ప్రాంతాలకు రావాలని సూచించారు.గ్రామాలలో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉన్నారని ప్రజలకు ఎటువంటి సమస్యలున్న తెలియాలన్నారు. ఈ పరిశీలనలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓ లు సిబ్బంది పాల్గన్నారు.

## గరుగుబిల్లిలో క్లోరినేషన్

### తుఫాన్ నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు

మెరకముడిదాం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండలంలో గరుగుబిల్లి గ్రామంలో సర్పంచ్ అవాల అప్పల నాయుడు ఆధ్వర్యంలో మంచినీటి బోర్ బావుల్లో క్లోరినేషన్ చేయడం జరిగింది. అనంతరం కుళాయిలకు నీటిని విడుదల చేశారు. మొంథాన్ తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి వ్యాధులు ప్రబల కుండా క్లోరినేషన్ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ చిరంజీవి నాయుడు, పంచాయతీ కార్యదర్శి ఐ.గౌరి నాయుడు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## అప్రమత్తమైన విద్యుత్ సిబ్బంది

మెరకముడిదాం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మొంథాన్ తుఫాన్ నేపథ్యంలో మండలంలో విద్యుత్తుకు సంబంధించి ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నామని గర్భాం విద్యుత్ కార్యాలయ సిబ్బంది వెల్లడించారు. మొంథాన్ తుఫాన్ కారణంగా ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు నేలమట్టమైనా, విద్యుత్ తీగలు తెగబడినా తక్షణమే సమాచారం ఇవ్వాలని విద్యుత్ సిబ్బంది తెలిపారు. ఎ.ఇ.దివాకర్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది క్షేత్రస్థాయిలో మంగళవారం పర్యటించారు. విద్యుత్ సిబ్బంది అప్రమత్తంతో ప్రతి గ్రామంలో నిరంతర విద్యుత్తు సరఫరా కొనసాగుతోంది.

## లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

కురుపాం, అక్టోబర్28ప్రభాతవార్త



మొంథా తుఫాన్ నేపథ్యంలో నియోజకవర్గంలో లోతట్టు ప్రాంతాల ను పర్యటించి, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్ ,కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కోరారు. మొంథా తుఫాన్ వలన 28,29,30తేదీలలో బలమైన గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగా తెలిపారు. గుమ్మలక్ష్మీ పురం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి, ప్రజలను అప్రమత్తం చేయడంలో అధికారు లు తీసుకున్న జాగ్రత్తలు అడిగి తెలుసుకుని, పలు సూచనలు చేశారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో కురుపాం మండలంలోని లేవిడి, గుంజరాడ, బొడ్డమానుగూడ గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలను, కొండవాగులను పరిశీ లించారు. బొడ్డమానుగూడలో పూరి గుడిసెలో ఉన్న ముసలి వాళ్ళను తుఫాను వలన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సురక్షిత భవనాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు. ప్రజలను అప్రమత్తం చేస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. జి.శివడ కూడలిలో వరి నూర్పు చేస్తున్న రైతులతో మాట్లాడి తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తొందరగా మీ పనులు ముగించు కొని ఇళ్లకు చేరాలని సూచించారు. అక్కడ ఉన్న చెరువును పరిశీలించి రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేశారు. ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ప్రజలు సురక్షితంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట స్పెషల్ ఆఫీసర్ ధర్మచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కేవీ కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోల రంజిత్ కుమార్, బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, మాజీ ఎంపీటీసీ మండంగి ప్రసాద్ రావు, రాజేష్, మన్మథ, తిరుపతి, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని ఒక వ్యక్తి మృతి



రామభద్రపురం,అక్టోబర్28ప్రభాతవార్త

రామభద్రపురం మండలం గ్రామం మారుతీ కాలనీకి చెందిన వ్యక్తిని లారీ ఢీకొనగా వ్యక్తి మృతి చెందినట్లు రామభద్రపురం పోలీస్ వారు తెలియచేసిరి పోలీస్ వారు అందించిన వివరాలు ప్రకారం 28-10-2025 నా తెల్లవారి జామున 3 గంటలకు ఈ ఘటన జరిగినట్లు పోలీస్ వారు చెప్పారు. చనిపోయిన వ్యక్తి పేరు బందారు చిన్నారావు(65) సన్ ఆఫ్ లేట్ రాములు మృతుడు టీ త్రాగడానికి వెళ్తున్న సమయంలో మారుతీ కాలనీ వద్ద బాడంగి వైపు వెళ్తున్న ఒరిస్సా లారీ వెనుకనుంచి ఢీకొట్టగ తలకు బలమైన గాయాలు అయ్యాయి జరిగిన వెంటనే బంధువులు మృతుని బాడంగి హాస్పిటల్కు తరలిస్తు ఉండగా చికిత్స పొంద కుండా చనిపోయినట్టు చెప్పిరి మృతునికి భార్య, ఒక కొడుకు, ముగ్గురు కూతుర్లు కలరు ఇంటికి పెద్దదిక్కు పోయినందున కుటుంబికులు బోరున విలపిస్తున్నారు. మృతుని వృత్తి తాపి మేస్త్రి, మృతునికి పోస్ట్మార్టెమ్ చేయించి కుటుంబికులకు అప్పగించినట్లు, కేసు నమోదు చేసి విచారణ ప్రసాద్‌రావు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పిరి.

## తుఫాను పైన జాగ్రత్తలు ప్రజలకు అవగాహన

రామభద్రపురం,అక్టోబర్28ప్రభాతవార్త



ఎంపీడీవో భూసాయి వలన, ముచ్చర్లవలస గ్రామపంచాయతీ లో తుఫాను పైన జాగ్రత్తలు ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ముచ్చర్ల వలస గ్రామపంచాయతీ నందు వర్షాలు కారణం వల్ల నీరుని కాచి తాగవలెనని ప్రజలకు అవగాహన కార్యక్రమం చేశారు. డిప్యూటీ ఎంపీడీవో, ఏఓ, మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## పెద్ద గడ్డ జలాశయం గేట్లు ఎత్తివేత

పాచిపెంట, అక్టోబర్28ప్రభాతవార్త



తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలు వలన పెద్ద గడ్డ జలాశయంలో నీరు అధికంగా చేరడం వలన ముందు జాగ్రత్త ఇంజనీరింగ్ అధికారులు జలాశయం గేట్లను ఎత్తివేశారు. జలాశయం నుండి నదిలోకి 2000 క్యూసె నీటిని విడుదల చేశారు. జలాశయంలో నీటిమట్టం నిలవ 2,2 9 2 క్యూసెల అధికారులు తెలిపారు.



## అడారు వాగును పరిశీలించి ఎస్‌పి

మక్కువ అక్టోబర్ 28 ప్రభాతవార్త

పనసభద్ర పంచాయతీ పరిధిలోని దుగ్గేరు సమీపంలో ఉన్న ఆడారు వాగును జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మంగళవారం పరిశీలించారు. వాగు తుఫాను కారణంగా ఉధృతంగా ప్రవహించడంతో ఎవరు రాకపోకలు చేయవద్దని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును ఆయన పరిశీలన చేశారు. అనంతరం స్థానిక గిరిజనులతో మాట్లాడారు. ఆడారు వాగు ఉధృతి వలన రాకపోకలకు అంతరాయం కలిగే గిరిజన గ్రామాల వివరాలను కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎస్ఐ వెంకటరమణ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## మొంథా తఫాన్ వలన జనాలకు రాకూడదు చింథా!

### వర్షం దంచికొట్టడంతో బయటకు రాలేని పరిస్థితి

సాలూరు అక్టోబర్ 28 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ నేపథ్యంలో మంగళవారం పట్టణంలో ఎడతెరపులేని వర్షం కురవడంతో ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొని ఉంది. అలాగే ప్రతిరోజు నిత్యవసర వస్తువులు కొనేందుకు వచ్చే జనాలతో కళకళలాడే చిన్నబజార్ వెలవెల బోయింది.అంతేకాకుండా ప్రధానరహదారి అయిన మెయిన్ రోడ్డు కూడా వాహనాలు రాకపోకలు లేక నిర్మా ణస్యంగా మారింది.ఏదో అర్జెంట్ పని ఉంటే తప్ప ప్రజలు బయటకు రాకపోవడంతో బోసుబొమ్మ జంక్షన్ బోసిపోయింది. ఏదేమైనప్పటికి భగవంతుని దయతో మొంథా తుఫాన్ వలన జనాలకు ఏ విధమైన చింథా రాకూడదనే సర్వత్ర అభిప్రాయం వ్యక్తమౌతుంది.

## కోర్టు భవన నిర్మాణాలకు రూ.8.50కోట్లకు ఆమోదం

శృంగవరపుకోట,అక్టోబర్28,ప్రభాతవార్త..



ఎస్.కోటలో శిథిలావస్థకు గురైన కోర్టు భవన నిర్మాణాలకు రాష్ట్ర హైకోర్టు రూ. 8.50కోట్లకు పరిపాలనా ఆమోదం తీసు కుని ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎం.బబిత వెల్లడించారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని ఎస్.కోట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సూరిదేముడు, సెక్రటరీ బీవీఎస్ రామారావు ఆధ్వర్యంలో న్యాయ వాదులు కలిసి హైకోర్టు జారీ చేసిన పరిపాలన ఆమోద ఉత్తర్వుల కాపీని మంగళవారం సమర్పించారు. ఎమ్మెల్యే లలితకుమారి న్యాయవాదుల సమక్షంలోనే రాష్ట్ర లా సెక్రటరీకి ఫోన్ చేసి ఎస్.కోట కోర్టుకు హైకోర్టు జారీ చేసిన పరిపాలన ఆమోదం, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన నిధులు మంజూరు విషయమై చర్చించారు. త్వరలోనే రాష్ట్ర లా సెక్రటరీని ఎస్.కోట న్యాయవాదులతో కలిసేందుకు ఎమ్మెల్యే లలితకుమారి అనుమతి కోరారు. ప్రభుత్వ సహాయ న్యాయవాది టీవీఆర్ మూర్తి, మాజీ ఏజీపీ ఎన్.తులసీ వివేకానందదాస్, న్యాయవాదుల సంఘ జాయింట్ సెక్రటరీ బడబళ్ల రామకృష్ణ, ట్రెజరర్ బి.త్రిమూర్తులు, మీడియా సెక్రటరీ డబ్ల్యు.ఎన్.శర్మ, లైబ్రరీ సెక్రటరీ ఆర్.సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు ఎం.దొరబాబు, బి.సత్యనారాయణ, ఎన్. సత్యనారాయణ, ఎం.శివ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి పంటను కాపాడుకోవాలి : వ్యవసాయ అధికారిణి స్వాతి

వేపాడ అక్టోబర్ 28, ప్రభాతవార్త



తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన వరి పంటను రైతులు కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారిని స్వాతి కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆమె తుఫాన్ వర్షాలపై రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వరి చేను పూత నుండి పాలు పోసుకొనే దశలో ఉంటే నీరు కాలవుల ద్వారా బయటకు వదిలి ప్రొపైకోనాజోల్ 200 మిల్లి లీటర్‌లు ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు. వర్షాలు తగ్గిన తర్వాత బాక్టీరియా ఎండకు తెగులు వచ్చే అవకాశం ఎక్కువ ఉంది కాబట్టి అందరు ప్లాంటేమైసిన్ 1 గ్రామ్ కాపర్ ఆక్సి క్లోరైడ్ 2 గ్రామ్స్ చొప్పున లీటర్ నీటికి పిచికారీ చేసుకోవాని సూచించారు. ఈ తుఫాన్ కారణంగా వరి పంట ఎక్కడ మునిగిన మీ దగ్గర్లో ఉన్నా రైతు సేవ కేంద్రంలో తెలియజేయాలని కోరారు.

## పెద్దగడ్డ జలాశయం ఇంజినీరింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన సబ్ కలెక్టర్

పాచిపెంట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మొంథా తుఫాన్ నేపథ్యంలో పాచిపెంట మండలంలోని పెదగెడ్డ రిజర్వాయర్‌ను పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి మంగళవారం పరిశీలించారు. రిజర్వాయర్ దిగువ గ్రామాల భద్రత కోసం పెదగెడ్డ డీఈఈకి పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. గతంలో సబ్‌మెర్సిబుల్ పరిస్థితులు, ప్రస్తుత రిజర్వాయర్ ఇన్‌ఫ్లో మరియు అవుట్‌ఫ్లో వివరాలను అడిగి తెలుసుకున్న ఆమె ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి పలు మార్గదర్శ కాలను జారీచేశారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

చీపురుపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలలో భాగంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ తో పాటు పలు గ్రామాలలో మండల అభివృద్ధి అధికారి ఐ సురేష్ ఆధ్వర్యంలో గ్రామాల వారీగా మంగళవారం నాడు త్రాగునీతి ట్యాంకర్లను క్లోరినేషన్ జరిపారు. ప్రత్యేకించి చీపురుపల్లి మేజర్ గ్రామపంచాయతీ ఏరియాలో ఉన్న అన్ని వాటర్ ట్యాంకర్లలో బ్లీచింగ్ క్లోరినేషన్ చేస్తున్న పనులు స్వయంగా దగ్గరుండి ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ తో పాటు గ్రామాలలో ఏ ఒక్కరికి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో త్రాగునీటి సరఫరా విభాగం అధికారులు, మండల పరిషత్ ఏవో ప్రవీణ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, సూపర్వైజర్ రామ్మోహన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగమంతా సిద్ధంగా ఉండాలి... ఎమ్మెల్యే కళా వెంకటరావు..

చీపురుపల్లి అక్టోబర్ 28 ప్రభాతవార్త



తుఫాను కారణంగా నియోజకవర్గంలో ఎటు వంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టా లని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంక ట్రావు అధికారులకు సూచించారు. మంగళ వారం చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు, తాసిల్దారులు, పోలీస్ వ్యవసాయ శాఖ తదితర అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. దూసుకు వస్తున్న మెంతా తుఫాన్ కారణంగా నియోజకవర్గ పరిధిలో ఇటువంటి నష్టం వాటిల్లకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవసరమైన అత్యవసర సేవలు అందజేయుటకు సిబ్బందిని సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ప్రత్యేకించి వైద్య ఆరోగ్య శాఖ పంచాయతీరాజ్ అధికారులు గ్రామాల వారీగా ఇటు వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందున అత్యవసరమైతే తప్ప సామాన్య ప్రధానికం ఇళ్ల నుండి బయటకు రావద్దని ఆయన కోరారు. గ్రామాల వారీగా తుఫాను కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లిన హెల్ప్ లైన్ నెంబర్లకు సమాచారం అందజేసి తగిన సహాయం పొందాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాఘవులు, ఆర్డీవో సత్యవాణి, తాసిల్దార్ డి ధర్మరాజు, ఎంపీడీవో ఐ సురేష్, చీపురుపల్లి గరివిడి మెరకముడుదాం గుర్ల మండలాల ఎంపీడీవోలు తాసిల్దారులు వ్యవసాయ శాఖ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాంచాలి వరద బాధితులకు భోజనం సదుపాయం కల్పించిన మండల టిడిపి అధ్యక్షులు జియుగంధర్




పాంచాలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాంచాలి గ్రామంలో బీసీ కులానికి చెందిన పలువురు తాత్కాలికంగా నిర్మించుకున్న పురుగులు వర్షం ప్రభావం వలన కొంతవరకు నేలకు వర్గడంతో వారికి ప్రత్యామ్నాయంగా స్థానిక ఉన్నత పాఠశాలలో ఆశ్రయం కల్పించి భోజనం సదుపాయాలను మండల టిడిపి అధ్యక్షులు జి యుగంధర్ ఏర్పాటు చేశారు. గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదే శాల మేరకు పాంచాలి గ్రామంలో సందర్శించి వారికి ముందు జాగ్రత్తగా తాత్కాలిక ఇల్లు నుండి వేరేచోటకి తరలించారు. అదేవిధంగా తుఫాన్ కారణంగా ఎవరు భయపడవలసిన అవసరం లేదని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

## చింతపల్లిలో మంత్రి కొండపల్లి పర్యటన.. పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ, మార్క్ఫెడ్ చైర్మన్

నెల్లిమర్ల, అక్టోబర్ 28 ప్రభాతవార్త



'మోంథా' తుఫాను ప్రభావం నేపథ్యంలో తీరప్రాంత ప్రజల పరిస్థితిని స్వయంగా తెలుసుకోవడానికి పూసపాటిరేగ మండలం చింతపల్లి గ్రామంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం పర్యటించారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజులతో కలిసి మంత్రి శ్రీనివాస్ పర్యటించారు. స్థానికంగా మత్స్యకారులతో మాట్లాడారు. అధికారులతో మాట్లాడి పలు విషయాలపై ఆరా తీశారు. తుఫాను కారణంగా ఎలాంటి ప్రాణనష్టం ఆస్తినష్టం జరగకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రాణ ఆస్తినష్టం జరగకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు మంత్ర శ్రీనివాస్‌కు వివరించారు. బంగారు రాజు తుఫాన్ కారణంగా ధ్వంసమైన గోవిందపురంలోని కొల్లి సూరికి చెందిన బొప్పాయి, మిరప తోటలను బంగార రాజు పరిశీలించారు. బాధిత రైతుతో మాట్లాడారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదు కుంటుందని బంగార్రాజు తెలిపారు. మత్స్యకార సాధికారత కన్వీనర్ మైలపల్లి సింహాచలం, ఎంపీటీసీ మైల పల్లి తాత, కొమర దేవుడమ్మ, తహసిల్దార్ ఎన్వి రమణ, ఎంపీడీవో రాధిక, ఆర్ఐ మాధురి పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## రైతులుకు ఇబ్బందిలు రాకుండా భూ సర్వేలు చేపట్టాలి

### మండల సర్వేయర్‌పై ఆగ్రహం వ్యక్తంచేసిన ఎంపీపీ

దత్తరాజేరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త




గ్రామాల్లో రైతులకు ఎటువంటి తగాదాలు సమస్యలు రాకుండా భూములు రీ సర్వే చేయాలని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు తెలిపారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం చేపట్టారు. ముందుగా ఎంపీడీవో మాట్లా డుతూ అన్ని శాఖ అధికారులు.తుఫాన్ ప్రభావం వల్ల ఎవరికీ ఎటువంటినష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా అధికారులు చూసుకోవాలన్నారు. జడ్పిటిసి సభ్యులు రౌతు రాజేశ్వరివైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు మాజీ జెడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గరుగుబిల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

### ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ ఆధ్వర్యంలో కార్యక్రమం అమరవీరుల వారోత్సవాల సందర్భంగా కార్యక్రమం

గరుగుబిల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



పోలీసుల అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంను నిర్వహించారు. స్థానిక ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించు కుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీసుల అమరవీరుల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు యూనిఫాం లేని రక్షక బటులుగా పని చేయాలని అదే విధంగా చెడు వ్యసనాలకు ఎవరు బానిస కాకుండా ఉండాలని, మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవ లసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగిందని ఎస్ 80 షేక్ ఫకృద్దీన్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అన్నెం బాజ్జీరావు, ఉమెన్ కానిస్టేబుల్ బొత్స శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయాల్సిన బాధ్యత సిబ్బందిపై వుంది

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామ్ మల్లిక్ నాయుడు



మెరకముడిదాం, అక్టోబర్28, ప్రభాతవార్త

పేదలకు సేవ చేయాలసిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయు డు అన్నారు. మంగళవారం మెరకముడిదాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధికారులుతో సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. సిబ్బందికి సూచనలుచేస్తూ సలహాలు చేస్తూ రోగులకు మంచి సేవలు అందించాలని సూచించారు. బైరీపురం ఏఎంసీ చైర్మన్ టి చంద్రశేఖర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టి.సన్యాసినాయుడు, కోట్ల మోతిలాల్ నాయుడు,మండల ప్రత్యేక అధికారి మల్లికార్జునరావు, ఎంపీడీఓ బాస్కర్‌రావు, తహసీల్దార్ సులోచనరాణి, వైద్యఅధికారి, కేవీబీ పాఠశాల ప్రిన్సిపాల్ గౌష్యాబేగం, పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ కాచిచల్లార్చిన నీటిని త్రాగాలి..

### వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమల ప్రసాద్ -వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తం... డాక్టర్ తిరుమలప్రసాద్ -గ్రామస్థాయి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



గరుగుబిల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో త్రాగు నీరు కలుషిత మైనందు వల్ల ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్‌ఎం కె తిరుమలప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో గ్రామ పంచాయతీల పరిధిలో వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామ సచివాలయాల పరిధిలోని వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే తెలియజేయడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయాల పరిధిలోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ తీసుకోవలసిన జాగ్రత్తలపై తెలియ జేయడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.

## పొంగి ప్రవహిస్తున్న చెరువులు, గెడ్డలు.. నీట మునిగిన వరి

వేపాడ, అక్టోబరు 28, ప్రభాతవార్త

మండలంలో తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, గెడ్డలు పొంగు ప్రవహిస్తున్నాయి. దీంతో ఈ ప్రాంత రైతులందరూ ఏ క్షణంలో ఏ చెరువుకు గండి పడుతుందోనని భయాందోళన చెందుతున్నారు.ముఖ్యంగా భారీ వర్షాలతో వరి పంట నీట మునిగి నేలమట్టం అయిపోయిం దని, తద్వారా ఆర్థికంగా నష్టపోతు న్నామని పలు గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.తుఫాను వర్షాలకు తమ ఆశలన్నీ అడిఆశలయ్యాయని ఈ పరిస్థితుల్లో తమను ప్రభుత్వమే ఆర్థికంగా ఆదుకోవాలని పలు గ్రామాల రైతులంతా కోరుతున్నారు.

## నివాసాలలోకి నీరు రాకుండా చెరువు నీరు మళ్లింపు..

చీపురుపల్లి అక్టోబర్ 28, ప్రభాతవార్త



మంతా తుఫాన్ కారణంగా చీపురుపల్లి పట్టణ పరిధిలోని గోరువాని చెరువు పూర్తిస్థాయిలో నిండికపోవడంతో సమీపంలో గల గృహాలలోకి చెరువు నీరు చేరకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం నీటిని మళ్లింపు చేయుట కొరకు కృషి జరిపారు. తుఫాను కారణంగా గురువాణి చెరువు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఇళ్లలోకి చెరువు నరు చొరబడుతుందంటూ ఆందోళనకి గురికావడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, తదితరుల సారథ్యంలో స్థానిక నాయకులను అప్రమత్తం చేసి చెరువు నీటిని మళ్లింపు చేశారు. గోరువాని చెరువు గట్టును స్థానిక వార్డ్ మెంబర్ కంచుపల్లి అశోక్ కుమార్ జేసీబీ ఏర్పాటు చేసి చెరువుకి గండి కొట్టి స్థానిక ప్రజలకు నివాస ప్రాంతాల వారికి ముంపు భయం లేకుండా జేసీబీతో గండి కొట్టి కాలువ మార్గంలో నీటిని మళ్లించారు. వైసీపీ నాయకులు మాట్లాడుతూ వర్షాకాల సమయంలో ప్రతి ఏడాది చెరువు నీటిమట్టం పెరిగి స్థానికుల ఇళ్లలోకి నీరు ప్రవాహం వెళ్లడం కారణంగా స్థానికులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను గుర్తించి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లి శాశ్వతంగా పైపులైన్లు ఏర్పాటు చేయుటకు కృషి జరుపుతామని వివరించారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు గవిడి సురేష్, గవిడి కల్కి జీవన్,స్థానిక నాయకులు మొండేటి శ్రీనివాసరావు, అప్పుడు, నర్సింగ్ పాల్గొన్నారు.

## తుఫాను సన్నద్ధతను పర్యవేక్షించిన మంత్రి కొండపల్లి

విజయనగరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి



మొంథా తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఆయన మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. ఏర్పాట్లపై సమీక్షించారు. సన్నద్ధతను జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి మంత్రికి వివరించారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



## పునరావాస కేంద్రానికి తరలి రావాలి

నెల్లిమర్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మోంథా తుఫాన్ దృష్టిలో పెట్టుకొని నెల్లిమర్ల నగర పంచా యతీలో పలు ప్రాంతాల్లో చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్, టి జయరాం మంగళవారం పర్యటించారు. పూరి గుడిసెల్లో నివసి స్తున్న వారిని నెల్లిమర్ల టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలిరావాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ సరోజినీ కమిషనర్ జయరాం సూచించారు.జనసేన పార్టీ నాయకుడు బంగారు శంకర రావు పాల్గొన్నారు.

## రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలి

గజపతినగరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ఇప్పటివరకు మండలంలో ఎటువంటి పంట నష్టాలు వాటిల్లలేద ని, తుఫాన్ ప్రభావం కారణంగా రానున్న రెండు రోజులు మరింత విస్తృతంగా వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ .నిర్మల జ్యోతి, వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ సూచించారు. మంగళవారం వారు తుమ్మకాపల్లి, ఎన్టీఆర్ పురం గ్రామాలలో వరి, పత్తి పంటలను పరిశీలించారు. నీరు నిలబడకుండా గట్లు కొట్టాలని రైతులకు సూచించారు. వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే పత్తి పంటకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 500 గ్రాములు పిచికారీ చేసుకోవాలనీ, 20-25 కేజీ యూరియా చల్లుకుంటే పంటకు ఎటువంటి నష్టం వాటిల్లదన్నారు.

## తుఫాను పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్



సీతంపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త: తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐటిడిఎ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ స్పష్టం చేశారు. మంగళ వారం హడ్డుబంగి మల్లి ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందజేస్తున్న మెనూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎవరు బయట తిరగకూడదని విద్యార్థులను సురక్షిత గదుల్లో ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం కుసిమి పి.హెచ్.సిని సందర్శించారు. పిహెచ్‌సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలన్నారు. పిఓతో పాటు డిడి అన్నదొర పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన వరి పంట



సంతకవిటి, అక్టోబర్ 28 ప్రభాతవార్త: మండలంలో చుట్టుపక్క గ్రామాల్లో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల వరి పంట అక్కడక్కడ నేలకొరకడం జరిగింది. ఇంకా ప్రభావం ఎక్కువైతే పంట నష్టం ఎక్కువ అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంవత్సరం వరకు కష్టపడే పంట చేతికి వచ్చే సమయంలో సంవత్సరం వరకు కష్టపడే పంట చేతికి వచ్చే సమయంలో ఈ మొంథా తుఫాన్ ప్రభావం వల్ల పంట నేల పాలు అవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అలాగే ఎమ్మార్వో ఏటొడ్డు ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే మాజీ తూర్పు కాపు చైర్మన్ అక్కడక్కడ ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించారు. ఆ రైతులతో మాట్లాడడం జరిగింది. వరి పంట ఎవరెవరికి అయితే నష్టం వాటిల్లిందో వాళ్లకి ప్రభుత్వం ద్వారా పరిహారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోళ్ల అప్పలనాయుడు, మండల అధ్యక్షుడు గట్టి భాను, టిడిపి నాయకుడు వావిలిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గురు స్వాములకు ఘన సన్మానం



కంచిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త: కంచిలి మండలం భోగాబెణి పంచాయతీ జెన్నాఘాయి గ్రామంలో మంగళవారం 16 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి పూజల చేస్తున్న సందర్భంగా గురుస్వాములు గుమ్మడి జగన్నాథం, సింహాచలంలకు గుమ్మడి వెంకట్రావు, గ్రామస్తులు ఆధ్వర్యంలో దుశ్శాలువ, పూలమాలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యంగా యువత చెడు మార్గం వదిలి సన్మార్గంలో పయనిస్తున్నారని అన్నారు.

## తుఫాను బాధితులకు పునరావాస కేంద్రం ఏర్పాట్లులో రెవెన్యూ సిబ్బంది



సరుబుజ్జిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త మండలంలో శ్రీరామవలస గ్రామంలో సుమారుగా 15 కుటుంబాలు మట్టి గోడల పురిళ్లలో నివసిస్తున్నారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల జోగారావు, మల్లేశ్వరరావుల రెండు పురిళ్లు కూలిపోవడంతో సరుబుజ్జిలి హైస్కూల్ చైర్మన్ ఇల్లాకుల ప్రభాకర్ మండల రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే మండల తహసిల్దార్ మధుసూదన్ రావు స్పందించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రం ఏర్పాటు చర్యలు చేపట్టారు. స్థానిక వీఆర్వో జీ.విశ్వనాథం ముందస్తు జాగ్రత్తగా సరుబుజ్జిలి మండల ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులను పునరావాస కేంద్రంగా ఏర్పాటు చేసి వాళ్ళను అక్కడకు తరలించారు. వాళ్లకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు, నూనె, పప్పు దినుసులును సరఫరా చేశారు. ఈ ఏర్పాటు కార్యక్రమంలో ఆర్ఐ భవాని, సిఎస్‌డిటీ సత్యనారాయణ, టిడిపి మండల యూత్ అధ్యక్షుడు ధవళ సింహాచలం పాల్గొన్నారు.

## మీకు అండగా మేమున్నాం...

### ప్రజలకు ధైర్యాన్నిస్తున్న అధికారులు



వీరఘట్టం, అక్టోబర్ 28 ప్రభాతవార్త: మీకు మేమున్నాం... మీకు ఏమి కాదులే, మీకు మేము అండగా ఉన్నామంటూ ప్రజల్లో ధైర్యాన్ని నూరు పోస్తున్నారు ఇక్కడ మండల స్థాయి అధికారులు. మొంథా తుఫాను కారణంగా సోమవారం నుండి అధికారులు అప్రమత్తమై ప్రజలకు మేమున్నామంటూ అభయమిస్తున్నారు. అధికారులు ఉన్నతాధికారుల సూచనలతో మంగళవారం నాగావళి నదీతీర గ్రామాలలో పర్యటిస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు జాగ్రత్తలు వారికి వివరిస్తూ, వారికి భరోసా కల్పిస్తున్నారు. అంతేకాకుండా తుఫాన్ తీవ్రతను గుర్తు చేస్తూ ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలి, ఎలా ఉండాలి అంటూ వారికి వివరిస్తున్నారు. అత్యవసర పరిస్థితులు అయితే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నాగావళి నదిలో పడవలను తిప్పకూడదని, అలాగే ప్రజలు కూడా నది చెంతకు వెళ్ళకూడదని, ఏమైనా ప్రమాద సూచికలు కనిపిస్తే తక్షణమే వీరఘట్టంలోని కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని వారు ప్రజలకు తెలియజేస్తున్నారు. గ్రామాల్లో తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని, వారు అక్కడ వివరాలను ఎప్పటికప్పుడు తమకు అందజేస్తారని అధికారులు తెలిపారు. ప్రజలకు ఎటువంటి ప్రాణ నష్టం గాని, పంట నష్టం గాని, ఇతర ఏ విధమైన నష్టాలు రాకుండా ప్రభుత్వ ఆదేశాలు కనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టడమైనది వారు వివరించారు. అయితే ప్రజలు కూడా తమకు సహకరించాలని వారు చెబుతూ, వరి పంటలను కాపాడుకునేందుకు దిశగా రైతులు ముందుకు రావాలన్నారు. గ్రామాల్లో అన్ని శాఖల సిబ్బంది అప్రమత్తమై ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చూడాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ నది తీర ప్రాంతాన్ని పరిశీలించిన వారిలో తహశీల్దార్ ఏ.సాయి కామేశ్వరరావు, ఎంపీడీఓ బి.వెంకటరమణ, ఎస్సై జి.కళాధర్‌తో పాటు వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వణికించిన వాన



కోటబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త: మొంథా తుఫాన్ ప్రభావంతో మంగళవారం పలుచోట్ల ఈదురు గాలులతో వర్షం కురిసింది. దీంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. పొట్ట దశకు చేరుకున్న వరి పంట నేలకొరవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. ఏ ఇబ్బందికర ఘటన ఎదురైనా తెలియజేయాలని కోరారు.

## గిరిజనుల అక్రమ అరెస్ట్‌లు అన్యాయం

### -ఆదివాసీలకు, అక్కడ రైతులకు అండగా ఉంటాం -వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్



ఆమదాలవలస, అక్టోబర్ 28 (ప్రభాతవార్త) ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ, సరుబుజ్జిలి మండలాల పరిధిలో వెన్నెలవలస ఆదివాసి ప్రాంతం లో 3200 మెగావాట్ల సామర్థ్యం గల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మిస్తామని జెన్కో అధికారులు, స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రకటన చేసారని ఆ ప్రకటన విరమించుకోవాలని వైకాపా నియోజవర్గం ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. మంగళవారం వైకాపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 8 నెలలుగా ఆదివాసీలు పరిసర ప్రాంతంలో ఉన్న రైతులు పవర్ ప్లాంట్ వద్దని వివిధ సందర్భాల్లో వివిధ రూపాలలో వారు ఆందోళన కొనసాగుతుందని, అలాగే శ్రీకాకుళంలో ర్యాలీ చేసి కలెక్టరేట్ దగ్గర ధర్నా నిర్వహించారని, స్థానికంగా కొన్ని బహిరంగ సభలు నిర్వహించుకున్నారని, ఆదివాసీలు రైతాంగం ఇంత పెద్ద ఎత్తున వద్దని మొర పెట్టుకుంటున్నప్పటికీ వారికి రెచ్చగొట్టినట్లు స్థానిక ఎమ్మెల్యే ఆదేశంతో ఎమ్మార్వో దగ్గరుండి రాత్రిపూట డ్రోన్ ఎగరేసి భూములు సర్వే చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల అనుమతి లేకుండా సర్వే నిర్వహించి అధికారం తాహసీల్దార్‌కి ఎక్కడిదని ప్రశ్నించారు. ఈ సర్వే ఎవరు చేస్తున్నారు? ఎందుకు చేస్తున్నారని ప్రజలకు తెలియకుండా మా భూములు సర్వే చేసి బలవంతంగా లాక్కుంటారా? ఆదివాసీలంతా రాత్రి ఎనిమిది గంటలకు చేరారని అక్కడ నుండి 12 గంటల వరకు వారు బయట ఉంచారని, రైతాంగానికి సమాచారం ఇవ్వకుండా తాహసీల్దారు, ఎమ్మెల్యే రవికుమార్ ఆదేశాలతో సర్వే చేయడం ఏంటని ప్రశ్నించారు. అధికారులు నిబంధనలు పాటించరా ఎమ్మెల్యే ఏం చెప్తే అది చేస్తారా రాత్రి 12 గంటల వరకు ఆదివాసీల ప్రాంతాలలో డ్రోన్ కెమెరా తిప్పినందుకు అధికారులను ఆదివాసీలు ముట్టడించారని, పోలీస్ యంత్రాంగం ఇక్కడ అలా జరగదని ఉద్యమకారులకు సర్ది చెప్పి పంపించారని, ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే రవికుమార్ ఎందుకు స్పందించడం లేదని అన్నారు. పవర్ ప్లాంట్ ప్రతిపాదన ఎందుకు విరమించుకోవడం లేదు? థర్మల్‌కి వెన్నెల ఆదివాసీలను తరిమి వాళ్ళ సత్యం మహిస్తున్న వాబ యోగిని వామపక్షాలు, ప్రజాసంఘాల వారిని అరెస్టులు చేసి ఈ ఉద్యమాన్ని ఆపేస్తామంటూ పోలీస్ అత్యవసరంగా 30 యాక్ట్ పెట్టి థర్మల్‌కు పర్మిషన్ లేదంటూ ఆదివాసి ప్రాంతాల్లో ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేయడం సరైనది కాదని తెలిపారు. రాజ్యాంగంలో పౌరులకి కొన్ని హక్కులు ఇచ్చింది భావ ప్రకటన స్వేచ్ఛ ఉంది. మా ప్రాంతంలో ఈ ప్రాజెక్టు వద్దని నిరసన తెలియజేసిన హక్కు ప్రతి పౌరునికి ఉందని, వారికి హక్కులను కాలరాసి వారిని అణిచివేత చర్యలకు పూనుకుంటే ఆదివాసీలకు అండగా ఆదివాసీ హక్కుల ఉద్యమంలో ఆదివాసీలకు పార్టీ తరుపున మేము నిలబడతామని అన్నారు. ఇప్పటికైనా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి వారు వద్దంటే ఈ ప్రాజెక్టు ప్రతిపాదన ఆపాల్సిందే చింతాడ రవికుమార్ కోరారు.

## తీరప్రాంత గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్, ఎంపీ కలిశెట్టి



రణస్థలం, అక్టోబర్ 28 ప్రభాతవార్త: మొంథా తుఫాన్ నేపధ్యం కారణంగా మత్స్యకార గ్రామాలైన కొవ్వాడ మత్స్యలేశం, కొమరవానిపేట, బుడగట్లపాలెం, డి.మత్స్యలేశం, జీరుపాలేం గ్రామాలను మంగళవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో వారు మాట్లాడి తుఫాన్ ప్రభావాన్ని అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ వలన ఏర్పడిన పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా వారు అధికారులకు ఆదేశించారు. తుఫాన్ షెల్టర్ బిల్డింగ్‌ను పరిశీలించి అందులో ఉన్న నిర్వాశితులతో మాట్లాడారు. తదనంతరం తుపాన్ షెల్టర్ బిల్డింగ్ నిర్వహణపై ఎమ్మెల్యే ఎన్ఈఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే తుఫాన్ షెల్టర్ ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంభం కూలిపోయే పరిస్థితి ఉన్నందున వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. వీరితో పాటు జే ఆర్ పురం సిఐ అవతారం, మండల ప్రత్యేక అధికారి వి.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఎస్.కిరణ్ కుమార్, ఎంపిడీఓ ఈశ్వరరావు, కూటమి నాయకులు పిసిని జగన్నాధం నాయుడు, పిన్నింటి వెంకట భానోజీ నాయుడు తదితరులు ఉన్నారు.

## మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి...అవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదు

### ఇన్‌చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



శ్రీకాకుళం, అక్టోబరు 28 ప్రభాతవార్త: మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ప్రజలను కోరారు. మంగళవారం స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్‌తో కలసి బందరువానిపేట, మొగదలపాడు, తదితర తీర ప్రాంత గ్రామాలను ఆయన సందర్శించారు. తీర ప్రాంతానికి దగ్గరలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదన్నారు. శిధిలావస్థ గృహాల్లో నివాసం ఉండరాదని చెప్పారు. తీర ప్రాంత గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజలకు పలు సూచనలు జారీ చేశారు. బందరువానిపేటలో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి అక్కడ విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులను ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలన్నారు. మొగదలపాడులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అన్ని మందులు ఉన్నది లేనిది అడిగి తెలుసుకొని ఆరోగ్యానికి సంబంధించి ఎలాంటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ పర్యటనలో గార మండలం తహసీల్దార్ చక్రవర్తి, ఎంపీడీఓ, సిఐ పాపినాయుడు, ఎస్ఐ, తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలి కోర్టు ఏజీపీగా వివేకానంద



టెక్కలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త: టెక్కలి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది దివ్వల వివేకానందను నియమిస్తూ రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి గొట్టపు ప్రతిభాదేవి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన నేటి నుంచి 3 సంవత్సరాలు పదవీ కాలంలో ఉంటారు. గతంలో 2010-2015 వరకు ఏజీపీగా మరియు ఏపీపీగా వ్యవహరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా గత ఏడు పర్యాయాలు వ్యవహరించారు. టెక్కలి కోర్టు ఏజీపీగా నియామకంపై తనకు సహకరించిన రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, నిమ్మాడ మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్‌లకు వివేకానంద ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## స్వర్ణభారతి కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్ఐఓ



ఇచ్ఛాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త: స్థానిక స్వర్ణభారతి కళాశాలలో ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆర్.సురేష్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. కాలేజీ రికార్డులను పరిశీలించారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కళాశాలకు సెలవు ఇచ్చి తరగతి గదులు నిర్వహించకపోవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులపై శ్రద్ధ చూపించాలని, అధిక శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింహాచలం, రాము, ప్రిన్సిపాల్ జల్లు జయప్రకాష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట ఐటిడిఏ చైర్మన్‌గా మన్యం జిల్లా కలెక్టర్?



సీతంపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త: సీతంపేట ఐటిడిఏ చైర్మన్‌గా మన్యం జిల్లా కలెక్టర్ నిర్వహిస్తారని కూటమి ప్రభుత్వం స్పష్టం చేయడంతో మూడేళ్ల నిరీక్షణకు తెర దించినట్లయ్యింది. గత వైసిపి ప్రభుత్వంలో జిల్లాలో పునర్విభజన జరిగాయి. దీనిలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాను కొత్తగా ఏర్పాటు చేశారు. ఈ జిల్లా పరిధిలో 15 మండలాలు ఉండగా శ్రీకాకుళం జిల్లా పరిధిలో ఉన్న సీతంపేట, పాలకొండ, వీరఘట్టం, భామిని మండలాలను పార్వతిపురం మన్యం జిల్లాలో విలీనం చేశారు. దీంతో సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఉన్న 20 సబ్ ప్లాన్ మండలాలు నాలుగు మన్యం జిల్లాలో విలీనం కావడంతో సీతంపేట ఐటిడిఏ మన్యం పరిధిలోకి విలీనమైంది. అయితే ఇప్పటివరకు 16 మండలాలు శ్రీకాకుళం, 4 మండలాలు మన్యం జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలోనే సీతంపేట ఐటిడిఏ కార్యకలాపాలు నిర్వహించేవారు. సీతంపేట ఐటీడీఏకు సంబంధించి ఐటీడీఏ చైర్మన్ ఏ కలెక్టర్ వ్యవహరిస్తారనేది స్పష్టత లేకుండా పోయింది. ఈ విషయం ఐటీడీఏ అధికారులు అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో ఇదే అంశాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మన్యం జిల్లా కలెక్టర్ సీతంపేట ఐటిడిఏ చైర్మన్‌గా వ్యవహరిస్తారని స్పష్టం చేయడంతో అధికారుల సందిగ్ధతకు తెర తీసినట్ల అయ్యింది. ఇకపై పాలకవర్గ సమావేశాలు నిర్వహించుకోవడానికి అడ్డంకులు తొలగనున్నాయి.

## యుద్ధప్రాతిపదికన కొత్త విద్యుత్ స్తంభాల మరమ్మతులు



కంచిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త మొంథా తుఫాన్ ప్రభావంతో అతి భారీ వర్షాలు కురుస్తుండడంతో కంచిలి మండలంలో పలు చోట్ల కరెంటు స్తంబాలు కూలిపోవడం, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడం జరుగుతున్న నేపథ్యంలో అంపురం ఘాటి రహదారిలో గుండాం గ్రామానికి వెళ్లే కరెంటు స్తంభం కూలిపోవడంతో తక్షణమే కంచిలి మండల విద్యుత్ అధికారి గురుమూర్తి, కొల్లూరు లైన్‌మెన్ సిబ్బందితో యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు పూర్తిచేసి, రహదారి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సందర్భంగా కంచిలి మండల విద్యుత్ అధికారి, సిబ్బందికి ఎంపీపీ దేవదాసురెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామాల్లో సిసి రహదారులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత: ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, అక్టోబర్ 28 (ప్రభాతవార్త) కూటమి ప్రభుత్వం గ్రామాల్లో సిసి రహదారులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలంలో వివిధ గ్రామాలకు రూ.6 కోట్ల 66 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ మంగళవారం తెలిపారు. మండలంలో గల గ్రామాలలో సిసి రోడ్లకు మరియు కాలువలు నిర్మించడం కొరకు ఎంజీఎంఆర్జిఎస్ నుండి జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ పనులను ఆయా గ్రామ పరిధిలో నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రవికుమార్ కోరారు.

## బాహుదాకు జలగండం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త: మొంథా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బాహుదా నదికి వరదనీరు పోటెత్తింది. మంగళవారం ఉదయం నాటికి గడచిన 24 గంటల్లో 101.2 ఎంఎంల వర్షపాతం నమోదైంది. బాహుదా నదిలో మధ్యాహ్నానికి 17,862 క్యూసెక్కుల నీరు విడుదలైంది. ఇప్పటి వరకు ఎటువంటి నష్టం లేకపోగా డొంకూరులో రెండు కుటుంబాలు బుడ్డ మాధురి, కుప్పుల లక్ష్మి కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తహశీల్దార్ వెంకటరావు చెప్పారు.



నియోజకవర్గ తుపాన్ ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ పి.సుధాకర్ బాహుదా వరదనీటిని పరిశీలించారు. సాయంత్రానికి 25వేల క్యూసెక్కుల నీరు చేరినట్లు గుర్తించారు. ఒడిశా బగలట్టి డ్యాంలో నీటిని విడిచిపెట్టడంతో నదిలోకి నీరు చేరినట్లు చెప్పారు. మండల ప్రత్యేకాధికారి సీఐ చిన్నంనాయుడు, ఇరిగేషన్ ఏఈ పాణిగ్రాహి, టౌన్ ఎస్సై ముకుందరావులు నీటి ఉధృతిని పరిశీలించారు. డొంకూరులో మత్స్యకారులు ఎండబెట్టుకున్న సుమారు 30 టన్నుల మత్స్య సంపద నష్టం వాటిల్లిందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల నాయకులు, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, ఎఎంసి మాజీ చైర్మన్ సాడి సహదేవరెడ్డి, జనసేన నాయకులు దాసరి రాజు, మత్స్యకార గ్రామాల్లో పర్యటించారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి సుధాకర్ తుపాన్‌పై సమీక్ష నిర్వహించారు. ఎంపీడీఓ ప్రభాకరరావు, వ్యవసాయాధికారి అజయ్‌కుమార్, ఎంఈఓ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## 1న సామూహిక సత్యనారాయణ వ్రతములు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త: గిలాయివీధి వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నవంబర్ 1న సామూహిక సత్యనారాయణ వ్రతములు నిర్వహిస్తున్నట్లు తెన్నేటి తేజేశ్వరశర్మ చెప్పారు. 5 విడతలుగా వ్రతాలు చేపడతామని ముందస్తుగా పేర్లు నమోదు చేసుకున్నవారికి పూజా సామాగ్రి పంపిణీ చేస్తామని చెప్పారు. పూర్తి వివరాలకు 9440115913 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## తుఫాన్ ప్రభావిత గ్రామం ఆర్.కె.పురంలో పునరావాస కేంద్రం



కొత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త: మొంథా తుఫాన్ ప్రభావితం వలన మండలంలోని వ[…] గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో పాఠశాలలో సుమారు 40 కుటుంబాలకు చెందిన 12[…] మంగళవారం పునరావాసం కల్పించినట్లు అధికార యంత్రాంగంతో పాటు కొత్తూరు తెదేపా మండల అధ్యక్షులు అగతముడి మాధవరావు తెలిపారు. ఆర్.కె.పురంలో 1980 వంశధార వరదలు వలన ఇల్లు కోల్పోయిన వారికి 1983లో రామకృష్ణమిషన్ సహాయంతో కట్టించడం జరిగింది. సుమారు 40 ఏళ్ల పైబడడంతో ఆయా ఇళ్లు నివాసానికి ఇబ్బందికరంగా మారాయి. అలాగే పూరిళ్లు, మట్టితో కట్టబడిన ఇళ్లల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే క్రమంలో నియోజకవర్గ నోడల్ ఆఫీసర్, మండల స్థాయి అధికారులు, మండల తెదేపా అధ్యక్షులు గ్రామంలో ఉన్న సుమారు 120 మందికి పునరావాస కేంద్రాలకు తరిలించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారందరికి భోజనాలు, త్రాగునీరు, మస్కిటో కాయిల్స్, కొవ్వొత్తులు ఏర్పాట్లు సమాకూర్చి నట్లు తెలియజేసారు. డి.సత్యనారాయణ (నియోజకవర్గ నోడల్ అధికారి, జడ్పీ సీఈఓ), కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్, కె.అప్పలసూరి, ఇన్‌చార్జ్ ఎస్సై, తహసీల్దార్ కొప్పల బాలకృష్ణ, ఎంపీడీ ఓ, బి.వి.ఆర్. ప్రసాదరావు, డెప్యూటీ ఎంపీడీఓ బి.సుదర్శనరావు, స్థానిక సర్పంచ్ కొంచాడ వెంకట రమణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అగతముడి మాధవరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## భయపెట్టిస్తోన్న మొంథా తుఫాన్... బిక్కు బిక్కుమంటున్న రైతాంగం

### -ముందస్తుగా 10 కుటుంబాలకు పాఠశాలలో ఆసరా...సాగరాలు పరిశీలించిన తహసిల్దార్



కంచిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త మొంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు కంచిలి మండలంలో వరి వేసిన రైతులు బిక్కుబిక్కు మంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలో భాగంగా అధికారులను ఆదేశించడంతో అధికారులు గ్రామాల్లో పర్యటించి అన్ని జాగ్రత్తలు పాటిస్తూ, ప్రజలకు సూచనలు చేస్తున్నారు. సోమవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు జలంత్రకోట పంచాయతీలో గల గంగ సాగరాన్ని తహసిల్దార్ ఎన్.రమేష్ కుమార్ పరిశీలించారు. అలాగే తోటి అధికారులతో కలిసి కుమ్మరినౌగం గ్రామంలో గల గడ్డి ఇంటిలో నివసిస్తున్న 10 కుటుంబాలకు అక్కడే గల ఎంపియుపి పాఠశాలలో ఆశ్రయం కల్పించారు. నువ్వాగడ గ్రామంలో తాటాకులో నివసిస్తున్న కుటుంబానికి పక్కనే గల ఆశ్రమం పాఠశాలలో ఆశ్రయం కల్పించారు. కేసరపాడు కాలనీలో, గుండం గ్రామాల వద్ద ఒరిగిపోయిన కరెంటు స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు వెంట వెంటనే సరి చేశారు. నారాయణ బట్టిలో వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు పొలాల్లోకి చేరడంతో రైతులంతా లబోదిబోమంటున్నారు.

## మత్స్యకారులకు జనసేన చేయూత

రణస్థలం, అక్టోబర్ 28 ప్రభాతవార్త: జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ ఎచ్చెర్ల ఇన్‌చార్జ్ విశ్వక్ సేన్ మండలంలోని ఎన్.జీ.ఆర్ పురం పంచాయతీ పరిధిలో గొల్ల మెంటాడ, పోతయ్యపేట గ్రామాల్లో తూఫాన్ పునరావస కేంద్రాలను మంగళవారం పర్యటించి మత్స్య కారులకు అత్యవసరమైన సరుకులు, దుప్పట్లు, బిస్కెట్స్, అరటి పళ్ళు, పాలు ప్యాకెట్లు అందజేశారు. తుఫాన్ వలన ఏర్పడిన పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన మత్స్యకారులకు సూచించారు. ఆయనతో పాటు జనసేన నాయకులు,రణస్థలం ఏఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ బొంతు విజయ్ కృష్ణ, పైడి భీమవరం పీఏసీఎస్ డైరెక్టర్ దన్నాన రవీంద్ర, నాయకులు, మైలపల్లి రాంప్రసాద్, లక్ష్మణ్, వెంకీ, కాకర్ల బాబాజీ, సువ్వాడ రామా రావు, పున్నం, అప్పన్న, రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు చీకటి కొర్లయ్య, మైలపల్లి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావంతో ముందస్తు చర్యలు చేపట్టిన సిఐ అశోక్ కుమార్



రాజాం, అక్టోబర్ 28 ప్రభాతవార్త మొంథా తుఫాన్ ప్రభావంతో రాజాం పట్టణ పరిధిలో ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజాం పట్టణ సిఐ అశోక్ కుమార్ ముందస్తు చర్యలు చేపట్టారు. ముందస్తు చర్యలలో భాగంగా రెండు విద్యుత్ కటింగ్ రంపాలు, రెండు ట్రాక్టర్లు, తాళ్లు, జెసిపి, జనరేటర్లు మొదలగు పనిముట్లను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ స్థానికులు ఎవరు కూడా అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావద్దని, అలాగే అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పేదవాడికి అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, అక్టోబర్ 28 (ప్రభాతవార్త) నియోజకవర్గంలో తెలుగుదేశం కార్యకర్తలకు అండగా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం జిల్లాలో ఎచ్చెర్ల మండలం కొండములిగం గ్రామానికి చెందిన జడ్డు కుమార్ నాయుడు కుటుంబానికి రెండు లక్షల అరవై వేల రూపాయలు, కేశవరావుపేట గ్రామానికి చెందిన పైడి కుమార్ సాయి కుటుంబానికి 60 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే రవికుమార్ అందజేశారు. ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు, వైద్య అవసరాల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయనిధి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకు వలె కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ సాయం చేస్తున్నారని అన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి మనకు దొరకడం రాష్ట్ర ప్రజల అదృష్టంగా భావిస్తు న్నామని అన్నారు. ఇంత పెద్ద సహాయం చేసిన ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు లబ్ధిదా రుని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. తాండ్ర హరి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే కోండ్రు

### కంట్రోల్ రూంను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

### నష్టపోయిన అన్నదాతలను ఆదుకుంటాం...పునరావాస కేంద్రాలు ఏర్పాటు



రాజాం, అక్టోబర్ 28 ప్రభాతవార్త: మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజక వర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ మంగళ వారం రాజాం తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూంను పరిశీలించారు. తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. తుపాను ప్రభావిత మండలాల్లో విపత్తును ఎదుర్కొనేందుకు ఇప్పటికే పునరావాస శిబిరాలను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. వంగర మండలం కొండచాకరాపల్లి గ్రామానికి చెందిన పారిశర్ల వెంకట రమణ (49) అనే రైతు సోమవారం పొలానికి వెళ్లి తుఫాను ప్రభావంతో విద్యుత్ తీగ తగిలి మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేసి సంతాపం తెలిపారు. తుఫాన్ వల్ల నియోజకవర్గంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అన్ని శాఖల అధికారులూ సమన్వయంతో పని చేయాలన్నారు. తుఫాను ప్రభావంతో వరిపంట పూర్తిగా నీట మునిగి, నేలకొరగడంతో రాజాం మండలం ఒమ్మి గ్రామం, లక్ష్మిపురం గ్రామాల్లో ఉన్న వరిపంటను పరిశీలించారు.ప్రజలకు అత్యవసర సేవల కోసం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వాట్సాప్ నంబర్ 9951095888కు సంప్రదించినట్లయితే వెంటనే వారికి సహాయక చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. కూటమి నాయకులు నంది సూర్య ప్రకాశరావు, గురవాణ నారాయణ రావు, కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, దుప్పల పూడి శ్రీను, వంగా వెంకటరావు, రఘు మండల గణపతి, జయరాం, అప్పలనాయుడు, మరిపి జగన్ మోహన్, గురవాణ ధనుంజయ, పాలురురి రామినాయుడు, చీడి రమేశ్, కోటగిరి నారాయణరావు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు, రాజాం టౌన్ సీఐ అశోక్ కుమార్, తహసీల్దార్ రాజశేఖరం, సిబ్బంది, ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ, అగ్రికల్చర్ ఏడీ, ఎలక్ట్రికల్ ఏఈ, మున్సిపల్ కమీషనర్, ఫైర్ అధికారులు, సచివాలయ సిబ్బంది, సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, పీహెచ్‌సీ సిబ్బంది, తదితర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.